వాసుదేవ్ గతి వారంలోని పుస్తకాల సమీక్ష

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

: fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

28-4-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 86 పేజీలు: 10+4 వెల: 6.50


మీ పొలాలన్నీ ఖాళీ చేయండి: బిఎస్ఎఫ్

భారత్ కోసమే 130 అణ్వాయుధాలు: పాక్ మంత్రి

5

## ఆనాడైనా.. ఈనాడైనా తెలంగాణకు

# విలన్ కాంగ్రెస్సే



ఎల్కతుర్తిలో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభలో ప్రసంగిస్తున్న పార్టీ అధినేత కెసిఆర్. సభకు హాజరైన అశేష ప్రజానీకం

**ఉద్యమాన్ని అణచివేసింది కాంగ్రెస్ పార్టీ.. చంద్రబాబు తెలంగాణ పదాన్ని నిషేధించాడు**

**బిఆర్ఎస్‌ది 25 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర.. 10 సంవత్సరాలు అద్భుతమైన పరిపాలన**

**ప్రాణాలకు తెగించి ఆమరణ దీక్షకు కూర్చున్నా.. బిఆర్ఎస్ రజతోత్సవ సభలో మాజీ సిఎం కెసిఆర్**

**హన్మకొండ బ్యూరో, ఏప్రిల్ 27.ప్రభాతవార్త:** అనాడు అయిన ఈనాడు అయిన తెలంగాణకు విలన్ కాంగ్రెస్ అని బీఅర్ఎస్ చీఫ్ కేసీఆర్ అన్నాడు. హన్మకొండజిల్లా ఎలుకతుర్తిమండలంలో జరిగిన బీఅర్ఎస్ రజతోత్సవ సభలో ముందుగా జమ్మూకశ్మీర్‌లోని పెహాల్గాం ఉగ్రదాడి మృతులకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

>>2



ఆదివారం హైదరాబాద్‌లో మీడియాతో మంత్రులు పొంగులేటి, జూపల్లి, సీతక్క, పొన్నం తదితరులు

# రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ విలనా?

**కెసిఆర్ మనసంతా విషంతో నిండిపోయింది: మంత్రి పొంగులేటి**

**ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పథకాలు అమలు చేస్తున్నాం: మంత్రి జూపల్లి**

**అసెంబ్లీకి రాని కెసిఆర్‌కు ప్రతిపక్ష హోదా ఎందుకు: మంత్రి సీతక్క**

**హైదరాబాద్, ఏప్రిల్ 27 , ప్రభాతవార్త:** బిఆర్ఎస్ భారాస అధినేత కేసీఆర్ మనసంతా విషంతో నిండిపోయిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆయన ప్రసంగం మొత్తంలో కాంగ్రెస్‌ను విలన్‌లా చిత్రీకరించడం తప్ప ఇంకేమీ లేదని విమర్శించారు.సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం అయిన తర్వాత ఆయన మంత్రులు సీతక్క, జూపల్లితో, పొన్నం

>>2

## కాశ్మీర్ అభివృద్ధి ఓర్వలేకనే 'ఉగ్ర'దాడి

**మన్‌కీబాత్‌లో ప్రధాని మోడీ**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** జమ్ముకాశ్మీర్‌లో సాధిస్తున్న అద్భుత ప్రగతిని చూసి ఓర్వలేకనే ఉగ్రవాదులు అమాయకులపై దాడిచేసారని ఆవేదన వ్యక్తంచేసారు. జమ్ముకాశ్మీర్‌లో శాంతిని స్థాపించేందుకు భారత ప్రభుత్వం కృషి చేస్తోంది. పాఠశాలలు కళాశాలలు తెరుచుకుంటున్నాయి. యువత ఉద్యోగాలవైపు వెళుతున్నారు. ప్రజాస్వామ్యం బలపడుతోందని, పర్యాటకం పెరుగుతోందని, ఇదంతాచూసి మన శత్రువులు ఓర్చుకోలేకపోయారని, కాశ్మీర్‌ను మరోసారి నాశనంచేయాలనుకున్నారని ప్రధానిమోడీ అన్నారు. ప్రతినెలా నిర్వహించే ఆకాశవాణి మన్‌కీబాత్‌లో ప్రధాని పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. ఈదాడి తనను ఎంతగానో కలచివేసిందని ప్రతిభారతీయుడు కోపంతో రగిలిపోతున్నాడని అన్నారు.

>>2



## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణారావు

**ఆర్థిక శాఖ అదనపు బాధ్యతలు**

**1న సిఎస్‌గా బాధ్యతలు స్వీకరణ**

**ఉత్తర్వులు జారీచేసిన సర్కార్**

**30న శాంతికుమారి పదవీ విరమణ**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్27:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారిగా కె.రామకృష్ణారావు నియామకమయ్యారు. ఆయనను సీఎస్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఆదివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్న శాంతికుమారి ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్నారు. ఈ క్రమంలో ఆమె స్థానంలో రామకృష్ణారావును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. రామకృష్ణారావు 1991 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. ప్రస్తుతం ఆయన తెలంగాణ ప్రభుత్వంలోనే ఆర్థిక ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. 2016 ఫిబ్రవరి నుంచి ఆర్థిక శాఖలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఆయన పదవీ కాలం ఈ ఏడాది ఆగస్టుతో ముగియనున్నది.దాదాపు 12 సంవత్సరాల పాటు ఆర్థికశాఖలో కొనసాగుతూ వచ్చిన ఆయన..14 తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లను తీర్చిదిద్దారు. ఇందులో 12 పూరిస్థాయి, మరో రెండు ఓటాన్ అకౌంట్ బడ్జెట్లను తీర్చిదిద్దారు. తొలిసారిగా 2014 నవంబరు 5న పూర్తిస్థాయి బడ్జెట్‌ని ప్రవేశపెట్టారు. 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన కె. రామకృష్ణారావు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు, ఆదిలాబాద్ జిల్లాల కలెక్టర్‌గా, విద్యాశాఖ కమిషనర్‌గా, ప్రణాళికశాఖ ముఖ్య కార్యదర్శిగా సేవలందించారు. ఐఐటీ కాన్పూర్‌లో బీటెక్, ఐఐటీ ఢిల్లీలో ఎంటెక్, అమెరికాలోని డ్యూక్ యూనివర్సిటీలో ఎంబీఏ చదివారు. 2013-14లో ఉమ్మడి ఏపీ రాష్ట్ర విభజన ప్రక్రియలోనూ చురుగ్గా వ్యవహరించారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శిగా కొనసాగుతూ రాగా.. తాజాగా ప్రభుత్వం ఆయనను సీఎస్‌గా నియమించింది. కాగా, ఇప్పటివరకు ఆయన నిర్వహిస్తున్న ఆర్థిక శాఖ బాధ్యతలను మళ్లీ అయనే నిర్వహించేందుకు వీలుగా ఆయనకే అదనపు బాధ్యతలను అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, మే 1న ఉదయం సిఎస్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించేందుకు సిద్ధమయ్యారని సమాచారం.



ఆదివారం సిఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న జస్టిస్ చంద్రకుమార్ బృందం

# నక్సలిజాన్ని సామాజిక కోణంలోనే చూస్తాం..

**మంత్రులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పిన సిఎం రేవంత్**

**మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరిపేలా చొరవ తీసుకోవాలి: సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన శాంతి చర్చల కమిటీ సభ్యులు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్ ఏప్రిల్27:** మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరిపేలా చొరవ తీసుకోవాలని సిఎం రేవంత్‌రెడ్డికి శాంతి చర్చల కమిటీ నేతలు విజ్ఞప్తి చేశారు.కాల్పుల విరమణకు కేంద్రాన్ని ఒప్పించాలని ముఖ్యమంత్రిని నేతలు కోరారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆదివారం సాయంత్రం శాంతి చర్చల కమిటీ నేతలు సమావేశం అయ్యారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. సిఎంతో సమావేశమైన వారిలో శాంతి చర్చల కమిటీ కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్, సభ్యులు ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, దుర్గాప్రసాద్, జంపన్న, రవి చందర్ ఉన్నారు.దీనిపై స్పందించిన సిఎం రేవంత్‌రెడ్డి శాంతి చర్చల కమిటీ నేతలతో మాట్లాడుతూనక్సలిజాన్ని మా ప్రభుత్వం సామాజిక కోణంలో మాత్రమే చూస్తుంది తప్ప శాంతిభద్రతల అంశంగా పరిగణించడం లేదని స్పష్టం చేశారు.గతంలో నక్సలైట్లతో చర్చలు జరిపిన అనుభవం సీనియర్ నేత జానారెడ్డికి ఉందని, ఈ అంశంపై సీనియర్ నేత జానారెడ్డి సలహాలు, సూచనలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ అంశంపై మంత్రులతో కూడా చర్చించి ఒక నిర్ణయాన్ని తీసుకుంటామని సిఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

**సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్,సభ్యులు**

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, కమిషన్ సభ్యులు ఆదివాకం ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని కలిశారు. జూబ్లీహిల్స్ లోని నివాసంలో సిఎంను మర్యాదపూర్వకంగా కలిశారు.

**దశలవారీగా ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం: మంత్రి పొన్నం** 2



## 25 బార్లకు దరఖాస్తులు 1346

**ధరావత్తు రూపంలో ఎక్సైజ్‌శాఖకు రూ.13.46 కోట్ల ఆదాయం**

**బార్ల కేటాయింపు కోసం 29న డ్రా**

**మే 6న బార్‌షాపులు కేటాయింపు**

**హైదరాబాద్,ఏప్రిల్ 27,ప్రభాతవార్త:** తెలంగాణలో రద్దు చేసిన 40 బార్ల పునరుద్ధరణలో భాగంగా రూరల్ ప్రాంతంలోని 25 బార్లకు 1346 దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో దరఖాస్తుకు లక్ష రూపాయల ఫీజు రావడంతో ఎక్సైజ్ శాఖకు భారీ ఆదాయం లభించింది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన దరఖాస్తుల వివరాలను అధికారులు వెల్లడించారు. అయితే, మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని బార్‌కు మాత్రం ఒకే దరఖాస్తు రావడంతో గడువును

>>2



## 'పహల్గాం' కేసు ఎన్ఐఏకు

**చిక్కిన కీలక వీడియో ఆధారాలు**

**ఫోరెన్సిక్ సాయంతో ముమ్మర సోదాలు**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** పహల్గాం దాడి ఘటనపై భారత భద్రతా బలగాలు, జమ్ముకశ్మీర్ పోలీసులు సంయుక్తంగా దర్యాప్తు జరుపుతున్నారు. తాజాగా ఈ కేసును కేంద్రం జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ కు అప్పగించింది. కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు తాజాగా ఈ కేసును జమ్ముకశ్మీర్ పోలీసుల నుంచి ఎన్ఐఏ అధికారికంగా తీసుకుంది. ఉగ్రవాదుల దాడి మరుసటి రోజు నుంచే ఎన్ఐఏ బృందాలు పహల్గాంలో విచారణను ప్రారంభించాయి. ఘటన జరిగినప్పుడు ఉగ్రవాదులను చూసిన పర్యాటకులను పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఉగ్రవాద నిరోధక సంస్థకు చెందిన పోలీసు సూపరింటెండెంట్ పర్యవేక్షణలో విచారిస్తున్నట్లు ఎన్ఐఏ అధికారులు తెలిపారు. అక్కడ వారు తీసుకున్న ఫొటోలు, వీడియోలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. పర్యటన సమయంలో ఎవరైనా అనుమానితులను గుర్తిస్తే తమకు సమాచారం

>>2



**కాశ్మీర్‌లో మరో ఐదుగురు ఉగ్రవాదుల ఇళ్లు కూల్చివేత**

**శ్రీనగర్, ఏప్రిల్ 27:** పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి తర్వాత ముష్కరుల ఏరివేతలో భద్రతా దళాలు గాలింపు ముమ్మరంచేసాయి. లష్కరే

>>2

## భారీగా ఐఎఎస్‌ల బదలీ

**దాన కిశోర్- లేబర్, ఎంప్లాయ్‌మెంట్**

**సంజయ్‌కుమార్- ఐటి, ఇండస్ట్రీ**

**జయేశ్ రంజన్‌కు టూరిజం**

**స్మిత సభర్వాల్‌పై బదలీ వేటు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 27:** పరిపాలనలో ప్రక్షాళన దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్పులు చేపట్టారు. ఈ మేరకు నిర్వహణ అవసరాల దృష్ట్యా భారీగా ఐఏఎస్ అధికారులను బదిలీ చేశారు. సిఎంఓలో కొన్ని చేర్పులు చేశారు. మొత్తం 20 మంది సీనియర్ ఐఏఎస్ అధికారులను బదిలీ చేశారు. త్వరలో మరికొన్ని ఐఏఎస్ అధికారుల బదిలీ అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.

కాగా,శశాంక్ గోయల్‌కు ఇపిటిఆర్ఐ డిజిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. జయేశ్ రంజన్‌కు యువజన, టూరిజం శాఖకు ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా,ఆర్కియాలజీ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాన కిశోర్‌కు లేబర్ కమిషనర్, మెడికల్ ఇన్స్యూరెన్స్ సర్వీసెస్ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. కాగా, ఆయన గవర్నర్ వద్ద సెక్రటరీగా కొనసాగనున్నారు. యువజన, టూరిజం శాఖలో ఇప్పటి వరకు ఉన్న స్మిత సభర్వాల్ తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రటరీగా బదిలీ అయ్యారు. టీకే శ్రీదేవి అదనంగా మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహించనున్నారు. శశాంకకు అదనంగా మైన్స్, జియోలాజీ డైరెక్టర్‌గా బాధ్యతలు అప్పగించారు,జెన్కో సిఎండి అదనపు బాధ్యతల నుంచి సందీప్‌కుమార్

>>2

# జాడలేని మోడల్ రోడ్లు!



**1787.06 కి.మీ 20 పిపిపి రోడ్ల అభివృద్ధి**

**నత్తనడకన రహదారుల నిర్మాణాల వేగం**

**భూసేకరణలో ఇబ్బందులు**

**హైదరాబాద్, ఏప్రిల్ 27,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం రోడ్ల నిర్మాణంలో వేగం పెంచాలని ప్రత్యేక శ్రద్ధ పెట్టినా ఆచరణలో మాత్రం గొర్రెతోక బెత్తడు అన్న చందంగా మారింది. జాతీయ రహదారుల నిర్మాణ వేగం నత్తలకు నడక నేర్పుతోన్నది. రీజినల్ రింగ్‌రోడ్డు ఉత్తరభాగం ఉత్తరకుమారుడి ప్రగల్భాలవలే మారింది. దక్షిణ భాగం రింగురోడ్డుపై అనిశ్చితి నెలకొంది. జాతీయ రహదారుల నిర్మాణంలో వేగం పెంచడానికి ఆర్ అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కారితో పలు సార్లు సమావేశమైనా క్షేత్రస్థాయిలో నిర్మాణాల వేగం పెరడంలేదు. గత ప్రభుత్వం పదేండ్లలో జాతీయ రహదారుల నిర్మాణాల గురించి పట్టించుకోకపోవడంతో రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధి కుంటుపడింది. జాతీయ రహదారుల నిర్మాణంలో జాప్యంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. విజయవాడ నాగ్‌పూర్ సెక్షన్ నాలుగు వరుసలుగా నిర్మిస్తున్న ఎన్.హెచ్.163జీ గ్రీన్ ఫీల్డ్ రహదారికి సంబంధించి 8 ప్యాకేజీలు అవార్డు అయ్యాయి. భూసేకరణలో ఎదురవుతున్న ఇబ్బందుల కారణంగా 300 కిలోమీటర్ల నిడివి కలిగిన రోడ్డు నిర్మాణం జాప్యం జరుగుతోంది. భూసేకరణకు ఇబ్బందులు లేని చోట, ఇప్పటికే భూసేకరణ చేసిన ప్రాంతాల్లో పనులను మొదలు పెటించాలనే చొరవ కూడా ఎన్‌హెచ్ఐఎ అధికారులు తీసుకోవాలని రాష్ట్ర ఆర్‌అండ్ బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించినా అంతగా ఫలితం లేకుండా పోతున్నది. మంచిర్యాల, వరంగల్, ఖమ్మం జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి భూసేకరణను వేగవంతం చేసేలా చర్యలు చేపట్టినా ఆశించిన వేగంగాక్షేత్రస్థాయిలో ఫలితాలు కానరావడం

>>2



కోయంబత్తూరులోని వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఆదివారం ఉద్యాన ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

## కాశ్మీర్ అభివృద్ధి ఓర్వలేకనే 'ఉగ్ర'దాడి

>> దేశంలో ఎన్నో మతాలు కులాలు భాషలు ఉన్నప్పటికీ ప్రజలంతా బాధితులకు అండగా నిలిచారని, ఇదే భారత్ గొప్పదనమని కీర్తించారు. పహల్గాం ఉగ్రదాడి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని దాడికి పాల్పడిన వారికి అత్యంత కఠినమైన శిక్ష విధిస్తామని ప్రధాని పునరుద్ఘాటించారు. ఉగ్రవాదంలో చేస్తున్న యుద్ధంలో దేశ ఐక్యత 140 కోట్లమంది ప్రజలమద్దతు భారత సైన్యానికి అతిపెద్ద బలమని అన్నారు. మనలో ఉన్న ఐక్యతను ప్రపంచానికి చాటిచెప్పాలని దేశప్రజలకు పిలుపునిచ్చారు. ఈ దాడిని భారత ప్రజలు ఒకే గొంతుతో వ్యతిరేకించడాన్ని ప్రపంచదేశాలు గమనిస్తున్నాయన్నారు. భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనంచేయాల్సిన సమయం వచ్చిందని ఉగ్రవాదులు ఎక్కడ నక్కి ఉన్నప్పటికీ వారిని కలుగుల్లోంచి బయటకు లాగి మరి నిర్మూలిస్తామని, ఉగ్రవాదం ప్రోత్సహిస్తున్న వారిపైనా కఠిన కార్యాచరణ అమలవుతుందని అన్నారు.

## 25 బార్లకు దరఖాస్తులు 1346

>> మే 5 వరకు పొడిగించారు. బార్ల కేటాయింపు కోసం ఏప్రిల్ 29న డ్రా నిర్వహించనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో రద్దు చేయబడిన 40 బార్లను తిరిగి ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో. రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ రూరల్ ప్రాంతాల్లోని 25 బార్ల కోసం దరఖాస్తులను ఆహ్వానించింది. అయితే.. ఊహించని విధంగా ఈ 25 బార్లకు ఏకంగా 1346 దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో దరఖాస్తుకు లక్ష రూపాయల ఫీజును నిర్ణయించగా.. ఎక్సైజ్ శాఖకు 13 కోట్ల 46 లక్షల రూపాయల ఆదాయం సమకూరింది. ఈ విషయాన్ని ఎక్సైజ్ శాఖ కమిషనర్ చేవూరి హరికిరణ్ స్వయంగా వెల్లడించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని మిగిలిన 15 బార్లకు మాత్రం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా దరఖాస్తుల స్వీకరణ చేపట్టలేదు. మే మొదటి వారం నుండి వీటికి కూడా దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుంది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన దరఖాస్తుల వివరాలను పరిశీలిస్తే.. అదిలాబాద్‌లో మూడు బార్లకు 61 దరఖాస్తులు, మంచిర్యాలలో ఒక బార్‌కు 15, జగిత్యాల జిల్లా కోరుట్లలో ఒక బార్‌కు 24, వరంగల్ అర్బన్‌లో నాలుగు బార్లకు అత్యధికంగా 491 దరఖాస్తులు వచ్చాయి. ఖమ్మంలో రెండు బార్లకు 145, నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో ఒక బార్‌కు 226, మహబూబ్‌నగర్‌లో ఒక బార్‌కు 56, మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్‌లో ఒక బార్‌కు 15, ఆలంపూర్‌లో ఒక బార్‌కు కేవలం 4 దరఖాస్తులు వచ్చాయి. నాగర్‌కర్నూల్, అచ్చంపేటలోని రెండు బార్లకు కలిపి 18, మెదక్‌లోని ఒక బార్‌కు 53, నిజామాబాద్ అర్మూర్లో ఒక బార్‌కు 8, వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో ఒక బార్‌కు 9, సరూర్ నగర్ మీర్‌పేట్‌లోని ఒక బార్‌కు 200 దరఖాస్తులు వచ్చాయి. ఈ 25 బార్ల కేటాయింపు కోసం ఏప్రిల్ 29న డ్రా నిర్వహించనున్నారు. అయితే, మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లిలో ఉన్న బార్‌కు మాత్రం ఆశ్చర్యకరంగా కేవలం ఒక్క దరఖాస్తు మాత్రమే వచ్చింది. దీనిని పరిగణలోకి తీసుకున్న ఎక్సైజ్ కమిషనర్, బెల్లంపల్లి బార్‌కు దరఖాస్తుల స్వీకరణ గడువును మే 5వ తేదీ వరకు పొడిగించారు. మే 5వ తేదీ వరకు వచ్చిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకుని.. మే 6న డ్రా ద్వారా బార్ షాపును కేటాయించనున్నట్లు కమిషనర్ తెలిపారు.

## దశలవారీగా ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం

### రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమానికి కృషి: మంత్రి పొన్నం

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలను దశలవారీగా పరిష్కారించడానికి చర్యలు తీసుకోన్నుట్టు రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రిటైర్డ్ ఆర్‌టిసి అధికారులు, సిబ్బంది సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యానికి సహకారం అందిస్తుందని మంత్రి తెలిపారు. లక్డీకాపూల్‌లోని ఒక హోటల్‌లో ఆదివారం జరిగిన టిజిఎస్ఆర్‌టిసి రిటైర్డ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 5వ వార్షిక సమావేశానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 90 ఏళ్లు నిండిన రిటైర్డ్ ఆర్‌టిసి ఉద్యోగులను సంస్థ ఎండి విసి సజ్జనార్‌తో కలిసి మంత్రి సన్మానించారు. ఈ సమావేశంలో తమ సమస్యలను రిటైర్డ్ ఆర్‌టిసి అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్, ఎండి విసి సజ్జనార్ దృష్టికి తీసుకురాగా.. వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. సమావేశంలో రిటైర్డ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగవేందర్ రావు, వైస్ ప్రెసిడెంట్ నాగరాజు, సెక్రటరీ విజయ్ కుమార్, జాయింట్ సెక్రటరీ సీతరాం బాబు, ట్రెజరరీ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రజా రవాణా వ్యవస్థ మేలు కోసం రిటైర్డ్ అధికారులు, ఉద్యోగులు చేసిన సేవలు గొప్పవన్నారు. ఆర్‌టిసి ఉద్యోగుల సంక్షేమం, ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సౌకర్యం, సంస్థ పరిరక్షణ.. ఈ మూడు అంశాలే ప్రాధాన్యాలుగా సంస్థ ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. ఏడాది కాలంలో ఉద్యోగుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూనే.. కొత్త బస్సుల కొనుగోలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు.

కొత్త బస్సులకు అనుగుణంగా ఉద్యోగ నియామకాలను చేపడుతున్నట్లు తెలిపారు. మహాలక్ష్మీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం వల్ల ఆర్‌టిసి ఆర్థిక పరిపుష్టి సాధిస్తోందన్నారు. తెలంగాణ ఆర్‌టిసిని దేశంలోనే నంబర్ వన్ సంస్థగా మార్చేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలు చర్యలు తీసుకుంటోందని మంత్రి పొన్నం తెలిపారు. ఎండి విసి సజ్జనార్ మాట్లాడుతూ.. రిటైర్డ్ అధికారులకు, ఉద్యోగులకు సంస్థపైనా ప్రేమ, అభిమానం ఎక్కువగా ఉంటుందని, పదవీ విరమణ పొందాక కూడా ఆర్‌టిసి బాగు కోసం పరితపిస్తుంటారని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల సలహాలు, సూచనలతో సంస్థలో ఎన్నో వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టామన్నారు. సంస్థలోని రెగ్యులర్ అధికారులు, సిబ్బందితోపాటు రిటైర్డ్ ఎంప్లాయిస్ ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని.. సంస్థ తార్నాక ఆస్పత్రిని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా తీర్చిదిద్దామని స్పష్టం చేశారు. తార్నాక ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య సేవలు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని ఎండి తెలిపారు.

## 'పహాల్గాం' కేసు ఎన్ఐఎకు

>> ఇవ్వాలని కోరారు. పహాల్గాంలోకి ప్రవేశించే, నిష్క్రమించే ప్రాంతాల్లో ఫోరెన్సిక్ బృందం సహాయంతో తనిఖీలను ముమ్మరం చేశామని తెలిపారు. బైసరన్ ప్రాంతంలో పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ముష్కరులు కాల్పులు జరిపిన విషయం తెలుసుకొని తొలుత సీఆర్పీఎఫ్ క్విక్ యాక్షన్ టీమ్ స్పందించింది. మొత్తం 25 మంది కమాండోలతో కూడిన బృందం రాళ్లు, బురద మార్గంలో దాదాపు 40.45 నిమిషాలు ట్రెక్కింగ్ చేసి ఘటనా స్థలానికి చేరుకుంది. వెంటనే పహాల్గాం చుట్టూ సీఆర్పీఎఫ్ యూనిట్ చెక్‌పోస్టులు, ఘటనా స్థలానికి సమీపంలో సురక్షిత పాయింట్లను ఏర్పాటుచేసింది. అనంతరం పోలీసులు అక్కడికి చేరుకొని పర్యాటకులను ఇతర ప్రాంతాలకు తరలించారు.

ఇదిలా ఉండగా ఎన్ఐఎ చేతికి కీలక ఆధారాలు చిక్కాయి. బైసారన్‌కు వచ్చే టూరిస్టులకోసం రీల్స్‌ను చిత్రించే ఒక స్థానిక వీడియోగ్రాఫర్ దాడిమొత్తాన్ని కెమేరాలో బంధించాడు. దాడిజరిగే సమయంలో ఆతడు ఒక చెట్టుపై దాక్కొని మొత్తం చిత్రీకరించాడు. ఆ విడియోల ఆధారంగా జరిగిన దారుణం వరుసక్రమంలో తెలుసుకనేందుకు ఎన్ఐఎకు కీలకంగా మారాయి. ఉగ్రవాదులు రెండుగ్రూపులుగా విడిపోయి లోయలో వేరువేరు దిక్కులనుంచి కాల్పులుజరిపినట్లు గుర్తించారు. తొలుత ఇద్దరు ఉగ్రవాదులు సందర్శకులను ముస్లిం మతాచారం పాటించాలని బెదిరించారు. తర్వాత సుమారు నలుగురిని కాల్చివేసారు. పర్యాటకులు తలోదిక్కుకు పారిపోగా జిప్‌లైన్ అనే ప్రదేశంనుంచి మరో ఇద్దరు ఉగ్రవాదులు బయటకు వచ్చి కాల్పులు ప్రారంభించారు. ఈఫోటోగ్రాఫర్ ప్రాణాలు కాపాడుకోడానికి పరుగెత్తి తూటాలను తప్పించుకోడానికి చెట్టుకొమ్మపై దాక్కున్నాడు. తర్వాత మొత్తం చిత్రీకరించాడని ఒక సీనియర్ అధికారి వెల్లడించాడు. ఉగ్రవాదులు స్థానికులనుంచి రెండుఫోన్లు కూడా లాక్కునట్లు గుర్తించాయి. వీటి ఆధారంగా ట్రాకింగ్‌చేసి ఉగ్రవాదులున్న ప్రాంతాలను గుర్తించే అవకాశం ఉందని చెపుతున్నారు. దాడి తర్వాతనుంచి అవి స్విచాఫ్ అయినట్లు గుర్తించారు. ఘటనాస్థలంలో ఎకె47, ఎం4 రైఫిల్ ఖాళీ తూటాలను గుర్తించారు.

## వారం - వర్జ్యం

తేది : 28-04-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్ల పక్షం
శు.పాడ్యమి రా.9.12
భరణి రా.9.39
వర్జ్యం ఉ.8.14-9.39
దు.మ.12.31-మ.1.22, 2) 3.03-3.54
శుభసమయం : ఉ.7.10-7.45, సా.5.00-6.00
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి.

**వృషభం :** ఉద్యోగాలలో పని ఒత్తిడులు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. పనులలో అవాంతరాలు.

**మిథునం:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**కర్కాటకం:** గృహ నిర్మాణ ఆలోచనలు నిదానంగా కార్యరూపంగా దాలుస్తాయి. పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

**సింహం:** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ఉద్యోగాలలో చికాకు ఎదురైన అధిగమిస్తారు.

**కన్య :** ఇంటర్వ్యూలు, పోటీపరీక్షలలో చురుకుగా పాల్గుంటారు. వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**తుల :** చిన్ననాటి స్నేహితులను కలిసి ఆనందంగా గడుపుతారు. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందతాయి.

**వృశ్చికం:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు ప్రేయస్కరం.

**ధనుస్సు:** పరిస్థితులు అనుకూలిస్తాయి. వృత్తి, వ్యాపారాలు పుంజుకుంటాయి. ఉద్యోగాలలో పురోభివృద్ధి సాధిస్తారు.

**మకరం:** సన్నిహితుల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి. జీవితభాగస్వామి నుండి ధనలాభం పొందుతారు.

**కుంభం:** ప్రముఖుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**మీనం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. స్వల్ప ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



ఎల్కతుర్తిలో ఆదివారం బిఆర్ఎస్ రజతోత్సవ సభలో పహెల్గాం మృతులకు నివాళులర్పిస్తున్న కెసిఆర్, కెటిఆర్, తదితరులు

# తెలంగాణకు విలన్ కాంగ్రెస్సే

>> నివాళులర్పించారు. బిఆర్ఎస్ రజతోత్సవ సభలో కెసిఆర్ పాల్గొని మాట్లాడుతూ నా కండ్ల ముందు తెలంగాణ అన్యాయం అవుతుందనీ బాధ పడ్డారు. భూముల ధరలు తగ్గాయి, ఆర్థిక వ్యవస్థ కుప్ప కూలింది అన్నారు. కన్నతల్లి, జన్మభూమిని మించిన స్వర్గం లేదని అన్నారు. వరంగల్ నేల కాదు.. ఎంతోమంది వీరుల్ని కన్న గడ్డ అని చెప్పారు. ఇవాళ ఈ గడ్డ మీద బీఆర్ఎస్ సభ పెట్టుకోవడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. సరిగ్గా 25 ఏళ్ల క్రితం ఇదే రోజున గులాబీ జెండా ఎగిరిందని గుర్తుచేశారు. ఆ నాడు గులాబీ జెండాను ఎంతోమంది అవమానించారని చెప్పారు. కానీ ఎనాడూ నిరాశ చెందలేదని, నిర్విరామంగా పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించామని అన్నారు. ఉద్యమం జెండా ఎట్టి పరిస్థితుల్లో దించే ప్రసక్తే లేదని కార్యకర్తలను మాటిచ్చాను. జెండా దించితే నన్ను రాళ్లతో కొట్టాలని స్వయంగా చెప్పానని గుర్తుచేశారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రాణాలు పోయే పరిస్థితి వచ్చినా జెండా దించలేదని అన్నారు. చీకట్లను పారద్రోలి తెలంగాణలో వెలుగులు తీసుకొచ్చామని తెలిపారు. వలసవాదుల నుంచి తెలంగాణకు విముక్తి కల్పించామని తెలిపారు. అధికారంలోకి వచ్చాక విధ్వంసమై తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించామని చెప్పారు. అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించి మూడేళ్లలో కాళేశ్వరం కట్టి, పంజాబ్‌ను తలదన్నేలా పంటలు పండించామన్నారు. దళితబంధు, రైతుబంధు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, రైతుబీమా వంటి అనేక చారిత్రాత్మక పథకాలు తీసుకొచ్చి అన్ని వర్గాల ప్రజల రూపురేఖలు మార్చుకున్నామని అన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు ఎంతో గోసపడ్డారని తెలిపారు. ఆనాడైనా, ఈనాడైనా, ఏనాడైనా తెలంగాణకు శత్రువు కాంగ్రెస్ పార్టీనే అన్నారు. తెలంగాణ సాధించుకొస్తామని బయల్దేరిన ఉద్యమకారుల్ని ఇందిరా గాంధీ ప్రభుత్వం పిట్టల్లా కాల్చేసిందని తెలిపారు. మళ్లీ అలాంటి కాంగ్రెస్ ప్రభుత్వమే రాష్ట్రంలో అధికారంలో ఉందని ప్రజలంతా గమనించాలని సూచించారు.

**తెలంగాణకు విలన్ కాంగ్రెస్..**

25 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర.. 10 యేళ్ల అద్భుతమైన పరిపాలన.. నాడుపదవుల కోసం పెదవి విప్పలేదు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, పాల్గొన్నారు.

**కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తారా..?**

కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని చూస్తున్నారు.. ఇది సాధ్యమా అని అడిగారు. మన సభకు ప్రజలు రాకుండా అనేకఆటంకాలు సృష్టిస్తున్నారు.. బీఆర్ఎస్ సభల్ని ఆపుతారా.. ఈ ప్రభంజనాన్ని ఎలా ఆపుతారు అని అడిగారు. కాంగ్రెస్ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చి ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకొచ్చారు.. దాని గురించి వైద్యారోగ్య శాఖ అధికారులను అడిగి తెలుసుకుని.. అది మంచి పథకమని నేను కొనసాగించాను అని కేసీఆర్ తెలిపారు. ఆరోగ్య శ్రీ పథకం పేరు కూడా మార్చకుండా.. మేము కొనసాగించాం అన్నారు. కానీ, ప్రస్తుతం తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కేసీఆర్ కిట్స్ ను ఎందుకు బంద్ చేశారు అని అడిగారు. ఎవరైనా వాటిని ఆపుతారా.. పేదల కోసం తీసుకొచ్చి ఈ పథకాన్ని ఆపడం దారుణమని పేర్కొన్నారు. కాంగ్రెస్ కు ప్రభుత్వం నడపడం చేతకాక.. రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీసే పరిస్థితికి తీసుకొచ్చారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**హామీలతో ఏమార్చారు...**

చదువుకునే విద్యార్థినులకు స్కూటీలు, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, కల్యాణలక్ష్మి పథకంలో రూ.లక్షతోపాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఇప్పటికీ పింఛన్లు పెరగలేదు, రుణమాఫీ పూర్తి కాలేదని, ఎన్నో మాటలు చెప్పి ప్రజలను ఏమార్చారని కాంగ్రెస్ పై కేసీఆర్ ఫైర్ అయ్యారు. ఉచిత బస్సులు పెట్టి మహిళలు జుట్టు పట్టుకొని కొట్టుకునే పరిస్థితి తెచ్చారన్నారు.

**తెలంగాణ ఉద్యమాన్ని అణచివేసింది కాంగ్రెస్సే...**

ఆనాడు, ఈనాడు తెలంగాణకు కాంగ్రెస్సే మొదటి విలన్ అని కేసీఆర్ విమర్శించారు. 1956లో తెలంగాణను ఆంధ్రలో కలిపింది జవహర్ లాల్ నెహ్రూ అని అన్నారు. 1969లో తెలంగాణ ఉద్యమాన్ని కాంగ్రెస్ నిరంకుశంగా అణచివేసిందని మండిపడ్డారు. 1969లో మూగబోయిన తెలంగాణ నినాదానికి గులాబీ జెండా తిరిగి జీవం పోసిందన్నారు. తెలంగాణ ఇస్తామని ప్రకటన చేసి ఆంధ్రలో వ్యతిరేక ఉద్యమం ప్రారంభం కావడంతో వెనక్కి తగ్గారని ఆగ్రహం అయ్యారు.

## రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ విలనా?

>> ప్రభాకర్‌తో కలిసి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. మంచి సలహాలు, సూచనలు ఇస్తారేమోనని కేసీఆర్ ప్రసంగం విన్నామని, అందులో ఏమీ లేదని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ రజతోత్సవాల సందర్భంగా ఎల్కతుర్తిలో కేసీఆర్ చేసిన ప్రసంగంపై పొంగులేటి మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ తీరును తప్పుబట్టారు. గత సీఎం పరిపాలన వల్ల ధనిక రాష్ట్రం అప్పులపాలైంది. అప్పులున్నా.. ప్రజలకు సంక్షేమం అందిస్తున్నాం. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్‌ను విలన్‌గా చిత్రీకరిస్తున్నారా? కడుపంతా విషం నింపుకొని కేసీఆర్ మాట్లాడటం బాధ కలిగించింది. రెండుసార్లు భారాసకు అధికారం ఇస్తే.. ఎలా కొల్లగొట్టారో ప్రజలు గమనించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి.. మంచి సలహాలు ఇస్తారని ఎదురుచూశాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఐదారు పర్యాయాలు అసెంబ్లీ జరిగింది. కేవలం రెండుసార్లే కేసీఆర్ వచ్చారు. అధికారంలో ఉన్నప్పుడు సచివాలయానికి కూడా కేసీఆర్ వెళ్లలేదు. కేసీఆర్ దొర మాదిరిగా పరిపాలిస్తే.. మా ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలకు అందుబాటులో ఉంది. ప్రజలకు కాంగ్రెస్ అందిస్తున్న మంచి పాలన గురించి తట్టుకోలేక కేసీఆర్ విషం కక్కారు. గతంలో వరి వేస్తే ఉరి అని చెప్పి.. కేసీఆర్ మాత్రం 150 ఎకరాల్లో వరి వేశారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్లు కేసీఆర్ మాట్లాడుతున్నారు. గత భారాస ప్రభుత్వం కాంట్రాక్టర్లకు రూ.82 వేల కోట్లు బకాయిలు పెట్టింది. సర్పంచులకు కాంగ్రెస్ బకాయిలు పెట్టిందని కేసీఆర్ అంటున్నారు. మా ప్రభుత్వం వచ్చాక సర్పంచులే లేరు. మా ప్రభుత్వంలో సర్పంచులు ఒక్క రూపాయి పని కూడా చేయలేదు. అధికారంలోకి రావాలని కేసీఆర్ పగటికలలు కంటున్నారు. బిఆర్ఎస్ సభకు ఆటంకాలు సృష్టించామని కేసీఆర్ ఆరోపించారు. సభకు అసలు ఆటంకం సృష్టించలేదు.. మేం ఇబ్బంది పెట్టి ఉంటే సభ జరిగేదా? ఆ పార్టీ నేతలు అడిగినన్ని బస్సులను సభకు పంపాం. గత సీఎం పరిపాలన వల్ల ధనిక రాష్ట్రం అప్పులపాలైంద్ధి అని శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ కేసీఆర్ పదివి పోయిందనే అక్కసుతో మాట్లాడుతున్నారన్నారు. మీ కుటుబంలో చీలికలు రావడంతో మీరు ఈ విధంగా ప్రవరిస్తున్నారన్నారు. మీరు ధర్నా చౌక్ ఎత్తి వేస్తే తాము తిరిగి ఓపెన్ చేశామని, ఇప్పుడు అదే ధర్నా చౌక్‌లో మీ కొడుకు, కూతరు దర్నా చేస్తున్నారన్నారు. నీ బిడ్డ ఆర్‌టిసి బస్సులో ప్రయాణం చేయక పోవచ్చు కాని పేదింటి ఆడబిడ్డలు ఆర్‌టిసి బస్సులో ప్రయాణిస్తారన్నారు. అసెంబ్లీకి రాని మీకు ప్రతిపక్ష హోదా ఎందుకని ఆమె ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకునిగా దళిత బిడ్డను ఎంపిక చేయవచ్చుగా అంటూ నిలదీశారు. మీరు 10 సంవత్సరాల్లో చేసిన రూ.8 లక్షల కోట్ల అప్పులకు తాము నెలకు రూ.6 వేల కోట్లు వడ్డీ కడుతున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చింది మీరు కాదాని ప్రశ్నించారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఒక్కో పథకాన్ని అమలు చేసుకుంటూ వస్తున్నామన్నారు. మీరు చేసిన అప్పులతో పేద ప్రజలకు డబుల్ బెడ్‌రూం ఇళ్ళు ఎందుకు ఇవ్వలేక పోయారని ఆయన నిలదీశారు.



టి.సి.ఎస్ వరల్డ్ 10కె బెంగళూరు 2025లో ఆదివారం సాంప్రదాయ తలపాగా 'పెటా' ధరించి పాల్గొన్న మహిళా బైకర్లు

## ఐఎఎస్‌ల బదలీ

>> సుల్తానియా రిలీవ్ అయ్యారు. హరీశ్ బదిలీ అయినప్పటికి ఐఅండ్‌పిఆర్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహించనున్నారు. రెవెన్యూ శాఖ (డిఎం) జెఎస్‌గా కూడా అదనపు బాధ్యతలు అప్పగించనున్నారు. సంగీత సత్యనారాయణ ఆరోగ్యశ్రీ సీఈవోగా అదనపు బాధ్యతలు నిర్వహించనున్నారు. యాదగిరిగుట్ట ఈవోగా ఎస్.వెంకటరావు కొనసాగనున్నారు. మూసీ రివర్ ఫ్రంట్ ఎండీగా అదనపు బాధ్యతలను ఇ.వి.నరసింహారెడ్డి నిర్వహించనున్నారు. హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ ఆఫీసర్‌గా విద్యాసాగర్‌అదనపు బాధ్యతలు నిర్వహించనున్నారు.

| ఐఏఎస్ అధికారి | పాత పోస్ట్ | కొత్త పోస్ట్ |
|---|---|---|
| శశాంక్ గోయల్ | హెచ్ఆర్‌డి డైరెక్టర్ | గుడ్ గవర్నెన్స్ వైస్ చైర్మన్ |
| జయేశ్ రంజన్ | ఐటీ, ఇండస్ట్రీస్ స్పెషల్ సిఎస్ | ఇన్వెస్ట్‌మెంట్స్ సెల్ సీఈవో, టూరిజం |
| సంజయ్ కుమార్ | లేబర్, ఎంప్లాయ్‌మెంట్ | ఐటీ, ఇండస్ట్రీస్ |
| దాన కిశోర్ | మున్సిపల్ ముఖ్యకార్యదర్శి | కార్మిక శాఖ ముఖ్యకార్యదర్శి |
| స్మిత సభర్వాల్ | యువజన, టూరిజం | ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రటరీ |
| డాక్టర్ టి.శ్రీదేవి | మున్సిపల్ కమిషనర్ | సెక్రటరీ, మున్సిపల్ |
| ఇలంబర్తి | కమిషనర్, జిహెచ్ఎంసీ | సెక్రటరీ మెట్రోపాలిటన్ |
| ఆర్.వి.కర్ణన్ | డైరెక్టర్, వైద్యఆరోగ్యం | కమిషనర్ జిహెచ్ఎంసీ |
| కె.శశాంక | కమిషనర్, ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్ట్స్ | కమిషనర్, ఫ్యూచర్ సిటీ |
| ఎస్.హరీశ్ | కమిషనర్, ఐఅండ్ పిఆర్ | సిఎండి జెన్‌కో |
| కె.నిఖిల | సిఈఓ టిగ్రిడ్ | సెక్రటరీ, హెచ్ఆర్‌సి(ఎఫ్ఏసి) |
| సంగీత సత్యనారాయణ | జాయింట్ సెక్రటరీ, సిఎం | డైరెక్టర్, వైద్యఆరోగ్యం |
| ఎస్.వెంకట్‌రావు | డైరెక్టర్, ప్రోటోకాల్ | డైరెక్టర్, ఎండోమెంట్స్ |
| పి.కాత్యాయనీదేవీ | జెఎండీ, ఫైనాన్స్ కార్పొరేషన్ | అదనపు, సీఈ సెర్ప్ |
| ఇ.వి.నర్సింహారెడ్డి | డైరెక్టర్, స్కూల్ ఎడ్యుకేషన్ | అదనపు సీవో, ఇన్వెస్ట్‌మెంట్ సెల్ |
| పి.కధిరవన్ | అదనపు కలెక్టర్, హైదరాబాద్ | జెసి, పంచాయతీరాజ్ |
| కె.విద్యాసాగర్(నాన్ కేడర్) | ఓఎస్‌డి, సిఎస్ కార్యాలయం | అదనపు కలెక్టర్, హైదరాబాద్ |
| ఉపేందర్‌రెడ్డి(నాన్ కేడర్) | ------ | సెక్రటరీ, హెచ్ఎండిఏ |
| పణీంద్రారెడ్డి | చీఫ్ రేషనింగ్ అధికారి | టిజిఎంఎస్ఐడిసి ఎండీ |
| హేమంత్ సహదేవ్‌రావు | ఎండి మెడికల్ సర్వీసెస్ | జిహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ |

## కాశ్మీర్‌లో ఐదుగురు ఉగ్రవాదుల ఇళ్లు కూల్చివేత

>> తాయిబా ఉగ్రముఠాతో సంబంధం ఉన్న ఉగ్రవాదుల, అనుమానితుల ఇళ్లను ధ్వంసంచేస్తున్నాయి. ఇందులో భాగంగానే భద్రతా బలగాలు మరో ఐదుగురు ఉగ్రవాదుల ఇళ్లను పేల్చివేసాయి. ఉగ్రవాదులు ఫరూక్ అహ్మద్ తద్వా, జమీల్ అహ్మద్ షీర్ అమీర్‌నాజిర్, అద్నన్‌సఫీ, జాకీర్ అహ్మద్ ఇళ్లను ధ్వంసంచేసాయి. ఇప్పటివరకూ పదిమంది ఉగ్రవాదుల ఇళ్లుపేల్చివేసారు. మిగినవారిపైనా ఇలాంటి చర్యలే ఉంటాయన్నారు. ఉగ్రస్థావరాలను గుర్తించడానికి శ్రీనగరంలోని 60కిపైగా ప్రదేశాల్లో దాడులు నిర్వహిస్తున్నామన్నారు. ఉగ్రవాదులు పన్నే కుట్రలను నిర్వీర్యంచేయడానికి సోదాలునిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారి ఇళ్లల్లో ఉగ్రవాద కార్యకలాపాలకు సంబంధించిన పత్రాలు డిజిటల్ పరికరాలు ఆయుధాలు మొదలైన వాటిని స్వాధీనంచేసుకుంటున్నట్లు వెల్లడించారు. దేశంలో హింస చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడాలనుకునే ఏ ఒక్కరినీవదిలి పెట్టబోమని వారంతా కఠినమైన పరిస్థితులు ఎదుర్కొనక తప్పదని హెచ్చరించారు. పహల్గాం దాడి అనంతరం ఉగ్రవాదుల ఇళ్లల్లో సోదాలు జరిపేందుకు భద్రతా బలగాలు వెళ్లగా దాడికి పాల్పడిన ముష్కరుల్లో ఒకడైన ఆదిల్‌హుస్సేన్ థోకర్, మరో ఉగ్రవాది అసిఫ్‌షేక్ ఇళ్లల్లో బాంబులను యాక్టివేట్‌చేయడంతో వాటిని గుర్తించి సైనికులు తృటిలో తప్పించుకున్నారు. దీనితో ఇతర ఉగ్రవాదుల ఇళ్లను కూడా భద్రతా బలగాలు పేల్చివేస్తున్నాయి. ఇందులోభాగంగా లష్కరే కమాండర్ షాహిద్ అహ్మద్ ఇతర టెర్రరిస్టులు జాహిద్ అహ్మద్, అహ్సన్ ఉల్ హక్ హారిస్ అహ్మద్ ఇళ్లను పేల్చివేసారు. జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదులరహస్య స్థావరాన్ని గుర్తించి ఐదు ఏకె 47 తుపాకులు, భారీ సంఖ్యలో తూటాలు పిస్టోళ్లను స్వాధీనంచేసుకుని ముమ్మర గాలింపు చేస్తున్నారు.

## జాడలేని మోడల్ రోడ్లు!

>> లేదు. హైదరాబాద్ - డిండి (ఎన్.హెచ్. 765) కి సంబంధించి 85 కిలోమీటర్లున్న రహదారి 2 వరుసల నుంచి 4 వరుసలకు అప్ గ్రేడ్ చేస్తున్న ఈ బ్రౌన్ ఫీల్డ్ రహదారిగా అభివృద్ధి చేయాలనే ప్రతిపాదన కూడా మందగమనంలో కొనసాగుతోంది. బ్రౌన్‌ఫీల్డ్ రహదారి అలైన్ మెంట్ ను ఫైనల్ చేయడం, డీపీఆర్ సిద్ధం చేయడం వంటి దశలు దాటడానికి బాలారిష్టాలు పడుతోన్నది. ఖమ్మం - దేవరపల్లి (ఎన్.హెచ్.365జీజీ) నాలుగు వరసలు 90 కిలోమీటర్లున్న గ్రీన్ ఫీల్డ్ రహదారి 83శాతం పనులు పూర్తైనా ఇంకా అరకొర పనులు అలాగే నిలిచిపోయాయి. ఈ రహదారి 2025 మే లేదా జూన్ కల్లా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గతంలో సమీక్షల సందర్భంగా ఆదేశించినా నిర్ణీత సమయంలో అది పూర్తిచేయడం దుర్లభమే అని క్షేత్రస్థాయి పనులను బట్టి తెలుస్తోంది. ఆరు వరుసలుగా నిర్మిస్తున్న కర్నూల్ - రాయచూర్ (ఎన్.హెచ్150సీ) గ్రీన్ ఫీల్డ్ రహదారి రెండు ప్యాకేజీలుగా పనులుగా విభజించారు. ఇందులో ఒక ప్యాకేజీ 38 కిలోమీటర్లు మరో ప్యాకేజీ 38 కిలోమీటర్లుగా ఉన్నాయి. అటవీశాఖ అనుమతులు, భూసేకరణ వంటి అంశాలు ప్రతిబంధకాలుగా ఉన్నాయి. మొదటి ప్యాకేజీ పనులు మేజూన్ కల్లా పూర్తి చేయాలనే లక్ష్యం చేదించడం కష్టంగా మారింది., రెండవ ప్యాకేజీలో టన్నెల్స్ వంటి నిర్మాణాలు ఉన్నందున ఈ పనులు 2025 డిసెంబర్ కల్లా పూర్తవుతాయని అధికారులు అంటున్నప్పటికి అవి కూడా మెల్లమెల్లగా నడుస్తున్నాయి. . ఇక హైదరాబాద్ మన్నెగూడ జాతీయ రహదారి కొంత బ్రౌన్ ఫీల్డ్, మరికొంత గ్రీన్ ఫీల్డ్ గా 45 కిలోమీటర్ల పొడవుతో నిర్మిస్తున్న హైదరాబాద్ - మన్నెగూడ (ఎన్.హెచ్163) రహదారి పనులు అవార్డు కావడంతో గత అక్టోబర్ చివరి వారంలో పనులు ప్రారంభించారు. రెండు వరసల నుంచి నాలుగువరులసలుగా అప్ గ్రేడ్ చేస్తున్న ఈ రహదారిపై అనేక ప్రమాదాలు జరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనులు ఆశించిన స్పీడప్ జరగంలేదు. హైదరబాద్ - నాగ్ పూర్ (ఎన్.హెచ్ 44) కు సంబంధించిన పనుల పురోగతి అంతంత మాత్రంగా ఉంది. 17 కిలోమీటర్లు, 10 కిలోమీటర్లున్న రెండు ప్యాకేజీల, హైదరాబాద్ బెంగళూర్ (ఎన్.హెచ్ 44) జాతీయ రహదారి పరిధిలో 12 కిలోమీటర్లున్న మూడో ప్యాకేజీ పనులు రోడ్ వైడెనింగ్, ఫ్లైఓవర్ల నిర్మాణాల్లో రంగారెడ్డి జిల్లాలో భూసేకరణ ప్రధాన అడ్డంకిగా మారింది.. హైదరాబాద్ - విజయవాడ (ఎన్.హెచ్65) పై బ్లాక్ స్పాట్ల వద్ద రోడ్లను ప్రమాదరహితంగా చేయడం కోసం చేపడుత్ను పనులు కూడా రెండేళ్ళలో పూర్తి చేయాల్సి ఉండగా ప్రస్తుతం జరిగే తీరులో అవి కొనసాగితే వచ్చే ఐదేళ్ళలో కూడా పూర్తి చేస్తామా అనే అనుమానం కలుగుతోంది. హైదరాబాద్- భూపాలపట్నం ఎన్‌హెచ్ 163 పరిధిలో నిర్మిస్తున్న ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ శంకుస్థాపన 2018లో జరిగినా పనులు ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. ఆర్అండ్‌బి మంత్రి చొర తీసుకొన్నా మేడిపల్లి నుంచి సెంట్రల్ పవర్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ వరకు ఫ్లైఓవర్‌పై స్లాబ్‌లు పరిచారు. ప్రజలపై భారం లేకుండా పిపిపి మోడల్ పద్దతిలో రాష్ట్రంలో 1787.06కి.మి నిడివికలిగిన ఇరువై రోడ్లు అభివృద్ధి పరిచి విస్తరిస్తామని ప్రణాళికలు సిద్ధం చేయాలని చేసిన హడావిడి కాగితాలకే పరిమితమైంది. హ్యామ్ రోడ్ల ఎంపిక చేయడంలో కూడా ఆలస్యం జరుగుతోన్నది. జిల్లా కలెక్టర్ స్థాయిలో స్థానిక ప్రజా ప్రతినిధుల అభిప్రాయం తీసుకొని ఎస్ఇ, ఇఇ లతో పాటు ఇతర అధికారులను కలుపుకొని హామ్‌రోడ్లను ఎంపిక చేయాల్సి ఉంది. వర్షాలు దశాబ్దాకాలంగా మరమ్మతులకునోచుకోని రహదారులను షార్టు టెండర్ పిలిచి పనులు ప్రారంభించినా తెలంగాణ వ్యాప్తంగా 82 నియోజకవర్గాలలలో 1690.26కిమి నిడివితో రిపేర్లు పనులు కూడా నత్తనడకన కొనసాగుతోంది.



## రాష్ట్రంలో రైతు ప్రోత్సాహక విధానాలు అమలుచేస్తున్నాం

### జపాన్‌లోని ఒసాకాలో ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ చిన్నారెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** తెలంగాణలో రైతు సంక్షేమ, ప్రోత్సాహక విధానాలను రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని ప్రణాళిక సంఘం వైస్‌చైర్మన్ చిన్నారెడ్డి అన్నారు. జపాన్‌లోని ఒసాకాలో జరుగుతున్న వరల్డ్ ఎక్స్‌పో వేదికపై కాంగ్రెస్ సర్కార్ అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను ప్రదర్శించడం రాష్ట్రానికే గర్వకారణమన్నారు. ఈ మేరకు దీనికి సంబంధించి వరల్డ్ ఎక్స్‌పోలో రాష్ట్ర రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, వ్యవసాయ రంగంలో నూతన విధానాలపై చర్చించినట్లు తెలిపారు. తెలంగాణలో 2 లక్షల రూపాయల రుణమాఫీ, రైతు భరోసా పథకం, సన్న వడ్లకు 500 రూపాయల మేర బోనస్, రాయితీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ వంటి రైతు ప్రోత్సహక, అభివృద్ధి పథకాలను కాంగ్రెస్ సర్కార్ అమలు చేస్తోందని వివరించారు. రైతులకు అదనపు ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకోవడంతో పాటు, వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడమంతో ఈ పథకాలు సత్‌ఫలితాలను ఇస్తున్నాయని చెప్పారు. ఈ విధంగా రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడంతో పాటు, వ్యవసాయ ఉత్పాదకతను మరింత పెంచే లక్ష్యంతో అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఒసాకా వరల్డ్ ఎక్స్‌పోలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి తదితరులు పాల్గొన్నారు.

## మే 1న ఒయు పిహెచ్‌డి ప్రవేశపరీక్షల ప్రాథమిక కీ

### 5 వరకు అభ్యంతరాల స్వీకరణ.. పరీక్షలకు 81.08 శాతం హాజరు

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనూ ప్రత్యేకమైన గుర్తింపు ఉన్న ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వివిధ సబ్జెక్టుల్లో పిహెచ్‌డి అడ్మిషన్ల కోసం నిర్వహించిన పరీక్షలకు 81.08 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్షలకి సంబంధించిన ప్రాథమిక కీని మే 1న జారీ చేయనున్నట్టు ఉస్మానియా యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం నుంచి ప్రారంభమైన పరీక్షలు ఆదివారంతో ముగిశాయి. మొదటి రోజు 17 సబ్జెక్టులకు సంబంధించి పరీక్షలు జరుగగా శనివారం 15 సబ్జెక్టులకు, ఆదివారం మరో 17 సబ్జెక్టులకి పరీక్షలు జరిగాయి. ప్రతి రోజూ మూడు సెషన్‌లలో పరీక్షలను నిర్వహించారు. మొత్తం 49 సబ్జెక్టుల్లో పిహెచ్‌డి అడ్మిషన్ల కోసం 9747 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 7903 మంది(81.08శాతం) పరీక్షలకు హాజరయ్యారు. కంప్యూటర్ బేస్డ్ విధానం(సిబిటి)లో పరీక్షలను నిర్వహించారు. మూడు సెషన్‌లలో భాగంగా ఉదయం సెషన్ 9.30 గంటల నుంచి 11 గంటల వరకు.. రెండో సెషన్ మధ్యాహ్నం 12.30 గంటగల నుంచి 2 గంటల వరకు.. మూడో సెషన్‌ను మధ్యాహ్నం 3.30 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించారు.

## బ్లడ్ కేన్సర్‌తో బాధపడుతున్న చిన్నారి కృతికకు చికిత్స అందించండి

### మంత్రి దామోదర రాజనర్సింహా ఆదేశం

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** బ్లడ్ కేన్సర్‌తో బాధపడుతున్న చిన్నారి కృతికకు అవసరమైన చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన గౌరి విజయ్ కుమార్ కూతురు కృతిక కేన్సర్ బారిన పడింది. పాప చికిత్స గురించి ఒక పత్రికలో కథనం ప్రచురితమైంది. కథనంపై స్పందించిన మంత్రి దామోదర.. పాపకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో పాప తండ్రి విజయ్‌కుమార్‌తో, బసవతారకం హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడిన అధికారులు, పాప ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. పాపకు చికిత్సను కొనసాగించేలా చర్యలు తీసుకున్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశపరీక్షకు 76 శాతం మంది హాజరు

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మోడల్ స్కూల్స్‌లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన.. మోడల్ స్కూల్ అడ్మిషన్ టెస్ట్-2025కి 76.56 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆదివారం ఉదయం 6వ తరగతిలో ప్రవేశాల కోసం పరీక్షను నిర్వహించగా.. మధ్యాహ్నం 7 నుంచి 10వ తరగతిలో మిగిలిపోయిన సీట్ల కోసం పరీక్షను నిర్వహించారు. మోడల్ స్కూల్స్‌లో 2025-26 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో చేరే వారికి ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షను నిర్వహించారు. ఇందుకోసం 23,945 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 18,496(77.25శాతం) మంది పరీక్షకు హాజరైనట్టు మోడల్ స్కూల్స్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసాచారి తెలిపారు. అలాగే 7 నుంచి 10వ తరగతి వరకు మిగిలిన సీట్లలో ప్రవేశాల కోసం ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరీక్షను నిర్వహించినట్టు తెలిపారు. ఇందుకు సుమారు 76 శాతం మంది హాజరైనట్టు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని మోడల్ స్కూల్స్‌లోనూ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరూ పరీక్షకు హాజరు కావాలని సూచించారు. 7వ తరగతిలో అడ్మిషన్ల కోసం 6793 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 5249(77.27శాతం) మంది, 8వ తరగతిలో అడ్మిషన్లకి 5249 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 4011(76.41 శాతం) మంది, 9వ తరగతిలో అడ్మిషన్ల కోసం 3436 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 2521 73.37 శాతం) మంది హాజరయ్యారు.. ఇక 10వ తరగతిలో చేరడం కోసం 909 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటే వారిలో 602 (66.23శాతం) మంది పరీక్షలకు హాజరయ్యారు. మొత్తం 40,332 మంది మోడల్ స్కూల్ ఎంట్రన్స్ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకోగా వారిలో 30,879 మంది (76.56శాతం) హాజరైనట్టు మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసాచారి తెలిపారు.

## ఆటోను వెంబడించిన యువకులు

### మలుపు తిరుగుతూ పోల్‌కు ఢీ.. మహిళ మృతి

**హైదరాబాద్ (కంటోన్మెంట్), ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** కార్ఖానా ప్రాంతానికి చెందిన జవేరియా రిజ్వానా తన కొడుకు మమ్మద్, కూతురుతో కలిసి ఫంక్షన్‌కు వెళ్లింది. అర్ధరాత్రి ఫంక్షన్ నుంచి వచ్చేటప్పుడు ర్యాపిడో ఆటోను బుక్ చేసు కున్నారు. అయితే, ప్యారడైజ్ దగ్గరకు రాగానే రిజ్వానా ప్రయాణిస్తున్న ఆటోను నలుగురు యువకులు వెంబడించారు. వారి నుంచి తప్పించబోయిన ఆటో ప్రమాదానికి గురైంది. అందులో ప్రయాణిస్తున్న రిజ్వానా ఘటన స్థలంలోనే మృతి చెందింది. మృతురాలి కూతురు, కొడుకు తృటిలో ప్రాణాలతో బయట పడ్డారు. ఫంక్షన్‌కు వెళ్లి తిరిగివస్తుండగా మద్యం సేవించి ఉన్న నలుగురు వ్యక్తులు ఆటోకు అడ్డుగా రావడంతో ఆటోడ్రైవర్ వారిని పక్కకు జరగాలని కోరి నందుకు తమను తిట్టాడని భావించిన ఆ నలుగురు తమ ఆటోను వెంబ డించారు. ఆటోని రెండు వైపులా పట్టుకొని ఊపడం ప్రారంభించారు. ఈ క్రమంలో ఆటో మలుపు తీసుకుంటుండగా పోల్‌ని ఢీకొట్టింది. మమ్మద్, అతని చెల్లెలు ప్రమాదం నుంచి బయటపడ్డారు. కాగా జవేరియా రిజ్వానా తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో ఆసుపత్రికి తరలించేలోపు చనిపోయింది. ఆటో డ్రైవర్‌ను పోలీసుల అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

# తెలంగాణ భవన్‌లో జెండాను ఎగరవేసిన కెటిఆర్

### అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 27:** ఆదివారం వరంగల్ సభకు బయలుదేరే ముందు తెలంగాణ అమరవీరుల స్తూపంతో పాటు ట్యాంక్ బండ్ వద్ద ప్రొఫెసర్ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ నేతలు నివాళులు అర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ. ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమానికి, మా పార్టీ ప్రస్థానానికి స్ఫూర్తి... మూలస్తంభాలు అని పేర్కొన్నారు. ఈ మొత్తం 25 ఏళ్ల ప్రస్థానానికి, వీరి స్ఫూర్తితో పాటు కేసీఆర్ అందించిన నాయకత్వమే ప్రధాన కారణమని చెప్పారు. 25 సంవత్సరాల క్రితం, ఇదే ప్రాంతంలో జలదృశ్యంలో, కేసీఆర్ సారథ్యంలో మా పార్టీ పురుడు పోసుకుందని చెప్పారు. ఆనాడు ఒకరితో



ప్రారంభమైన పార్టీ ప్రస్థానం, లక్షల మందితో బలోపేతమై, తెలంగాణను సాధించింది. పార్టీ పుట్టిన జల దృశ్యం స్థలంలో పార్టీ రజతోత్సవ సంబురానికి శ్రీకారం చుట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

గులాబీ జెండాకు ఏ గడపా దొరకని కాలంలో తన గడపను ఇచ్చి, కొండంత అండగా నిలిచిన కొండా లక్ష్మణ్ బాపూజీకి వినమ్ర నివాళి అని అర్పిస్తున్నట్లు ప్రకటించారు. మా పార్టీ కి, ఆనాడైనా ఈనాడైనా, తెలంగాణనే ఏకైక ఎజెండా అని చెప్పారు. తెలంగాణ కోసం ఉద్యమించి, రాష్ట్రాన్ని సాధించి, తెలంగాణ ప్రగతి కోసం నిరంతరం పాటుపడుతోందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులందరికీ తలవంచి వినమ్ర నివాళులు అర్పిస్తున్నామన్నారు.

25 సంవత్సరాలు నిండి, అమరవీరుల ఆశీస్సులతోపాటు, పెద్దల ఆశీర్వా దాలతో, మరో 25 సంవత్సరాలు తెలంగాణ సమాజానికి సేవ చేసే అవకాశం లభిస్తుందని ఆశిస్తున్నామన్నారు. అంతకు ముందు తెలంగాణ భవన్లో తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి కెటిఆర్ నివాళులు అర్పించారు. అక్కడ పార్టీ జెండా ఎగర వేసి కెటిఆర్ వరంగల్‌కు బయలుదేరారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభ సక్సెస్

### వరంగల్ అంతా గులాబీ మయం

### జోష్‌లో గులాబీ శ్రేణులు

**వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం వరంగల్ సమీపంలో ఉన్న ఎలుకతుర్తి దగ్గర ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభ సక్సెస్ అయింది... మండు వేసవిలో మండుతున్న ఎండను లెక్కచేయకుండా ఉదయం 11 గంటల నుండి బిఆర్ఎస్ కార్యకర్తలు తండోప తండాలుగా సభ ప్రాంగణానికి చేరుకున్నారు. కేసీఆర్ ప్రసంగాన్ని వినేందుకు జిల్లా నలుమూలల నుండి లక్షలాదిగా ప్రజలు తరలివచ్చారు. ఈసారి సభకు వినూత్నంగా కొంతమంది ఎడ్లబండ్లు మరి కొంతమంది ప్రభ బండ్లతో రావడం ప్రత్యేక ఆదర్శంగా నిలిచాయి. పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి అతిపెద్ద ప్రభ బండి తో రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సభకు చేరుకున్న అశేష జనవాహినికి కళాకారులు తమ ఆట పాటలతో జోష్ నింపారు.. మధ్యాహ్నం రెండు గంటల వరకే సభ ప్రాంగణం జనాలతో కిక్కిరిసిపోయింది.

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ కవితల తోపాటు మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, తదితరులు సభ ప్రాంగణానికి మూడు గంటల వరకే చేరుకున్నారు. సాయంత్రం 6 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సభ ప్రాంగణానికి చేరుకున్నారు.

**సాయంత్రం ఏడు గంటలకు కెసిఆర్ ప్రసంగం ప్రారంభం..**

సాయంత్రం 6 గంటలకు హెలికాప్టర్ ద్వారా సభ ప్రాంగణానికి సమీపానికి చేరుకున్న కేసీఆర్ రాత్రి 7 గంటలకు సభ వేదిక మీదకి చేరుకున్నారు. కెసిఆర్ ప్రసంగం ప్రారంభానికి ముందు మాజీ మంత్రి సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి దయాకర్ రావు స్వాగతం పలికారు.. అనంతరం కెసిఆర్ ప్రసంగం సరిగ్గా ఏడు గంటలకు ప్రారంభమై ఏడు 54 నిమిషాలకు ముగిసింది.. కెసిఆర్ ప్రసంగిస్తున్నతసేపు సీఎం సి ఏం అని బి ఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలు చేయడంతో కెసిఆర్ వారిని వారించారు.

**ట్రాఫిక్‌జామ్‌తో జనం ఇబ్బందులు..**

సాయంత్రం ఐదు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఎలుకతుర్తి కి వెళ్ళే దారుల మీద భారీగా ట్రాఫిక్ జామైంది... సభకు వచ్చే ప్రజలు కాకుండా వ్యక్తిగత పనుల కోసం వరంగల్ కు వచ్చిన ప్రజానీకానికి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి.. దాదాపు 1000 మంది పోలీసులు 2000 మంది వాలంటీర్లు కృషి చేసి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

# విచారణకు రావట్లేదు.. మరో తేదీని కేటాయించండి

### ఇడి అధికారులకు హీరో మహేష్‌బాబు లేఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** మనీ లాండరింగ్ కేసులో టాలీవుడ్ హీరో మహేష్ బాబు ఈడీ విచారణకు హాజరు కాలేకపోతున్నట్లు తెలిపారు. రియల్ ఎస్టేట్ సంస్థల అక్రమ లావాదేవీలకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించి నందుకు ఈడీ ఆయనను విచారించనుంది. ఇందులో భాగంగా ఈ నెల 28న ఈడీ విచారణకు మహేష్ బాబు హాజరు కావాల్సి ఉండగా షూటింగ్‌లో బిజీగా ఉండటం వల్ల విచారణకు హాజరు కాలేనని ఒక లేఖ రాశారు. తనకున్న షూటింగ్ కమిట్‌మెంట్స్ కారణంగా విచారణకు వ్యక్తిగతంగా హాజరు కావడం సాధ్యం కాదని మహేష్ తన లేఖలో స్పష్టంగా పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఖరారైన షెడ్యూల్‌ను మార్చుకునే వీలు లేదని ఆయన విన్నవించారు. అయితే, ఈడీ విచారణకు పూర్తిగా సహకరిస్తానని, వీలైనంత త్వరగా మరో తేదీని కేటాయించాలని ఆయన కోరారు. చట్టానికి తాను కట్టుబడి ఉంటానని కూడా ఆయన ఆ లేఖలో హామీ ఇచ్చారు. కాగా హైదరాబాద్‌కు చెందిన రియల్ ఎస్టేట్ సంస్థలైన సాయి సూర్య డెవలపర్స్, సురానా గ్రూప్ల అక్రమాలకు పాల్పడ్డాయనే ఆరోపణలపై ఈడీ మనీలాండరింగ్ కేసును విచారిస్తోంది. ఈ సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా లేఅవుట్లు వేసి, ఒకే ప్లాట్లను పలువురికి విక్రయించి, తప్పుడు హామీలు ఇచ్చి కొనుగోలుదారులను మోసం చేశాయని ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో దాదాపు రూ. 100 కోట్ల మేర అక్రమ లావాదేవీలు జరిగాయని ఈడీ





అనుమానిస్తోంది. మహేష్ బాబు ఈ రెండు సంస్థలకు బ్రాండ్ అంబాసడర్‌గా వ్యవహరించారు. సాయి సూర్య డెవలపర్స్ యొక్క ప్రాజెక్టులను ప్రమోట్ చేసినందుకు గాను ఆయన రూ. 5.9 కోట్లు తీసుకున్నట్లు ఈడీ గుర్తించింది. ఇందులో రూ. 2.5 కోట్లు నగదు రూపంలో ఉండటం అనుమానాలకు తావిస్తోంది. ఈ నిధులను అక్రమ మార్గాల ద్వారా సంపాదించారా అనే కోణంలో ఈడీ దర్యాప్తు చేస్తోంది.

# ఉస్మానియాలో రోగికి పెద్దపేగు మార్పిడి చికిత్స

### వైద్యుల బృందానికి సిఎం అభినందనలు

**హైదరాబాద్ (గోషామహల్), ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** మొట్టమొదటిసారిగా వైద్య చరిత్రలో ఉస్మానియా ఆసుపత్రిలో ఓ రోగికి పెద్దపేగుకు శస్త్రచికిత్స చేసి మార్పిడి చేసి ఉస్మానియా ఆసుపత్రి వైద్యులు తమకు ఎవరు సాటిలేరని మరోసారి నిరూపిం చుకున్నారు. ఇదే నెలలో లివర్ దెబ్బతినడంతో తల్లి నుంచి కొంత లివర్ బాలుడికి ట్రాన్స్ ప్లాంట్‌చేసి విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. అయితే ఈ నెల 19న ఓ రోగికి (40) జీర్ణశయం సరిగా పని చేయక పోవడంతో ఉస్మానియా ఆసుపత్రిలో చేరాడు. అతనికి పెద్ద ప్రేగు సమస్యతో ఆహారం జీర్ణం కావడంలేదని గుర్తించి వివిధ వైద్య పరీక్షలు చేశారు. అందులో త్రాంబో గ్యాంగ్రీన్ మూసివేత కారణంగా సమస్యలు వచ్చినట్లు గుర్తించి ఉస్మానియా ఆసుపత్రి సూపరిండెంటెంట్ ప్రొఫెసర్, డాక్టర్ రాకేష్ సాహయ్ పర్యవేక్షణలో సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగం అధిపతి డాక్టర్ సిహెచ్.



వైద్యపరికరాన్ని పరిశీలిస్తున్న వైద్య బృందం

మధుసూదన్ నేతృత్వంలో సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ వైద్యులు, నెఫ్రాలజీ, అనస్థీషియా తదితర విభాగాల సమన్వయంతో దాదాపు గంటలపాటు శ్రమించి పెద్ద ప్రేగు మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. ఉస్మానియా ఆసుపత్రిలోని అత్యాధునిక పరికరాలు, నిష్ణాతులైన వైద్యుల సమన్వయంతోనే ఇది సాధ్యమయిందన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అయితే లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని డాక్టర్ ప్రొఫెసర్ సిహెచ్ మధుసూదన్ తెలిపారు. మొట్ట మొదటిసారిగా ఈ ఆధునాతమైన శస్త్రచికిత్స చేశారు. పోటోకాల్ మార్పిడి గులాబి సాధారణ బైయాప్సీ కూడా ప్రభావం చూపలేదన్నారు. నడుస్తున్నాడని, ప్రస్తుతం ఆహారాన్ని సేవిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. వివిధ విభాగాల వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, నాలుగవ తరగతి ఉద్యోగుల సహాయ సహకారాలు వెలకట్టలేనిది అన్నారు. దీనికి తోడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా, వైద్య ఆరోగ్యశాఖ సంచాలకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ఉస్మానియా ఆసుపత్రి వైద్యులు కూడా శస్త్ర చికిత్సలు చేస్తున్నారు. ఉస్మానియా ఆసుపత్రి వైద్య బృందాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అభినందించారు.

# వారం కాలేజీలు బంద్ చేసినా చెల్లించని ఫీజు బకాయిలు

### ముఖ్యమంత్రికి రాసిన లేఖలో ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** మూడు సంవత్సరాల ఫీజుల బకాయిలు చెల్లించినందుకు నిరసనగా కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ పరీక్షలు ఈనెల 28 నుంచి జరగవలసినవి రెండోసారి వాయిదా వేశారు. అలాగే మహాత్మాగాంధీ యూని వర్సిటీ డిగ్రీ విద్యార్థుల పరీక్షలు నిరవధికంగా వాయిదా వేశారు. శాతవాహన తెలంగాణ, పాలమూరు యూనివర్సిటీ విద్యార్థుల పరీక్షలు నిరవధికంగా వాయిదా వేశారు. ఫీజుల బకాయిలు ప్రభుత్వం చెల్లించక పోవ దంతో పరీక్షలు బహిష్కరిస్తున్నారని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. 'గతంలో వారం రోజులు కాలేజీలు బంద్ చేసి మూసివేశారు. దీనితో విద్యార్థుల ఒక విద్యా సంవత్సరం వృధా అయ్యే ప్రమాదం ఏర్పడింది. వెంటనే ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని ఫీజుల బకాయిలు చెల్లించి విద్యార్థుల పరీక్షలు రాసేటట్లు చర్యలు తీసుకోవాలి' అంటూ ఆదివారం ముఖ్యమంత్రికి రాసిన లేఖలో కోరారు. 'బిసి ఎస్సీ ఎస్టీ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోకుండా ఫీజు రియాంబర్స్‌మెంట్ బడ్జెటు ఇవ్వకుండా ప్రభుత్వం కుట్ర పూరితంగా స్కీము అమలు నీరు గారుస్తున్నారు. 14 లక్షల మంది విద్యార్థులకు 4వేల కోట్ల ఫీజుల బకాయిలు చెల్లించడానికి బడ్జెట్ లేదంటుంది, కానీ ప్రభుత్వం కొంతమంది కాంట్రాక్టులకు వేల కోట్ల రూపాయలు చెల్లిస్తుంది. ఒక బడా కాంట్రాక్టర్‌కు 7వేల కోట్లు, ఇంకొ్క కాంట్రాక్టర్కు 4వేల కోట్లు ఎలా చెల్లిందారు. ఆర్థిక శాఖ వారు 10శాతం కమిషన్ లంచంగా తీసుకుని వేల కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లు బిల్లులు చెల్లిస్తున్నారని ఆరోపించారు. దీనిపై విచారణ జరపాలని ఆయన సిఎంకు రాసిన లేఖలో డిమాండ్ చేశారు. ఒక కాంట్రాక్టర్‌కు ఇచ్చే డబ్బుతో 14 లక్షల మంది విద్యార్థుల ఫీజులు ఇవ్వచ్చు. విద్యార్థులు ఇంత అన్యాయం జరుగు తున్న రాజకీయ పార్టీలు, ప్రతిపక్ష పార్టీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు విద్యార్థుల పక్షాన గొంతెత్తి మాట్లాడటం లేదు. రాజకీయ పార్టీలకు సామాజిక స్పృహ కోల్పోయారని అన్నారు. ఫీజుల బకాయిలు మంజూరు కాకపోవడంతో విద్యార్థులను క్లాసులకు కానివ్వడం లేదు. పరీక్షల ఫీజులు కట్టించుకోవడం లేదు. హాల్ టికెట్ ఇవ్వడం లేదు. దీని మూలంగా విద్యార్థుల భవిష్యత్ కష్టంగా మారింది. ఒక విద్యా సంవత్సరం వృధా అయ్యే ప్రమాదం ఏర్పడింది. విదేశీ విద్యార్థులకిచ్చే ఓవర్‌సిస్ స్కాలర్‌షిప్ బకాయిలు ఇవ్వక పోవడంతో విదేశాలలో చదువుతున్న విద్యార్థుల కష్టాలు ఇంత అంత కాదు. అప్పుల పాలయ్యారు. దేశాలలో చదువు మధ్యలో ఆపి మన దేశానికి వాపస్ తిరిగి వస్తున్నారు. ఇప్పటికైనా సిఎం జోక్యం చేసుకొని విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని ఆర్.కృష్ణయ్య కోరారు.

## రజతోత్సవం.. మూగజీవుల పాలిట శాపం

### ఎడ్లబళ్ల ముందు ఫొటోలకు నేతల ఫోజులు

**హన్మకొండ బ్యూరో, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్ట కోసం ప్రతి ష్టాత్మకంగా తీసుకున్న రజతోత్సవం సభ నిర్వహణ మూగ జీవుల పాలిట శాపమైంది. ఈ నెల 27న హన్మకొండలో ఎలుకతుర్తి మండలంలో తలపెట్టిన రజతోత్సవ సభకోసం సూర్యాపేట జిల్లా నుండి మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి ఎడ్ల బండి యాత్ర ప్రారంభం చేసారు. రెండు రోజులుగా సూర్యాపేట జిల్లా నుండి హన్మకొండ జిల్లా వరకు 2 రోజులుగా నడిచింది. అక్కడ ప్రతి జిల్లాలో బీఆర్ఎస్ నాయకులు ఎడ్ల బండ్ల ముందు ఫోటోలకు ఫోజులు ఇస్తూ మూగ పశువులను అరిగోసకు పాల్పడ్డారు. ఏకంగా ఒక మగ జీవి ప్రాణం పోయిందని తెలిసింది. భారీ వాహనం ఢీకొట్టడంతో ఆ పశువు చని పోయినట్టు సమాచారం. కనీసం పశువులకు ఎక్కడ నీరు అందింక, పశు గ్రాసం పెట్టకుండా ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరు మీడియా ముందు కనపడానికి ప్రయత్నం చేశారు. కనీసం పశువుల గోస అర్థం చేసుకోలేదు.

## బిఆర్ఎస్ ప్రచార పైశాచికత్వానికి బలైన మూగజీవి

### ఎక్స్‌లో బిజెపి తెలంగాణ నేతలు

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రచార పైశాచికానికి ఒక మూగజీవి బలైందని బిజెపి తెలంగాణ ట్వీట్ చేసింది. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఈ సభ కోసం బిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళుతున్నారు. ఇందులో కొందరు పాదయాత్ర కోసం సూర్యాపేట జిల్లాలో కొందరు వ్యక్తులు ఎడ్ల బండ్లను కట్టి ఐదు రోజుల క్రితమే బయలు దేరారు. ఈ ఎడ్లబండ్ల యాత్రపై సర్వత్రా విమర్శలు ఎదురయ్యాయి. మీ సభ కోసం మండుటెండలో మూగజీవాలను కష్టపెడుతున్నారని బిఆర్ఎస్ పై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం బిఆర్ఎస్ అని రాసి ఉన్న ఓ మూగజీవి రోడ్డుపై ప్రాణాపాయ స్థితిలో పడి ఉన్న వీడియోను బిజెపి ట్విట్టర్‌లో షేర్ చేసింది. బిఆర్ఎస్ పార్టీపై తీవ్ర స్థాయిలో మండిపడింది. బరువు మోయలేక, ఎండను భరించలేక బిఆర్ఎస్ పైశాచికానికి నోరులేని ప్రాణి బలైంది! అని తెలిపింది.

## ప్రభుత్వ ఆస్పత్రిలో కలెక్టర్ సతీమణి ప్రసవం

**పెద్దపల్లి, ఏప్రిల్ 27:** ప్రభుత్వ వైద్యసేవలపై సామాన్య ప్రజల్లో నమ్మకాన్ని పెంచే దిశగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదర్శనీయమైన నిర్ణయం తీసుకున్నారు. తన భార్య విజయ ప్రసవాన్ని గోదావరిఖనిలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో (జీజీహెచ్) చేయించారు. ఆమె ఆరోగ్యవంతమైన మగ శిశువుకు జన్మనిచ్చారు. ఉన్నత స్థానంలో ఉన్న అధికారి అయి ఉండి కూడా, ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ వైద్యాన్నే ఆశ్రయించడం విశేషం. వివరాల్లోకి వెళితే, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష భార్య విజయ



గర్భం దాల్చిన నాటి నుంచి గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోనే క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారు. తాజాగా ఆమెకు ప్రసవ నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు జీజీహెచ్‌కు తరలించారు. అక్కడి వైద్యులు విజయకు సాధారణ ప్రసవం ద్వారా కాన్పు చేశారు. తల్లీబిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. జిల్లా ప్రథమ పౌరుడిగా భావించే కలెక్టర్, తన కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్య సేవలు అందించడం ద్వారా, ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందుతుందనే సందేశాన్ని ప్రజలకు బలంగా పంపినట్లయింది. సామాన్యులకు ప్రభుత్వ వైద్య వ్యవస్థపై మరింత భరోసా కల్పించేలా కలెక్టర్ శ్రీహర్ష తీసుకున్న ఈ నిర్ణయం పలువురి ప్రశంసలు అందుకుంటోంది.

## ఐఎఎస్, ఐపిఎస్‌లకు ఎంపికవుతున్న గురుకుల విద్యార్థులు!

### ఎస్సీ గురుకుల విద్యార్థి 2022లో ఐఎఎస్‌గా ఎంపిక

### 2023లో ఒకరు ఐఎఎస్, మరొకరు ఐపిఎస్‌కు ఎంపిక.. వేలల్లో డాక్టర్లు, ఇంజినీర్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వివిధ సంక్షేమ శాఖల అధ్వర్యంలో కొనసాగుతున్న గురుకులాల్లో చదివిన విద్యార్థులు దేశంలోనే అత్యున్నత సర్వీసులైన ఐఏఎస్, ఐపిఎస్‌లకు ఎన్నికవుతున్నారు. 5వ తరగతిలో గురుకులాల్లో చేరిన విద్యార్థులు ఇంటర్ వరకు చదివిన వారు, కొందరు డిగ్రి వరకు చదివిన వారు తరువాత పోటీ పరీక్షలకు సిద్ధమై ఐఏఎస్, ఐపిఎస్ పోస్టులకు ఎంపికవుతున్నారు. ఐఏఎస్, ఐపిఎస్ పోస్టులు కాకుండా డాక్టర్లు, ఇంజనీర్లుగా అయితే వేలల్లో ఎంపికవుతున్నారు. ప్రతి



ఏడాది మెడికల్, ఇంజనీరింగ్‌లో సీట్లను సాధిస్తూ కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లోనూ సీట్లను సాధిస్తున్నారు. 2022లో ఎస్సీ గురుకులానికి చెందిన నరేష్ అనే విద్యార్థి ఐఏఎస్‌కి ఎంపిక కాగా 2023లో రేవయ్య ఐఏఎస్‌కి, కిరణ్ ఐపిఎస్‌కి ఎంపికయ్యారు. ప్రధానంగా ఎస్సీ గురుకులాల్లో ఉన్న జూనియర్ కాలేజీల్లో కొన్నింటిని ఎంపిక చేసి వాటిని సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ(సీవోఈ) బ్రాంచ్‌లుగా ఎంపిక చేస్తున్నారు. వాటిలో చేరిన విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణను ఇస్తున్నారు. వారికి ఇంజనీరింగ్‌లో చేరాలనుకునే వారికి జేఈఈ మెయిన్, అడ్వాన్స్‌డ్‌లో సీట్లు సాధించేలా కోచింగ్‌ను ఇస్తుండగా.. డాక్టర్లుగా కావాలనుకునే వారికి నీట్‌లో శిక్షణ ఇస్తున్నారు. ఎస్సీ గురుకులాల్లో 238 స్కూల్స్, 238 జూనియర్ కాలేజీలు, మరో 30 డిగ్రీ కాలేజీలు కొనసాగుతున్నాయి. మొత్తం గురుకులాల్లో 5వ తరగతి నుంచి డిగ్రీ వరకు 1,75,840 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో ప్రస్తుత విద్యా సంవత్సరం 2024-25లో సుమారు 1,55,000 విద్యార్థులు విద్యను కొనసాగిస్తున్నారు. గురుకులాల్లో ప్రధానంగా ఇంటర్‌లో విద్యార్థులను సీఈవో బ్రాంచ్‌లో చేర్చి వారిని ప్రత్యేకంగా సుశిక్షితులుగా తయారు చేస్తున్నారు. రాష్ట్రంలో 38 సీఈవో బ్రాంచ్‌లు ఉండగా వాటిలో 36 బ్రాంచ్‌ల్లో ఎంపిసి, బైపిసి కోర్సులు కొనసాగిస్తుండగా.. రెండింటిలో మాత్రం ఎంఈసి, సిఈసి కోర్సులను కొనసాగిస్తున్నారు. వాటిల్లో మొదటి సంవత్సరంలో 3680 మంది ద్వితీయ సంవత్సరంలో మరో 3680 మందితో సివోఈలను కొనసాగిస్తున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి గురుకులాలపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో సుమారు 10 సంవత్సరాలల్లో వేలాది మంది విద్యార్థులు ఉన్నత స్థాయిల్లో ఉద్యోగాలను పొందారు. కేంద్ర సర్వీసులతోపాటు ఐటీ ఉద్యోగాలు సాధించి విదేశాలకు వెళ్లిన వారు వేలల్లో ఉన్నారు. ప్రధానంగా సివోఈ బ్రాంచ్‌ల్లో ఉంటున్న వారు వృత్తిపరమైన ఇంజనీరింగ్, మెడికల్ రంగాల్లో రాణిస్తున్నారు. పదేళ్లల్లో 1037 మంది మెడికల్(ఎంబిబిఎస్) సీట్లను సాధించారు. వారు కాకుండా 127 మంది బిడిఎస్ సీట్లను సాధించగా.. బిఏఎంఎస్, బిహెచ్ఎంఎస్, బివిఎస్సీ, అగ్రికల్చర్ బిఎస్సీ, ఐకార్, బి ఫార్మసీ, బిఎస్సీ(నర్సింగ్) వంటి కోర్సుల్లో మొత్తం 3362 మంది సీట్లను సొంతం చేసుకున్నారు. ఇక ఇంజనీరింగ్‌లో ఐఐటీల్లో చేరే వారు ఉన్నారు. పదేళ్లల్లో 354 మంది వివిధ ఐఐటీల్లో సీట్లను పొందారు. ఎన్ఐటీల్లో 509 మంది చేరగా.. ట్రిపుల్ ఐటీ, జిఎఫ్‌టిఐ, యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీల్లో, ఇతర పేరున్న ఇంజనీరింగ్ కాలేజీల్లో కలిపి 6178 మంది సీట్లను సొంతం చేసుకున్నారు. మొత్తం పదేళ్లల్లో 10,605 మంది సీట్లను సాధించారు.

వార్త

ఏ కాలంలోనైనా, ఏ జాతికైనా దాని భవిష్యత్తు ఇరవై ఐదేళ్లలోపు వయస్సున్న యువకుల భావాలపైనే ఉంటుంది.

-కార్లయిల్

# విషమిస్తున్న విష సంస్కృతి!

ఆటపాటల్లో వైద్య, విద్య సాంకేతిక రంగాల్లో దేశ యువత ఎంతో కీర్తి ప్రతిష్టలు సంపాదించి భారత్‌ను ప్రపంచ పటంలో విశిష్టస్థానంలో ఉంచుతున్నదని ఒకపక్క సంతోషిస్తుంటే మరొకపక్క అనైతిక కార్యక్రమాలకు మాదకద్రవ్యాల రవాణా, వినియోగం, వ్యాపారాలకు దేశాన్ని అడ్డాగా మారుస్తున్నారనే ఆవేదన వ్యక్తమవుతుంది. దేశంలో ఇటీవల పట్టుబడుతున్న మాదకద్రవ్యాల విక్రయాలు అక్రమ మద్యం సరఫరాలతో పెరుగుతున్న నేరాలు దేశ ప్రతిష్టను మంటగలుపుతున్నాయనే విమర్శలను కొట్టివేయలేం. ఈ వ్యాపారంలో కీలకపాత్ర వహిస్తున్న నైజీరియన్లు పట్టుబడుతున్నప్పుడు ఎందరి పేర్లో వెలుగులోకి వస్తున్నాయి. అయితే సరైన సాక్ష్యాలు లేకపోవడంతో వెల్లడించలేకపోతున్నారు. మానవ సమాజాన్ని కాటేస్తున్న ఈ మాదకద్రవ్యాల వ్యాపారం దేశవ్యాప్తంగా చాపకింద నీరులా విస్తరించిపోతుందన్న విషయం ఏనాడో గుర్తించారు. దీన్ని అడ్డుకొని కట్టడి చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలుఅంతగా సఫలీకృతం కావడం లేదు. గంజాయి లాంటి మత్తుపదార్థాల ఉత్పత్తి తెలుగు రాష్ట్రాల్లో భారీగానే జరుగుతున్నాయి. ప్రధానంగా ఖమ్మం, వరంగల్‌తోపాటు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం తదితర జిల్లాల్లో సాగు పెరిగిపోతున్నట్లు వార్తలు అందుతున్నాయి. గతంలో కొందరి రాజకీయ నాయకుల పాత్ర ఉన్నట్లు కూడా ఆరోపణలు వచ్చాయి. ఇక కొకైన్ బ్రౌన్‌షుగర్, చెర్రిస్ వంటి మాదకద్రవ్యాల వినియోగం అదుపులేకుండాపోతున్నది. గతంలో ఎక్కడో మూలనో, సందుగొందుల్లో రహస్యంగా ఈ వ్యాపారం జరిగేది. మాదకద్రవ్యాలు విక్రయించేవారు కానీ, వాడకందార్లు కానీ పోలీసులంటే హడలెత్తిపోయేవారు. పట్టుబడితే జీవితకాలం జైలులోనే ముగిసిపోతుందని భయపడేవారు. రానురాను పోలీసులన్నా, ఎక్సైజ్ అధికారులన్నా భయభక్తులు సన్నగిల్లడం, చట్టంలోని లొసుగులతో తప్పించుకోవడం సులభం అనే భావన పెరిగిపోవడంతో క్రమేపీ ఒక వ్యూహం ప్రకారం వాడకందార్లను పెంచుకుంటున్నారు. ఈ వ్యాపారం లాభసాటిగా మారిపోవడంతో యువత ఇందులో ప్రవేశిస్తున్నది. గతవారంలో హైదరాబాద్‌లో మత్తుకోసం ఏకంగా నొప్పి మాత్రలతో తయారు చేసి అమ్ముకునే ముఠా ఒకటి హైదరాబాద్, బాలాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. ఈ ఇంజెక్షన్ తీసుకున్న ముగ్గురిలో ఒక మైనర్ బాలుడు ఇంటికి వెళ్లి తీవ్ర అస్వస్థకు గురయ్యాడు. తల్లికి తాను మత్తు ఇంజెక్షన్ తీసుకున్నానని చెప్పడంతో హుటాహుటిన ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్న సమయంలో మరణించాడు. మరో ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బాలుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మత్తు పదార్థాలు తయారు చేసిన మరొక యువకుడితోసహా మాత్రలు విక్రయించిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మొన్న మంగళవారం ఖమ్మం నగరంలో ఏకంగా ఐదువేల కిలోలకుపైగా గంజాయి చాక్లెట్లను ఆబ్కారీ పోలీసులు పట్టుకొని అమ్ముతన్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అయితే ఇవి ఎక్కడ తయారు అవుతున్నాయి? ఎవరు సరఫరా చేస్తున్నారు? తదితర విషయాల కోసం దర్యాప్తు చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో మత్తుతో తయారు చేసిన చాక్లెట్లు పెద్ద ఎత్తున సరఫరా అవుతున్నట్లు ఇటీవల తరుచుగాబయట పడుతున్నది. పోలీసులు పట్టుకుంటున్నా పాత్రధారుల వరకే పరిమితమవుతున్నారు. సూత్రధారులు బయటపడడం లేదు. మాదకద్రవ్యాల వినియోగాన్ని, వ్యాపారాన్ని నిరోధించడంలో పాలకులు విఫలమవుతున్నారనే ఆరోపణలను కొట్టివేయలేం. అనర్థాలన్నింటికి మాదకద్రవ్యాలతో పాటు మద్యం కూడా కీలకపాత్ర వహిస్తుందనేది కాదనలేని వాస్తవం. కానీ ప్రభుత్వాలకు మద్యం ఆదాయమే మహాప్రసాదంగా మారిపోయింది. యేడాది యేడాదికి పెంచుకుంటూపోతున్నారు. మద్యం వ్యాపారుల మధ్య పోటీపెట్టి రుసుము పెంచుకోవడంతో పెట్టిన పెట్టుబడి తిరిగి రాబట్టుకునేందుకు కొందరు మద్యం వ్యాపారులు వినియోగదారులను ఆకర్షించేందుకు రకరకాల పద్ధతులను అవలంబిస్తున్నారు. అందులో భాగంగా ఎక్కువ కిక్ ఇచ్చేందుకు మద్యంలో, సిగరెట్‌లలో మాదకద్రవ్యాలను నింపి అందిస్తున్నారు. ఈ మాదకద్రవ్యాల మత్తులో వారు ఏం చేస్తున్నారో వారికే తెలియకుండాపోతున్నది. ఉన్నత చదువులు చదువుతన్న విద్యార్థులు కూడా ఈ మాదకద్రవ్యాల మత్తులో ఎలా వ్యవహరిస్తున్నారో రోడ్ల మీదనే ఘర్షణలు పడుతున్న సంఘటనలు అద్దంపడుతున్నాయి. పండుగల సందర్భంగా కొందరు పబ్ యజమానులు ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక కార్యక్రమాలు ప్రదర్శిస్తున్న నృత్యాలు, వెకిలి చేష్టలు విషసంస్కృతికి పరాకాష్ఠగా భావించవచ్చు. ఈ విష సంస్కృతి నగరాల్లోనే కాదు పట్టణాలు దాటి క్రమేపీ జిల్లాలకు మండలాలకు చివరకు గ్రామాలకు కూడా విస్తరిస్తున్నది. గ్రామీణ జనజీవన స్రవంతిలో భాసిల్లుతున్న మన సంస్కృతి సంప్రదాయాలు ఈ నాగరికత వెల్లువలో కొట్టుకుపోతున్నాయి. వాటి స్థానంలో డిస్కో, కేబరే, క్లబ్‌లు రికార్డు డ్యాన్స్‌లు ప్రత్యక్షమవుతున్నాయి. ఇందులో మాదకద్రవ్యాలు చోటు చేసుకుంటుండడంతో యువత బలైపోతున్నది. ఈ నేరాలు పెరగడానికి ఈ విష సంస్కృతి కూడా ఒక కారణమని అధికార వర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి. దీనిని రూపుమాపేందుకు ప్రభుత్వంతో పాటు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, మేధావులు నడుం కట్టాల్సిన తరుణమిది.



నొప్పించేమాటలు, అసూయ, దురాశ, కోపం వంటి దుర్లక్షణాలు మానండి. అదే న్యాయ సంగతమైన మార్గం అవుతుంది.

తిరుక్కురళ్



దేశానికి గాని, సమాజానికిగాని సంఖ్యాబలం ఒక్కటే చాలదు. వారు ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుంది.

అంబేద్కర్

# ప్రజావాక్కు



## ప్రభుత్వానికి అండగా ఉండాలి

**కాశ్మీర్‌లోని** పహల్గామ్‌లో ఉగ్రవాద ముస్లిం ముష్కరులు కావించిన మారణకాండ భారత్ దేశంతో బాటు అమెరికా మొదలైన దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో భారతదేశానికి అండగా నిలవగలమని హామీలిచ్చాయి. ప్రతీఉగ్రవాది జన్మలో చవిచూడని, ఊహించని రీతిలో బుద్ధిచెప్పగలమని ప్రధాని మోడి గారు బాధతో కోపంతో కఠినంగా మాట్లాడారు. పుల్వామా దాడి దరిమిలా చేసిన సర్జికల్ స్ట్రైక్ పాకిస్థాన్‌కు సరిపోయినట్టు లేదు. తమ దేశం మీద భారత్ ఎక్కడ దాడి చేస్తుందనే భయంతో పాక్ వణికిపోతోంది. ఉన్నత అధికారులతో మంతనాలు జరుపుతున్నది. పహల్గామ్ మారణకాండతో తమకు సంబంధం లేదని బుకాయిస్తున్నది. లష్కర్ ఇ తొయిబా జన్మస్థానం పాకిస్థాన్ కాదా? టెర్రరిస్టులనందరిని తుదముట్టించాలనే భారత ప్రభుత్వంతీసుకున్న నిర్ణయం ఆహ్వానించదగినదే. ప్రతిపక్ష పార్టీలన్ని ప్రభుత్వానికి సహకరించాలి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## సీనియర్లకు ఎక్కువ వేతనాలుండాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రంలో విద్యా శాఖకు సంబంధించి మే జూన్ నెలల్లో స్కూల్స్ ప్రారంభమయ్యే నాటికి టీచర్లకు ప్రమోషన్లుఇవ్వడానికి,ట్రాన్స్ఫర్లు చెయ్యడానికి ప్రభుత్వం సమాయత్తమవుతుంది. ఈనేపథ్యంలో ఎవరు ప్రాతినిధ్యం వారు చేస్తూఉన్నారు. ప్రమోషన్లు ఇప్పుడు ప్రాతిపదిక సీనియారిటీ అవ్వాలి కానీ గత కొన్ని దశాబ్దాలుగా అలా జరగడంలేదు. సీనియర్లకు ఎక్కువ వేతనం జూనియర్లకు తక్కువ వేతనం ఉండాలి. ఇలా జరగడానికి కారణాలు ప్రస్తుత ప్రభుత్వాధినేతలు, విద్యాశాఖ అధికారులు పరిశీలించి తగు న్యాయం చేయాలి.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## ఉద్యోగుల రిటైర్మెంట్ పెన్షన్

**తెలంగాణ** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. 20 సంవత్సరాలకు పైగా సర్వీసు పూర్తి చేసిన వారికి పూర్తి పెన్షన్ అనగా జీవితంలో సగంగతంలో వచ్చేది. 10సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన వారికి కూడా సగం పెన్షన్ వచ్చే విధంగా సర్వీసులు లెక్కచేసి ప్రభుత్వ రిటైర్మెంట్ పెన్షన్ ఉద్యోగులకు ఇవ్వాలి. పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్

## మిగులు టీచర్లను స్కూళ్లకే కేటాయించాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రంలో పాఠశాల విద్యాశాఖ కొత్తగా క్లస్టర్ అకడమిక్ టీచర్లవిధానం ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. బదలీల అనంతరం మిగులుగా ఉన్న స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలను క్లస్టర్‌అకడమిక్ టీచర్లుగా గుర్తించి,వారిని కస్టర్లకు కేటాయించి, ఆ క్లస్టర్ పరిధిలోని పాఠశాలల్లో రెగ్యులర్ టీచర్లు సెలవు పెడితే వీరి సేవలను వినియోగించుకోనున్నట్లు తెలుపుతోంది. రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలల్లో ఏకోపాధ్యాయ పాఠశాలలు అధికంగా ఉన్నాయి. తెలంగాణాలో ప్రాథమిక పాఠశాలలో 11 మంది విద్యార్థులకు ఇద్దరు టీచర్లను కేటాయిస్తుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోమాత్రం ప్రాథమిక పాఠశాలలో బేసిక్ ప్రైమరీల్లో 20 వరకు ఒక టీచర్, ఫౌండేషన్ స్కూళ్లలో 30 వరకు ఒక టీచర్ మాత్రమే కేటాయిస్తున్నారు. మిగిలిన ఎస్జీటీ టీచర్లను బేసిక్ ప్రైమరీల్లో, ఫౌండేషన్ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా రెండో టీచరుగా కేటాయించాలి. అప్పుడే విద్యార్థులకు మెరుగైన విద్య సాధ్యమవుతుంది.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

## కల్తీని నిరోధించలేమా?

**కేవలం** తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా అన్ని రాష్ట్రాల్లో ఆహార పదార్థాల కల్తీ విపరీతంగా పెరిగిపోతూ వున్నది. ముఖ్యంగా హోటల్స్, బేకరీలు,ఫ్రై సెంటర్ల్స్‌లో ఎక్కువగా కల్తీ పదార్థాలు విక్రయిస్తు వున్నారు. ఆహార పదార్థాలల్లో రుచి కోసం రంగులు కలపడం,మసాలాలు అధికంగా వాడటం వల్ల అవి తిన్న వారికి జీర్ణావస్థలో మార్పులువచ్చి జీర్ణాశయం దెబ్బ తినడం, అల్సర్ల్, కాలేయ వ్యాధులు సంభవించి మృత్యువాతపడుతూ వున్నారు. సంబంధిత ఫూడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు లేకపోవడం వల్ల వారు ఇష్టానుసారం పదార్థాలు తయారు చేసి విక్రయిస్తు వున్నారు. కల్తీ ఆహార పదార్థాల సెంటర్‌ల మీద దాడులు చేసివానిని సీజ్ చేయాలి.

- కె. నాగరాజు, నల్గొండ

## మొక్కలకు పెంచాలి

**మానవాళి** ప్రతీ రోజూ కాలుష్యంతో పోరాడుతూ, వాతావరణ మార్పుల ప్రభావాన్ని అనుభవిస్తూ, మొక్కల అవసరం తెలిసి కూడా వాటిని విచక్షణా రహితంగా కొట్టేస్తున్నారు. రోడ్లు వేస్తున్నారని, కాలువలు కడుతున్నారని, ఇతరత్రా అభివృద్ధి పనుల పేరిట వృక్షాలను నరికివేస్తున్నారు. వాటి స్థానంలో మరో చోటనైనా కొత్తమొక్కలు నాటడంలేదు. మనకు, భవిష్యత్తు తరాలకు మొక్కల అవసరం ఉందన్న సంగతి గ్రహించాలి.

-డి. వెంకటరెడ్డి, బెంగుళూరు

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# పహల్గాం ఘటన ఓ హెచ్చరిక!

*స్వాతంత్య్రం వచ్చిన కొత్తల్లో మతపరంగాకాశ్మీర్ ప్రజలను తమవైపు తిప్పుకోవాలని పాకిస్థాన్ ప్రయత్నించిన మాట నిజం. అందులో భాగంగానే కాశ్మీర్ పండితుల మీదదాడులు ముమ్మరం చేసి మిలిటెంట్లు వారిని కాందిశీకులుగా కొన్నేళ్ల మార్చగలిగారు. తర్వాత కాశ్మీరు వాసులు ఆర్థికాభివృద్ధితో పాటు స్థిరత్వాన్ని పొందటంతో పాక్ ఉగ్రవాదం మతవాదం మిలిటెంట్లను, ఉగ్రవాదులను భారతదేశంలోకి పంపటం, నిఘా వ్యవస్థల తోడ్పాటుతో మిలటరీ చర్యలతో కొంతవరకు సద్దుమణిగా యి. పాకిస్థాన్ ఆర్థికంగా, రాజకీయ అస్థిరత్వంతో బలహీన పడటంతో దేశప్రజలు ఆ పాలకుల మీద నమ్మకాన్ని కోల్పో తున్నారు. ప్రక్కనున్న భారతదేశ ప్రగతిని బాహాటంగానే మెచ్చుకునే పరిస్థితి ఏర్పడటంతో గత్యంతరంలేక పహల్గాం లాంటి సంఘటనలను ఉగ్రవాదుల ద్వారా సృష్టిస్తున్నారు. ఇక ఈ ఎత్తుగడలకు కాలం చెల్లిందని పాక్ ప్రవర్తన మార్చుకోక తప్పదని త్వరలోనే తెలిసివస్తుంది. భారత ప్రభుత్వం ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకుంటూ ఎప్పుడూ అప్రమత్తంగానే ఉండాలి.*



రావులపాటి సీతారాంరావు

శ్రీనగర్‌లోని అన్ని పక్షాలనూ, ప్రజలనూ దగ్గరకు తీసుకొని కేంద్ర ప్రభుత్వం టెర్రరిస్టులను ఆ ప్రాంతాలలో ఏకాకులను చేస్తేనే ఆశించిన ఫలితాలు రాబట్టవచ్చు! ఈ మధ్యకాలంలో ఎవరు ఏమి రాజకీయంగా మాట్లాడినా జమ్మూకాశ్మీర్‌లలోని ప్రజలు వారి భవిష్యత్తు భారతదేశంతోనే ముడిపడి ఉందన్న నమ్మకాన్ని క్రమేపీ దృఢపర్చుకుంటున్నారు. నిన్నగాక మొన్న వెలువడిన సివిల్ సర్వీసు పరీక్షలలో ఎన్నడూ లేనివిధంగా ఈ ప్రాంతాలలోని అభ్యర్థులు ఉత్తీర్ణమవటం, యువత వారి భవిష్యత్తు కోసం భారత్‌వైపే మొగ్గుచూపుతున్నదని తేటతెల్లమవుతున్నది. మారణకాండ జరిగిన పహల్గాంలో ఒక ముస్లిం యువకుడు పర్యాటకులను కాపాడటం కోసం ప్రాణాలు ధారపోయటం ఎవరూ మర్చిపోలేరు. ఉగ్ర క్యాంపులను పూర్తిగా తుడిచిపెట్టాలి. కేంద్రం ఏచర్య తీసుకున్నా మద్దతు ఇస్తాం. ఉగ్రవాదంపై కలిసికట్టుగా పోరాడుదాం అని అఖిల పక్ష సమావేశం ప్రకటించడం దేశంలో ఎలాంటి విభేదాలూ, పొరపొచ్చాలు పాక్‌పై పోరాటం చేయడంలో లేవని ప్రపంచానికి చాటి చెప్పినట్లయింది. అంతమొందించేందుకు ఎంతవరకైనా పోతాం, ఆ ఉగ్రవాదులు భూమిమీద ఎక్కడదాక్కున్నా పట్టుకుంటాం అని ప్రధాన మంత్రి చెప్పడం, ప్రజావాణిని వినిపించినట్లయింది. సిమ్లా ఒప్పందం నిలిపివేతతోపాటు మరికొన్ని చర్యలు వాఘా బార్డర్ మూసివేత, వాణిజ్యం నిలిపివేత, వీసాల రద్దు, సింధూజలాల ఒప్పందం రద్దులాంటి చర్యలు నైతిక స్థైర్యాన్ని పెంచటంతోపాటు, ప్రభుత్వం రాజీలేని పోరాటం పాక్‌తో చేయబోతున్నదని స్పష్టపర్చినట్లయింది. నిఘా వైఫల్యంపై విచారణ జరిపే విషయంలో అనవసరపు ప్రచారాలూ, ఆర్భాటాలూ, పనికిరావు. ఇలాంటి 'ఇంటెలిజెన్స్' చర్యలు గుట్టుచప్పుడుకాకుండా చేస్తేనే అసలు రహస్యాలు బయటకువస్తాయి. అయితే పర్యాటకులకు భద్రత విషయంలో అన్నికట్టుదిట్టమైన చర్యలు ప్రతి పర్యాటకుడికి ధైర్యం కలిగించే రీతిలో కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటేనే పర్యాటకం అభివృద్ధి చెందుతుంది. ఈ విషయంలో ఆర్థిక కట్టుబాట్లు, సత్వరం తొలగించి అన్ని విధాలా కాశ్మీర్‌లో నార్మలసీ వచ్చిందనే అభిప్రాయం కలిగిస్తేనే కాశ్మీర్ ఆర్థికంగా కూడా కోలుకోగలదు. ఎటుచూసినా, పారామిలటరీ లోకల్ పోలీసులతోపాటు సైనిక దళాలు కనిపించే విధంగా భద్రతా చర్యలు తీసుకుంటేనే పర్యాటకులకే కాదు, అక్కడి సామాన్యులకు కూడా ధైర్యం కలుగుతుంది. పర్యాటకుల మతాన్ని బయటపెట్టి పహల్గాంలో జరిపిన దారుణమారణకాండ విద్వేషాలను భారతదేశంలో రెచ్చగొట్టటానికే! ఆ కుయుక్తుల వలలో పడకూడదు, సమైక్యత నినాదంతో భిన్నత్వంలో ఏకత్వం కలిగివున్న దేశంగా అన్ని విధాలా ప్రవర్తించటమేకాకుండా ఆచరణలో కూడా ఆ పరిణామాన్ని అన్నివిధాలా చూపించగలుగుతే ఉగ్రవాదులను, సైనిక దళాల అవసరం లేకుండానే సామాన్య ప్రజానీకం కూడా జల్లెడ పట్టినట్లు వారిని ఏరిపారివేసే సమర్థత సంపాదించుకోగలదు. ఆరోజు కోసం దేశ ప్రజలతోపాటు ప్రభుత్వాలు శక్తివంచన లేకుండా ప్రయత్నించక తప్పదు.



పాక్ ఆర్మీ చీఫ్ అనవసరపు ప్రేలాపనలకు జీవితాంతం క్రుంగిపోక తప్పని పరిస్థితి కల్పిస్తే పాక్ ఆర్మీ చవకబారు ఎత్తుగడలకు మంగళం పాడినట్లవుతుంది. టూరిజం మీద ఆధారపడిన కాశ్మీర్ ప్రజలను పాల్‌గాం సంఘటన దెబ్బతీసింది. జీవనాధారాన్ని ఈ విధమైన ఉగ్రవాదుల దుశ్చర్యలతో కోల్పోవటం కాశ్మీరు వాసులు సహించలేరు. అన్నం ఉంటేనే మతం మదిలో మెదులుతుంది. కడుపు మీద కొట్టి సహకారం తీసుకోవాలనే పాక్ ప్రభుత్వ దుర్బుద్ధికి పేదల మతం, ప్రజలమతం 'ఆకలి' అనేది నిర్దుష్టంగా కాశ్మీర్ ప్రజలే తెల్పగలరు. ఆకలి ఒక్కటే కాదు, సుపరిపాలనతోబాటు దేశభక్తి, అనుబంధం, ఏ దేశవాసులకైనా ముఖ్యం అనేది చెప్పకనే చెప్పగలరు. ఇవన్నీ మృగ్యమవుతున్న పాక్ వైపు కాశ్మీరు వారు కన్నెత్తి చూసే ప్రసక్తే లేదని ఇప్పటికైనా దేశవిభజన జరిగి ఇన్నేళ్ల తర్వాతైనా పాకిస్థాన్ గుర్తించి బుద్ధిని మార్చుకొని బుద్ధిగా ఉంటేనే ఆ దేశానికి మేలు జరుగుతుంది. ఇప్పటికే ఆ దేశంలో ఇమడలేక బంగ్లాదేశ్ బయటకు వచ్చింది. బెలూచిస్థాన్ కూడా రేపోమాపో స్వతంత్ర దేశంగా మారిపోయినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. అరబ్బు దేశాలు, ముస్లిం దేశాలు ఒక్కొక్కటి పాకిస్థాన్ కుటిలనీతిని, చైనాతో ఆర్థిక సహాయం కోసం ఆమాటకొస్తే అన్ని దేశాలతోటి కేవలం లాభాపేక్షతోనే మతాన్ని అడ్డుపెట్టుకుని స్నేహం చేస్తుందని, ఇప్పటికే బహిర్గతం అవటంతో పాక్‌కు దూరంగా దేశాలు జరుగుతున్నాయి. దేశంగా ఏకాకి దశను పొందే రోజు త్వరలో పాకిస్థాన్ కు వచ్చినా ఎవరూ సానుభూతి కూడా చూపని పరిస్థితిని ఆ దేశమే కల్పిచుకుంటున్నది. ఎవరు మాత్రం ఏం చేయగలరు? అమెరికా వైస్ ప్రసిడెంట్ మనదేశ పర్యటనలో ఉన్న ప్పుడు ఈ ఘటనకు తలపడటానికి కారణం జమ్మూకాశ్మీర్ కు స్పెషల్ స్టేటస్ లేకపోయినా, నార్మలసీ ఆర్థికాభివృద్ధి కాశ్మీరు సాధించింది అన్న నిజాన్ని అదేం లేదని ప్రపంచానికి చాటి చెప్పడానికి వేసిన ఎత్తుగడగా ఇతర దేశాలు గ్రహించగల్గాయి. అందుకే అన్ని దేశాలు భారతదేశానికి జరిగిన సంఘటనకు విభ్రాంతి ప్రకటించడంతోపాటు సానుభూతిని కూడా మరుక్షణమే తెల్పాయి. ఇది గమనించిన పాకిస్థాన్ సరిహద్దులలో క్షిపణుల ప్రయోగంతోపాటు లైన్‌ఆఫ్ కంట్రోల్ (ఎల్.ఓ.సి) దగ్గర చొరబాట్లు చేసే అలజడిని ప్రయత్నాలను కూడా భారతసైన్యం పారామిలటరీ దళాలు త్రిప్పి కొట్టడంతో దిక్కుతోచని స్థితిలో యుద్ధ వాతావరణాన్ని సృష్టించడానికి ఎత్తుగడలు వేస్తున్నది. అయితే భారతదేశ పౌరులు, కాశ్మీర్‌వాసులతో సహా ఉగ్రవాదాన్ని ఎదుర్కోటానికి సిద్ధంగా ఉన్నారు. 1990 నుంచి ఏదోరకమైన అలజడిని సరిహద్దు ప్రాంతాలతో పాక్‌తోబాటు మిలిటెంట్లు సృష్టిస్తున్నప్పటికి మన సైన్యం, తెలిగ్గానే త్రిప్పికొట్టున్నది. స్వాతంత్య్రం వచ్చిన కొత్తల్లో మతపరంగా కాశ్మీర్ ప్రజలను తమవైపు తిప్పుకోవాలని పాకిస్థాన్ ప్రయత్నించిన మాట నిజం. అందులో భాగంగానే కాశ్మీర్ పండితుల మీదదాడులు ముమ్మరం చేసి మిలిటెంట్లు వారిని కాందిశీకులుగా కొన్నేళ్ల మార్చగలిగారు. తర్వాత కాశ్మీరు వాసులు ఆర్థికాభివృద్ధితో పాటు స్థిరత్వాన్ని పొందటంతో పాక్ ఉగ్రవాదం మతవాదం మిలిటెంట్లను, ఉగ్రవాదులను భారతదేశంలోకి పంపటం, నిఘా వ్యవస్థల తోడ్పాటుతో మిలటరీ చర్యలతో కొంతవరకు సద్దుమణిగాయి. పాకిస్థాన్ ఆర్థికంగా, రాజకీయ అస్థిరత్వంతో బలహీన పడటంతో దేశప్రజలు ఆ పాలకుల మీద నమ్మకాన్ని కోల్పోతున్నారు. ప్రక్కనున్న భారతదేశ ప్రగతిని బాహాటంగానే మెచ్చుకునే పరిస్థితి ఏర్పడటంతో గత్యంతరంలేక పహల్గాం లాంటి సంఘటనలను ఉగ్రవాదుల ద్వారా సృష్టిస్తున్నారు. ఇక ఈ ఎత్తుగడలకు కాలం చెల్లిందని పాక్ ప్రవర్తన మార్చుకోక తప్పదని త్వరలోనే తెలిసివస్తుంది. భారత ప్రభుత్వం ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకుంటూ ఎప్పుడూ అప్రమత్తంగానే ఉండాలి.

# పటిష్ఠ ప్రజారోగ్య వ్యవస్థ అవశ్యం

సంపతి రమేష్ మహారాజ్

ఒక దేశాభివృద్ధికి పటిష్టమైన విద్య, వైద్య రంగాలు మూలస్తంభం లాంటివి. వాటిని విస్మరిస్తే దేశాల పురోగతి శూన్యం. మానవ వనరుల వృద్ధి కూడా జరగదు. నేటి ఆధునిక కాలంలో ఆధునిక వైద్య సేవలు అందుబాటులో వచ్చినప్పటికీ పేద, మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య భద్రత ప్రమాదంగా మారింది. దీనికి ప్రధాన కారణం ప్రజల్లో ఆరోగ్యం స్పృహ కొరవడడం, ప్రజల ఆర్థిక స్థితి దిగజారిపోవడం. కావున ఆరోగ్య సమస్యలకు కారణాలను తెలుసుకుంటూ సరైన చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తులో మానవాళి తీవ్ర ఆరోగ్య ముప్పును ఎదుర్కునే అవకాశం ఉంది. ఆరోగ్య సమస్యలకు తొలి దశలోనే చర్యలు చేపట్టడం వల్ల మంచి ఫలితాలు వస్తాయి. పుట్టిన బిడ్డ నుంచి చనిపోయే వృద్ధుని వరకు వయసుతో నిమిత్తం లేకుండా అనేక వ్యాధులు చుట్టూ ముడుతున్నాయి. ముఖ్యంగా జీవనశైలి లేదా అసంక్రమిత వ్యాధులైన క్యాన్సర్, మధుమేహం, గుండెపోటు, రక్తపోటు కిడ్నీ సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయి. క్షయ, న్యూమోనియా, కలరా, టైఫాయిడ్, హైపటైటిస్, డెంగ్యూ, మలేరియా అమీబియాసిస్ లాంటి సంక్రామిత వ్యాధులు తీవ్రంగా వ్యాపిస్తున్నాయి. ఈ వ్యాధులు అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. మహమ్మారి కాలంలో కాలుష్యంతో క్యాన్సర్, ఆస్తమా, గుండె జబ్బుల తీవ్రత పెరిగిందని పలు అధ్యయనాల్లో తేలింది. జనాభా పెరుగుదల, పరిశ్రమలు వాహనాల కాలుష్యం రకరకాల రోగాలకు కారణం అవుతున్నాయి. మరోవైపు పోషకాహార లోపంఅనేది నేడు అత్యంత ప్రమాదకరంగా మారింది. స్త్రీలు, చిన్న పిల్లలు వీటి బారినపడి అనేక రోగాలకు గురికావడం జరుగుతుంది. ప్రస్తుతం ఆహార పదార్థాల కలుషితం సైతంప్రధాన సమస్యగా మారింది. పారిశుద్ధ్య వ్యవస్థలో భాగమైన స్వచ్ఛమైన తాగునీరు, మురుగునీటి వ్యవస్థ సరిగా అందకపోవడం వలన అనేక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. దీనికితోడు బిజీ జీవితంలో మానవుడు రోజురోజుకు శారీరక శ్రమకు దూరం కావడం వలన అనేక జీవనశైలి వ్యాధుల బారినపడుతున్నారని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఇప్పటికే కరోనా వంటి వ్యాధితో విశ్వమానవళి అల్లకల్లోలమైనది. సరైన వైద్యం అందక లక్షలాది ప్రాణాలు గాలిలో కలిశాయి. మానవ ఆరోగ్యంపై మరింత స్పృహని పెంచింది. అంతేకాకుండా వైద్య రంగంలో, మనుషుల జీవనశైలిలో పెను మార్పులు వచ్చాయి. అయినప్పటికీ ప్రతిఏటా అంతుచిక్కని వ్యాధులతో ప్రజలు అసువులు బాస్తున్నారు. కావున ప్రతిదేశం ఆరోగ్య సంక్షోభాన్ని నివారించడానికి సరైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలి. ముఖ్యంగా అధిక జనాభా గల భారత్ వంటి దేశంలో ఆరోగ్య స్పృహ మరింత పెరగాలి. దేశంలో ఎక్కడైనా ప్రతి పౌరుడికి నాణ్యతతో కూడిన ఉచిత వైద్య సేవలను పొందే విధంగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. గ్రామ ఆరోగ్యం, పారిశుద్ధ కమిటీలు క్రియాశీలకంగా పని చేసే విధంగా చూడాలి. ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయాలి. ప్రాథమిక జిల్లా ఆరోగ్య కేంద్రాల్లో సరిపడ సిబ్బందిని , వైద్యులను నియమించాలి. తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన పల్లె ,బస్తి దావాఖానాలలో మౌలిక సదుపాయాలు పెంచాలి. హాస్పిటల్‌లో అన్ని రకాల మందులను ఉచితంగా అందించాలి. శిశు సంరక్షణ గర్భిణి సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించవలెను. వృద్ధాప్య సమస్యలకు ఉచితపరీక్షలు చేసి మందులివ్వాలి. క్యాన్సర్ వ్యాధులను గుర్తించేందుకు విరివిరిగా ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలి. జనరిక్ మందులను అందుబాటులోకితేవాలి. కార్పొరేట్ ఆసుపత్రుల నియంత్రణ, రోగుల హక్కుల రక్షణపై చర్యలు తీసుకోవాలి. వైద్యం అనేది ఒకవ్యాపారం కాకుండా సామాజిక బాధ్యత అనే స్పృహ ప్రతిడాక్టర్ కలిగి ఉండాలి. చిన్నపిల్లలు, మహిళల్లో ఎదురవుతున్న రక్తహీనత పౌష్టికాహార సమస్యను పరిష్కరించడానికి పోషణ్ అభియాన్ కార్య క్రమాన్నిపటిష్టంగా అమలుపరచాలి. అందరికీ ఉచితవైద్యాన్ని అందించే ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని లక్ష్యసిద్ధితో ముందుకు తీసుకెళ్లాలి.

# లారీ డ్రైవర్ల కష్టాలు తీరేదెన్నడు?

డి జె మోహన రావు

వ్యవసాయ రంగం తరువాత మన దేశంలో అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తున్నది రవాణా రంగమే. దేశాభివృద్ధికి ఈ రంగం వెన్నెముకలాంటిది. భారతీయట్రక్కింగ్ పరిశ్రమ మన ఆర్థిక వ్యవస్థకు ఒక బలమైన ఆధారం. ఇది మన జీడీపీలో ఆరు శాతానికి పైగా తోడ్పడుతూ లక్షలాది మందికి జీవనాధారంగా నిలుస్తోంది. ఈ కీలకమైన రంగంలో ట్రక్కు డ్రైవర్లు ఒక ముఖ్యమైన శక్తి వనరులు. మన దేశంలో సుమారు 80 లక్షల మందికి పైగా ట్రక్కు డ్రైవర్లు ఉన్నారని అంచనా. వారి సౌకర్యాలను మెరుగుపరచడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టిసారించడం నిజంగా అభినందించదగిన విషయం. 2025 నుండి కొత్తగా తయారయ్యే ఎన్2, ఎన్3 వర్గాల ట్రక్కుల డ్రైవర్ క్యాబిన్‌లో ఎయిర్ కండిషనింగ్ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం ఇదివరకే ఆదేశాలు జారీ చేసింది. వేడి వాతావరణంలో డ్రైవర్ల అలసటను తగ్గించి వారి పని సామర్థ్యాన్ని పెంచాలనే సదుద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. 2022 నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం మన దేశం తన దేశీయ సరుకు రవాణాలో 70శాతం రోడ్డు మార్గం ద్వారానే నిర్వహిస్తోంది. భారతీయ రహదారులపై తిరిగే ట్రక్కుల సంఖ్య 2022లో 40లక్షలుండగా 2050 నాటికి అది 1కోటి 70 లక్షలకు చేరుకుంటుందని నివేదికలు అంచనా వేస్తున్నాయి. రహదారి వాహనాల్లో ట్రక్కులు కేవలం 2శాతం మాత్రమే ఉన్నప్పటికీ మనదేశంలోని 28లక్షల ట్రక్కులు కలిసి సంవత్సరానికి 10 వేల కోట్ల కిలోమీటర్లకు పైగా ప్రయాణిస్తూ 460 కోట్ల టన్నుల సరుకును రవాణా చేస్తున్నాయి. ప్రస్తుతం వార్షిక రవాణా డిమాండ్ 2.2 ట్రిలియన్ టన్నుకిలో మీటర్లుగా ఉంది. ఇది 2050 నాటికి నాలుగు రెట్లు పెరిగి 9.6 ట్రిలియన్ టన్నుకిలోమీటర్లకు చేరుకుంటుందని అంచనా. రవాణా డిమాండ్ అనేది జనాభా, భూ వినియోగం, ఆర్థిక ప్రభావాలతో సహా వివిధ బాహ్య కారకాల కలయికతో ఏర్పడే ప్రయాణ అవసరాన్ని సూచిస్తుంది. రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వశాఖ, నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో విడుదల చేసిన గణాంకాల ప్రకారం, రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలలో ట్రక్కులు కూడా ఒకటి. భారతదేశంలోని "రోడ్డు ప్రమాదాలు 2022 వార్షిక నివేదికలోని గణాంకాలను చూస్తే, 2022లోమొత్తం రోడ్డు ప్రమాదాలలో 32.9 శాతం (1,51,997), మొత్తం మరణాలలో 35.7 శాతం (55,571) జాతీయ రహదారులపైనే సంభవించాయి. కొంతమంది డ్రైవర్లు మద్యం లేదా వాహనాల అధిక బరువు వంటి అంశాలు ఈ ప్రమాదాలకు ముఖ్య కారణాలుగా ఉన్నాయి. జాతీయ రహదారులపై ట్రక్కు డ్రైవర్లు అనేక కష్టమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలను పరిష్కరించి వారికి మంచి డ్రైవింగ్ అనుభవాన్ని, వారి జీవనోపాధిపై భరోసా ఇవ్వడం చాలా ముఖ్యం. ఈ డ్రైవర్లు తరచుగా సరైన ఆహారం, నిద్ర, విశ్రాంతి లేక చాలా దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు. చాలా మందికి వారి ట్రక్కే ప్రయాణంలో తాత్కాలిక ఇల్లు. ఈ రంగం ఎదుగుతున్నప్పటికీ, పరిష్కారానికి ప్రత్యేక విధానం అవసరమయ్యే అనేక సంక్లిష్టమైన సమస్యలతో పోరాడుతోంది. జాతీయ రహదారులపై ప్రయాణించే ట్రక్కు డ్రైవర్లు తరచుగా తక్కువ సమయంలో సుదూర ప్రాంతాలకు సరుకు చేర్చాలనే ఒత్తిడికి గురవుతారు. దీనివల్ల వారు రోజుకు ఎక్కువ గంటలు డ్రైవింగ్ చేయాల్సి వస్తుంది. ఫలితంగా వాహనాల వేగం పెరుగుతుంది. పరిశోధనల ప్రకారం చాలామంది డ్రైవర్లు రోజుకు 14గంటల వరకు వాహనాలు నడుపుతున్నారు. ఇది ప్రమాదాల తీవ్రతను గణనీయంగా పెంచుతుంది. వారి నిరంతరాయమైన పని కారణంగా దాదాపు 50శాతం ట్రక్కు డ్రైవర్లు డ్రైవింగ్ సంబంధిత ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఎక్కువసేపు కూర్చోవడం తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. సమయం లేకపోవడం లేదా వారికి అలవాటైన భోజనం అందుబాటులో లేకపోవడం వల్ల 70శాతం కంటే ఎక్కువ మంది డ్రైవర్లు పోషకమైన ఆహారం తీసుకోలేకపోతున్నారు. ఇది ఊబకాయం, ఎముకలు, కండరాల సంబంధిత రుగ్మతలు, అధిక రక్తపోటు, నిద్రలేమి, అధిక ఒత్తిడి స్థాయిలు, డీహైడ్రేషన్ వంటి అనేక ఆరోగ్య సమస్యలకు వారిని గురిచేస్తుంది. చాలా మంది స్థానిక భాష తెలియకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రయాణంలో అనారోగ్యానికి గురైతే, ఆర్థిక ఇబ్బందుల కారణంగా సరైన వైద్య సంరక్షణ పొందలేకపోతున్నారు. వాహనాలు మొరాయించినా లేదా ప్రమాదాలకు గురైనా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. అంతేకాకుండా కొన్ని మార్గాల్లో దోపిడీలు సర్వసాధారణం. సరుకు దొంగతనాలు తరచుగా జరుగుతున్నాయి. దురదృష్టవశాత్తు ఈ నేరాలను ప్రతిఘటించే డ్రైవర్లు హత్యకు గురయ్యే ప్రమాదం కూడా ఉంది. స్థానిక సమాజాల నుండి మద్దతు తరచుగా ఉండదు. ఇంటి నుండి ఎక్కువ కాలం దూరంగా ఉండటం అనేక మంది డ్రైవర్లలో మానసిక వేదనకు దారితీస్తుంది. యువత ఈ వృత్తిని స్థిరమైన కెరీర్‌మార్గంగా ఎంచుకోవడానికి వెనుకడుగు వేయడానికి ఇది ఒక కారణం. మన దేశంలో ట్రక్కు డ్రైవర్ సగటు వార్షిక జీతం సుమారు 3,14,600లేదా నెలకు 17,040,ఇది జాతీయ సగటు జీతం 72,900కంటే 19శాతం తక్కువ. ఈ రంగంలో అధికారికీకరణ ఇంకా అభివృద్ధి చెందుతున్న దశలోనే ఉండటంవల్ల ట్రక్కింగ్ వాంఛనీయ సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడానికి అర్హత కలిగిన డ్రైవర్లకొరత ఇటీవలి కాలంలో ఈరంగాన్ని వేధిస్తున్న ఒక నిరంతర సమస్య. మన దేశంలో డ్రైవర్‌టూట్రక్ నిష్పత్తి ఇప్పటికీ 1000 ట్రక్కులకు 750 కంటే తక్కువగా ఉంది. దీని ఫలితంగా కొన్నిసమయాల్లో 25శాతం నుండి30శాతం ట్రక్కులు డ్రైవర్లు లేక పోవడంవల్ల ఖాళీగాఉండిపోతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ట్రక్కు యజమానులను డ్రైవర్లకు నెలవారీ జీతంఇచ్చేలా ఒప్పించాలి. కనీస వేతన ప్రమాణాలను అమలుచేయాలి. రహదారులపై పెట్రోలింగ్‌ను పెంచడం ద్వారా డ్రైవర్లు తమ ప్రయాణాలలో ఎదుర్కొనే అనేక సమస్యలను పరిష్కరించాలి. డ్రైవర్లకోసం జాతీయ రహదారులపై ప్రత్యేక విశ్రాంతిస్థలాలను అభివృద్ధి చేయడం చాలా అవసరం. రాత్రిపూట బస చేయడానికి వసతి సౌకర్యాలు కల్పించాలి. ప్రతి 400 కిలోమీటర్లకు హైవేల వెంటవారి ప్రత్యేక అవసరాల కోసం ఆసుపత్రులను ఏర్పాటు చేయాలి. ప్రతి డ్రైవర్‌ను సమగ్ర ప్రమాదబీమా పరిధిలోకి తీసుకురావాలి. ఈ చర్యలన్నీ ఒకేసారి సాధ్యం కానప్పటికీ, డ్రైవర్లకు క్రమంగా సౌకర్యాలు కల్పిస్తే మనం నిస్సందేహంగా ఉన్నతమైన నాణ్యమైన సేవలను పొందగలం.





# మీపొలాలన్నీ ఖాళీచేయండి: పంజాబ్‌రైతులకు బిఎస్‌ఎఫ్ ఆదేశం

**అమృత్‌సర్, ఏప్రిల్ 27:** భారత్ పాకిస్థాన్ మధ్య భీకర యుద్ధం మరో రెండు రోజుల్లోనే ప్రారంభమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఇండియా పాక్ బోర్డ్ వెంబడి ఉన్న పంజాబ్ రైతుల పొలాలను వెంటనే కోసేయాలని బీఎస్ఎఫ్ ఆదేశాలు జారీచేసింది. 48 గంటల్లో పొలాలు ఖాళీ చేయాలని పంజాబ్ రైతులకు బీఎస్ఎఫ్ సూచనచేసింది. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ యుద్ధ సన్నాహాల్లో మునిగిపోయింది. త్రివిధ దళాలను రెడీ చేసింది. ఏ క్షణమైనా దాయాది దేశం పాకిస్థాన్ కు బుద్ధి చెప్పేందుకు రంగం సిద్ధం చేసుకుంటోంది. ఇందులో భాగంగా పంజాబ్ రైతులకు బీఎస్ఎఫ్ తాజాగా నోటీసులు జారీ చేసింది. ఇండోపాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో48 గంటల్లో జీరో లైన్ వెంబడి పొలాలను క్లియర్ చేయండి అని రైతులకు బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ సూచించింది. సరిహద్దు భద్రతా దళం జీరో లైన్ వెంబడి ఉన్న రైతులకు ఈ మేరకు నోటీసులు జారీ చేసింది. వేలాది మంది పంజాబ్ రైతులు జీరో లైన్ వెంబడి సరిహద్దు ప్రాంతాలకు సమీపంలో తమ పొలాలను కలిగి ఉన్నారు. వారు పండించిన పంటలు ఇప్పుడు చాలా వరకూ చేతికందాయి. దీంతో వెంటనే పంటను కోసి ఇళ్లకు తెచ్చుకోవాలని, లేదంటే, నిలువెత్తు పంటల్లో విద్రోహులు దాక్కుని దాడి చేసే ప్రమాదముందని సదరు రైతులకు ఇచ్చిన నోటీసుల్లో బీఎస్ఎఫ్ దళం వివరణ ఇచ్చింది. ఇండియా పాకిస్తాన్ మధ్య 530 కి.మీ పొడవైన అంతర్జాతీయ సరిహద్దు ఉంది. దీని వెంబడి దాదాపు 45,000 ఎకరాల భూమిని మన రైతులు సాగు చేస్తున్నారు. అమృత్‌సర్‌లోని రౌడా వాలా ఖుర్ద్‌లోని స్థానిక గురుద్వారా కూడా బిఎస్ఎఫ్ నోటీసుకు సంబంధించి ప్రకటన చేసింది. రౌడా వాలా ఖుర్ద్ మాత్రమే కాకుండా, తరన్‌తరణ్, ఫజిల్కా, ఫిరోజ్‌పూర్ జిల్లాల్లోని గ్రామాలలో ఉన్న గురుద్వారాలు కూడా ఇలాంటి ప్రకటనలు చేశాయి. గురుద్వారా రైతులు వీలైనంత త్వరగా పంటలు కోయాలని కోరుతున్నాయి. ఎందుకంటే యాక్సెస్ గేట్లు త్వరలో మూసివేయ బడతాయని ఆయా గురుద్వారాలు సరిహద్దు ప్రాంత రైతులను అప్రమత్తం చేస్తున్నాయి. పొలాల్లో ఏపుగా పెరిగిన పంటలు సరిహద్దులోకి చొరబడటానికి ప్రయత్నించే విద్రోహుల అడుగుజాడల్ని కనిపించకుండా చేస్తాయి. జీరో లైన్ వెంబడి ఉన్న ప్రాంతాలు క్లియర్ గా ఉంటే, కీలకమైన ప్రాంతాల వెంబడి నిఘా పెంచుకునేందుకు మన భద్రతా దళాలకు వీలు చిక్కుతుంది.

## పేదరికంనుంచి 17.10 కోట్లమందికి విముక్తి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పనలో భారత్ దూసుకెళ్తోంది. దశాబ్దకాలంగా దేశంలో పేదరికం గణనీయంగా తగ్గిపోయింది. గత పదేళ్లలో 17.10 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడినట్టు ప్రపంచ బ్యాంకు వెల్లడించింది. 2011-12లో దేశ జనాభాలో 16.2 శాతం ప్రజలు దుర్భర పేదరికం (రోజుకు 2.15 డాలర్ల కంటే తక్కువ ఆదాయం)లో మగ్గిపోయారని, 2022-23 నాటికి ఆ సంఖ్య 2.3 శాతానికి తగ్గినట్టు ఓ నివేదిక విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం దుర్భర పేదరికంతో బాధపడుతున్నవారు పదేళ్లలో గ్రామీణ ప్రాంతాల్లో 18.4 శాతం నుంచి 2.8 శాతానికి, పట్టణ ప్రాంతాల్లో 10.7 శాతం నుంచి 1.1 శాతానికి తగ్గారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య అంతరం 7.7 నుంచి 1.7 శాతానికి తగ్గింది. పేదలు క్రమేణా దిగువమధ్య ఆదాయ కేటగిరీలోకి మారుతున్నారు. అలాగే దిగువమధ్యఆదాయ కేటగిరిలో ఉన్నవారు మధ్య తరగతి ఆదాయ కేటగిరిలోకి వెళ్తున్నారు. ఇక గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం 69శాతం నుంచి 32.5 శాతానికి, పట్టణాల్లో 43.5 శాతం నుంచి 17.2 శాతానికి తగ్గింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అంతరం 25 నుంచి 15శాతానికి తగ్గింది. ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనలో భారత్ పురోగతి సాధిస్తోందని ప్రపంచ బ్యాంక్ నివేదిక పేర్కొంది. 2021-22నుంచి యువత కంటే వేగంగా ఉపాధి పెరుగుతోందని వెల్లడించింది. ముఖ్యంగా మహిళలు, గ్రామీణుల్లో స్వయం ఉపాధి పెరుగుతోందని తెలిపింది. 2024-25 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో పట్టణ నిరుద్యోగం 6.6 శాతానికి తగ్గిందని, 2017-18 నుంచి ఇదే అతి తక్కువ అని వెల్లడించింది. ఉపాధి కోసం గ్రామీణపురుషులు పెద్ద సంఖ్యలో పట్టణాల బాట పడుతున్నారని తెలిపింది. వ్యవసాయ రంగంలో గ్రామీణ మహిళల ఉపాధి మెరుగుపడినట్టు పేర్కొంది. దేశంలో మహిళల ఉపాధిరేటు 31 శాతానికి చేరినట్టు వెల్లడించింది.



## ఢిల్లీలో ఐదువేల మంది పాకిస్థానీలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** పహల్గాం దాడి ఘటన అనంతరం పాకిస్తాన్‌పై భారత్ కఠినంగా వ్యవహరిస్తూ వస్తున్నది. ఈ క్రమంలో పాకిస్తానీలను స్వదేశానికి పంపేందుకు ప్రయత్నాలు చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అనేక రాష్ట్రాల్లో ఆయా ప్రాంతాల్లో ఉంటున్న పాకిస్తానీ పౌరులను తిరిగి ఆ దేశానికి పంపే పనిలో పడ్డాయి. అయితే, దేశ రాజధాని ఢిల్లీ నగరంలో 5వేల మంది పాకిస్తానీలు పౌరులు ఉన్నట్లుగా గుర్తించారు. భారత నిఘా విభాగం ఈ మేరకు జాబితాను ఢిల్లీ పోలీసులకు అందించింది. ఢిల్లీలో నివాసం ఉంటున్న 5వేల మంది పాకిస్తానీ పౌరుల జాబితాను ఐబీ ఢిల్లీ పోలీసులకు అందించి.. స్వదేశానికి వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నది. విదేశీయుల ప్రాంతీయ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఈ జాబితాను ఢిల్లీ పోలీసుల ప్రత్యేక శాఖకు అందించింది. జాతీయ మీడియా నివేదిక ప్రకారం.. జాబితాలో దీర్ఘకాలిక వీసాలు కలిగి ఉన్న, మినహాయింపు పొందిన హిందూ పాకిస్తానీ జాతీయుల పేర్లు సైతం ఉన్నారు. ఈ జాబితా ధ్రువీకరణ కోసం సంబంధిత జిల్లా అధికారులకు అందించి.. వారంతా స్వదేశానికి తిప్పి పంపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మధ్య, ఈశాన్య జిల్లాల్లో పాకిస్తానీ జాతీయుల సంఖ్య ఎక్కువగా ఉన్నది. ఈ విషయంపై సమావేశం ఏర్పాటు చేశామని ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఢిల్లీ పోలీసులను ఆదేశించినట్లు ఓ సీనియర్ అధికారి పేర్కొన్నారు.

పరిస్థితిని సీనియర్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లుగా తెలిపారు. ఢిల్లీలో నివసిస్తున్న ఈ పాకిస్తానీ పౌరుల గురించి సమాచారాన్ని సేకరించి, వీలైనంత త్వరగా భారతదేశం విడిచి వెళ్లేలా ఢిల్లీ పోలీస్, ఇంటెలిజెన్స్ బ్యూరో ప్రత్యేక శాఖ అధికారులు అప్పగించారు. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు కాల్పులు జరిపి 26 మంది పర్యాటకుల ప్రాణాలు తీసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం సార్క్ వీసాలను రద్దు చేసింది. ఇప్పటికే వీసాలపై భారత్‌కు వచ్చిన వారంతా మే ఒకటో తేదీ వరకు దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశాలు జారీ చేసిన విషయం విదితమే.

## హోమ్‌ల్యాండ్‌సెక్రటరీ బ్యాగ్ చోరీచేసిన దుండగుడు

**వాషింగ్టన్,ఏప్రిల్ 27:** అమెరికాలో దేశ అంతర్గతభద్రతకు బాధ్యత వహించే డిపార్టుమెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్రటరీ క్రిస్టీ నియోమ్ ఖరీదైన బ్యాగ్‌ను ఒక దొంగ తస్కరించాడు.సుమారు వారంరోజులపాటు పోలీసులు జల్లెడపట్టి నిందితుడిని అరెస్టుచేసారు. ఈనెల 20న క్రిస్టినియోమ్ తన కుటుంబంతో కలిసి ఈస్టర్ పార్టీ కోసం శ్వేతసౌధానికి సమీపంలో ఉన్న ది ప్యాపిటల్ బర్గర్ రెస్టారెంట్‌కువెళ్లారు. అదే సమయంలో ఓ వ్యక్తి ముదురురంగు దుస్తులు బేస్‌బాల్‌క్యాప్ ముఖానికి సర్జికల్‌మాస్క్ పెట్టుకుని లోపలికి వచ్చాడు. ఒక్కసారి చుట్టూచూసి నియోమ్‌పక్క టేబుల్‌పై కూర్చుని బ్యాగ్‌ను అపహరించుకుపోయాడు. అది ఖరీదైన గూచి బ్రాండ్ బ్యాగ్. దాని ధర రూ.3.76 లక్షలు. అందులో



3వేల డాలర్ల నగదు అంటే 2.56 లక్షలు ఆమె పాస్ పోర్టు, డిహెచ్ఎస్ బ్యాడ్జ్ అపార్టుమెంట్ తాళం చెవులు రహస్యపత్రాలున్నాయి. దీనితో రంగంలోకి దిగిన పోలీసులు ఆ రెస్టారెంట్‌కు చెందిన సిసికెమేరా దృశ్యాలు తనిఖీచేసారు. ఒక వ్యక్తికదలికలు గుర్తించి అరెస్టుచేసారు. నియోమ్ మాట్లాడుతూ నాబ్యాగ్‌ను కాలిపక్కనే పెట్టుకున్నానని, ఓ వ్యక్తిపక్కనే కూర్చుని కాలితో దానిని కొన్ని అడుగుల దూరం లాగి దానిపై కోట్‌వేసి తీసుకుని వెళ్లిపోయాడు. ఇలాంటి ఘటనల్లో సామాన్యప్రజలేబాధితులుగా ఉంటారనే విషయం తెలుసని ఇపుడు నేరుగా తనలాంటి వ్యక్తులను కూడా టార్గెట్‌చేసారని అన్నారు. అరెస్టు అయిన దొంగ ఈస్ట్ కోస్ట్ గ్యాంగ్ సభ్యుడని విలువైన వస్తువులు చోరీచేయడంలో దిట్ట అని అన్నారు. నియోమ్‌కు రక్షణగా నిరంతరం సాధారణ దుస్తుల్లో సీక్రెట్ సర్వీస్ సిబ్బంది ఉంటారు. వారుకూడా దొంగతనం జరిగే సమయంలో అదే రెస్టారెంట్‌లో ఉన్నారు.



## ఇడి కార్యాలయంలో అగ్నిప్రమాదం

**ముంబయి, ఏప్రిల్ 27:** దక్షిణ ముంబైలో భారీ అగ్నిప్రమాదంజరిగింది. బాలార్డ్ ఎస్టేట్‌ప్రాంతంలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయం ఖైసర్ ఎ హిందు భవనంలో ఆదివారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం సంభవించింది. అయితే ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టంజరగలేదని అధికారులు తెలిపారు. ఈ భారీ అగ్నిప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది 12 ఫైరింజన్లతో మంటల్ని ఆర్పే ప్రయత్నచేసాయి. ఆదివారం తెల్లవారుజామున ఈడీ ఆఫీస్‌లో ప్రమాదంజరగడంపై ఉన్నతాధికారులు ఆరాతీస్తున్నారు. కారింభోయ్‌రోడ్డుపై ఉన్న గ్రాండ్ హోటల్ సమీపంలోని కైసర్ ఐ హింద్ అనేభవనంలో ఆదివారం ఉదయం 2.431 గంటలప్రాంతంలో మంటలు చెలరేగినట్లు ఫైర్‌బ్రిగేడ్‌కు సమాచారం అందింది. అగ్నిప్రమాదంపై సమాచారంఅందినవెంటనే ఫైర్‌బ్రిగేడ్ బృందాలు వెంటనే సంఘటన స్థలానికిచేరుకున్నాయి. మొదట మామూలుగా కనిపించినా ఉదయం 3.30 గంటల సమయంలో మంటలు తీవ్రంగా మారడంతో దాన్ని లెవెల్2 అగ్నిప్రమాదంగా గుర్తించారు. ఈ భవనంలోని నాలుగు ఐదు అంతస్తుల్లో అగ్నిప్రమాదంజరిగినట్లుమున్సిపల్ అధికారి ఒకరు తెలిపారు. ఘటన స్థలానికి 12 ఫైరింజన్లు, ఆరు జంబోవాటర్ ట్యాంకర్లు, ఒక ఏరియల్ వాటర్‌టవర్ టెండర్, ఒక బ్రీతింగ్ ఆపరాటస్‌వాన్, రెస్క్యూవాన్, క్విక్‌రెస్పాన్స్ వాహనం అలాగే అంబులెన్స్‌సైతం అందుబాటులో ఉంచారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాలేదని విచారణ సాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

## క్రిమియాను ఎప్పటికీ రష్యాలో భాగంగా గుర్తించం

### ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ

**కీవ్, ఏప్రిల్ 27:** రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య శాంతి ఒప్పందంలో భాగంగా, క్రిమియాపై రష్యా నియంత్రణను అమెరికా గుర్తించిందని.. ఇకపై క్రిమియా రష్యాతోనే ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల స్పష్టం చేశారు. తాజాగా ఈ విషయమై ఉక్రెయిన్ స్పందిస్తూ అమెరికా చేసిన శాంతి ప్రతిపా దనలో క్రిమియాపై రష్యా అధికారం ఉంటుందని పేర్కొనడం తమను షాక్‌కు గురిచేసిందని పేర్కొంది. క్రిమియాను తామెన్నటికీ రష్యాలో భాగంగా గుర్తించమని.. అమెరికా ప్రతిపాదనను అంగీకరించబోమని తేల్చిచెప్పింది. అమెరికా ప్రతిపాదనకు అసలు అర్థమే లేదని జెలెన్‌స్కీ పార్టీ శాసనసభ్యుడు ఒలెక్సాండర్ మెరెజ్కో అన్నారు. క్రిమియాను రష్యా చట్టవిరుద్ధంగా ఆక్రమించుకుందని దానిని ఆ దేశానికి పూర్తిగా ఇచ్చేయడం అసాధ్యమని పేర్కొన్నారు.

దీనికి తమ దేశ రాజ్యాంగంలో మార్పులు చేయాల్సి ఉంటుందని దేశవ్యాప్తంగా ప్రజల అంగీకారం తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. క్రిమియాను వదులుకోవడం అంటే తమ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి రాజకీయ ఆత్మహత్యతో సమానమని అన్నారు. దీని వల్ల ఆయన భవిష్యత్తులో ఎన్నో చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. అంతేకాకుండా దీనిని తమ దేశంలో రాజద్రోహంగా పరిగణిస్తారని ఉక్రెయిన్ ప్రభుత్వం ఎప్పటికీ అటువంటి చర్యలు తీసుకోదని అన్నారు. మరోవైపు ప్రపంచ దేశాలు ఉక్రెయిన్ ప్రభుత్వం రాజకీయంగా ఎటువంటి నిర్ణయాలు తీసుకున్నప్పటికీ తాము ఈ పోరాటాన్ని ఎన్నటికీ ఆపబోమని ఉక్రెయిన్ సైనిక అధికారులు పేర్కొన్నారు. ఈ యుద్ధం వల్ల ఎందరో సైనికులు ప్రాణాలు కోల్పోయారని.. వారి త్యాగాలకు ఫలితం కచ్చితంగా తమ దేశ ప్రజలకు దక్కాలని అన్నారు. దక్షిణ ఉక్రెయిన్‌లో నల్ల సముద్రం వెంబడి ఉన్న క్రిమియా వ్యూహాత్మక ప్రాంతం 2014లో రష్యా దానిని స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఇదే అంశంపై మాట్లాడిన ట్రంప్.. క్రిమియా రష్యాతోనే ఉంటుందని చెప్పారు. అయితే. ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులకు పాల్పడుతుండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన ఇది సరైన సమయం కాదన్నారు. వారానికి ఐదువేల మంది సైనికులు ప్రాణాలు కోల్పోతున్నారని, ఇప్పటికైనా శాంతి ఒప్పందం కుదుర్చుకోవాలని పుతిన్‌కు సూచించారు. శనివారం వాటికన్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో సమావేశమైన తర్వాత ట్రంప్ రష్యా అధ్యక్షుడిపై విరుచుకుపడ్డారు. పుతిన్‌కు యుద్ధం ఆపాలన్న ఉద్దేశం ఉన్నట్లు కనిపించడం లేదన్న విషయం తనకు అర్థమవుతోందని అన్నారు.





## పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో వరదలు

### ఒక్కసారిగా పోటెత్తిన జీలం నది

**ముజఫరాబాద్, ఏప్రిల్ 27:** దాయాదిదేశం పాకిస్థాన్‌కు భారత్ జీలం ఝలక్ ఇచ్చింది. మున్ముందు బిగ్‌సినిమా ఎలా ఉంటుందో తెలిసేవిధంగా ఒక ట్రైలర్ విడుదలచేసింది. పాకిస్థాన్ అధికారులకు ఎలాంటిస మాచారం ఇవ్వకుండా భారత్ హటాత్తుగా జీలం నదిలోకి నీటిని విడుదలచేసింది. దీనితో పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ర ఆజధాని ముజఫరాబాద్‌వద్ద ఒక్కసారిగా నదిలో నీటిమట్టంపెరిగి వరదలు పోటెత్తాయి నది పొంగి పొర్లుతుండటంతో హాతియన్ బాలావద్ద నీటి అత్యయిక పరిస్థితిని ప్రకటించారు.

హాతియన్‌బాలాప్రాంతం ముజఫరాబాద్ నగరానికి 40 కిలోమీటర్ల దూరంలో జీలం నది ఒడ్డున ఉంటుంది. నీటిమట్టం ప్రమాదకర స్థాయిలో ఉందని స్థానిక మసీదుల్లోని మైకులద్వారా ప్రజలకు హెచ్చరికలు జారీచేసారు. ఘరీ దుపట్టా, మజ్వాయ్ వంటి జీలం నది ఒడ్డున ఉన్నగ్రామాల్లో నివసించే ప్రజలు అకస్మాత్తుగా నీటిమట్టం పెరగడంతో భీతిల్లిపోయారు. భారత్ కాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లానుంచి పాక్ ఆక్రమిత కాశ్మీర్‌చకోతిప్రాంతం గుండా ప్రవహిస్తూ నీటిమట్టం ఒక్కసారిగాపెరిగింది. 20 నుంచి 30 అడుగులు ఎత్తున నీళ్లప్రవహిస్తున్నా యని, 1990వ దశకం దర్వాత ఈస్థాయిలో వరదరావడం ఇదే మొదటి సారనిస్థానికులు పేర్కొంటున్నారు.

భారత్ చర్య అంతర్జాతీయ నిబంధనలను జల ఒప్పందాలను పూర్తిగా ఉల్లంఘించడమేనని పాక్ ఆరోపించింది. ఈ ఘటనపై భారత్ వైపునుంచి ఎలాంటి స్పందన లేకపోవడం గమనార్హం. దీని వల్ల రెండుదేశాలమధ్య ఉద్రిక్తతలు మరింతపెరిగే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

## భారత్ కోసమే 130 అణ్వాయుధాలు

### పాకిస్థాన్ మంత్రి ప్రేలాపనలు

**కరాచి, ఏప్రిల్ 27:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ పాకిస్తాన్ దేశాల మధ్య సంబంధాలు మరింత దిగజారాయి. భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంటుండడంతో దాయాది దేశం ఆందోళనకు గురవుతున్నది. అయితే, ఆ దేశ నాయకులు మాత్రం భారత్‌పై ప్రేలాపనలు పేలుతూనే ఉన్నారు. తాజాగా పాకిస్తాన్ మంత్రి హనీఫ్ అబ్బాసి అణుదాడి చేస్తామంటూ భారత్‌కు హెచ్చరికలు చేశారు. పాకిస్తాన్ వద్ద భారత్ కోసం 130 అణ్వాయుధాలను సిద్ధం చేసి ఉంచామన్నారు. భారత్ సింధు జలాల ఒప్పందాన్ని భారత్ రద్దుచేసి నీటి సరఫరాను నిలిపివేస్తే యుద్ధానికి సిద్ధంగా ఉం



డాలన్నారు. మన వద్ద ఉన్న సైనిక పరికరాలు, మన వద్ద ఉన్న క్షిపణులు ప్రదర్శన కోసం కాదని, మన అణ్వాయుధాలను ఎక్కడ మోహరించామో ఎవరికీ తెలియదన్నారు. నేను మళ్లీ చెబుతున్నాను ఈ బాలిస్టిక్ క్షిపణులు అన్నీ భారతదేశాన్ని లక్ష్యంగానే ఉన్నాయన్నారు. వాణిజ్య సంబంధాలు, భారత్ తన చర్యల కఠిన పరిణామాలను గ్రహించడం ప్రారంభించిందని హనీఫ్ అబ్బాసి పేర్కొన్నారు. పాకిస్తాన్ వైమానిక ప్రాంతాన్ని మూసివేయడంతో రెండు రోజుల్లోనే భారత విమానయాన రంగంలో గందరగోళం నెలకొందని.. పరిస్థితి ఇలాగే కొనసాగితే, భారత విమానయాన సంస్థలు పది రోజుల్లోనే దివాళా తీస్తాయన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడికి భారత దేశం తన భద్రతా వైఫల్యాలను అంగీకరించడానికి బదులుగా పాకిస్తాన్‌ను నిందిస్తోందన్నారు. భారతదేశం నిర్ణయాల తర్వాత పాకిస్తాన్ సైతం అన్ని పరిణా మాలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

## అమెరికాలో విదేశీ విద్యార్థులకు గుడ్‌న్యూస్

### బహిష్కరణపై వెనక్కి తగ్గిన అధ్యక్షుడు ట్రంప్

**శాన్‌ఫ్రాన్సిస్కో, ఏప్రిల్ 27:** ఉన్నతవిద్య కోసం అమెరికా వెళ్లి బహిష్కరణ ముప్పును ఎదుర్కొంటున్న వందల మంది విద్యార్థులకు భారీ ఉపశమనం లభించింది. వారి వీసాలు/చట్టబద్ధ హోదాలను రద్దు చేస్తూ ఇటీవల తీసుకున్ననిర్ణయంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెనక్కి తగ్గారు.దీంతో 187 కళాశాలలకు చెందని 1200 మందికిపైగా విదేశీ విద్యార్థుల వీసాలు, చట్టబద్ధ హోదాలను అధికారులు పునరుద్ధరించారు. అయితే వీరిలో కొంతమంది ఇప్పటికే అమెరికాను వీడారు. మిగిలినవారిలో కొందరు రహస్య ప్రదేశాల్లో తలదాచుకున్నారు. ఇంకొందరు క్లాసులకు వెళ్లడం లేదు. తమ వీసాలరద్దుపై న్యాయస్థానాలను విద్యార్థులు ఆశ్రయించారు. కాలిఫోర్నియా, బోస్టన్ కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేశారు విచారణ జరిపిన ఆయా న్యాయస్థానాలు వీసాలరద్దును ఆపాలంటూ ప్రభుత్వాన్ని ఆదేశించాయి. ఈ క్రమంలోనే ఇమ్మిగ్రేషన్‌లోనే ఆయా విద్యార్థుల చట్టబద్ధ హోదాలను తాత్కాలికంగా పునరుద్ధరించింది.

## రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో త్రిదళాధిపతి భేటీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** భారత్-పాక్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ న్యూఢిల్లీలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సిడిఎస్) జనరల్ అనిల్ చౌహాన్ భేటీ అయ్యారు. పహల్గాంలో ఉగ్రదాడి తర్వాత భద్రతా దళాలు తీసుకుంటున్న చర్యలు, సరిహద్దులో ప్రస్తు పరిస్థితుల గురించి చర్చించినట్లు సమాచారం. మరోవైపు బిఎస్ఎఫ్ డైరెక్టర్ దిల్జిత్‌సింగ్ చైధరీ కూడా నార్త్ బ్లాక్ కు చేరుకున్నారు. సరిహద్దులో పాక్ బలగాలు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న వేళ ఈ వరుస భేటీలకు ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదిలా ఉంటే



పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌తో దౌత్య సంబంధాలపై భారత ప్రభుత్వం కీలక చర్యలకు ఉపక్రమించింది. వీటిని జీర్ణించుకోలేని పాక్ నేతలు భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతున్నారు. ఇదే సమయంలో కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తున్న పాక్ సైన్యం.. నియంత్రణ రేఖ (ఎల్‌ఒసి) వెంట దాడులకు పాల్పడుతోంది. వీటిని భారత సైన్యం ధీటుగా తిప్పికొడుతోంది. ఇలా సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పారామిలిటరీ, సైన్యానికి ఇచ్చిన సెలవులు రద్దు చేసి, వెంటనే తిరిగి రావాలని ఆదేశాలు వెళ్లాయి. అటు జమ్మూ కశ్మీర్‌లోనూ భారీగా సైన్యాన్ని మోహరించారు.

## తమిళనాడులో బాణసంచా పేలి ఏడుగురు దుర్మరణం



**చెన్నై, ఏప్రిల్ 27:** బాణసంచా కర్మాగారంలో, ఆయల రథోత్సవం సందర్భంగా జరిగిన బాణసంచా పేలుడు ఘటనలో ఏడుగురు దుర్మరణం చెందారు. తమిళనాడులోని విరుదునగర్, సేలం జిల్లాల్లో ఈ ప్రమాదాలు సంభవించాయి. మృతుల్లో ఇద్దరు బాలురు, నలుగురు మహిళలు ఉన్నారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. శనివారం విరుదునగర్ జిల్లా శివకాశిలోని ఓ బాణసంచా కర్మాగారంలో కార్మికులు రసాయనాల మిశ్రమాన్ని సిద్ధం చేస్తుండగా హఠాత్తుగా పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ముగ్గురు మహిళలు మరణించగా, మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. శుక్రవారం రాత్రి సేలం జిల్లా కంచనాయకన్‌పట్టి గ్రామంలో ద్రౌపది అమ్మవారి ఆలయ రథోత్సవం సందర్భంగా మరో ఘటన జరిగింది. కొంతమంది బాణసంచా కాల్చగా, ఆ నిప్పు రవ్వలు ఓ మోటార్‌బైక్‌పై ఉంచిన బాణసంచా బస్తాకు అంటుకున్నాయి. ఆ బస్తాలో ఉన్న శక్తిమంతమైన టపా సులు పేలడంతో 11 యేళ్ల వయసున్న ఇద్దరు చిన్నారులు, ఓ మహిళ సహా నలుగురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు.

## ఇరాన్‌లో పేలుడు: 25కు చేరిన మృతుల సంఖ్య

**టెహరాన్, ఏప్రిల్ 27:** ఇరాన్‌లో చోటుచేసుకున్న పేలుడు ఘటనలో మృతుల సంఖ్య పెరిగింది. ఇప్పటివరకు 25 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.



750 మంది తీవ్రంగా గాయపడినట్లు పేర్కొన్నాయి. దక్షిణ ఇరాన్‌లోని ఓ ఓడరేవులో జరిగిన ఈ ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇరాన్‌లోని అతిపెద్ద నౌకాశ్రయం సమీపంలో ఈ పేలుడు జరిగింది. పేలుడు ధాటికి సమీపంలోని భవనాల అద్దాలు ధ్వంసం అయ్యాయి. ఒక భవనం నేలకూలింది. దట్టమైన నల్లటి పొగ వ్యాపించింది. దీంతో ఘటనా స్థలానికి సమీపంలో ఉన్న పాఠశాలలు, కార్యాలయాలను తాత్కాలికంగా మూసివేశారు. అయితే, ఇది దాడి కాదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ ఇప్పటికే స్పష్టం చేశారు. పోర్టులో నిల్వ ఉన్న కొన్ని కంటైనర్లు పేలడంతో ప్రమాదం జరిగిందని స్థానిక విపత్తు నిర్వహణ అధికారి మెహర్దాద్ హాసన్జాదే చెప్పారు. ఈ ఘటన సంభవించడానికి అసలు కారణాలు మాత్రం తెలియాల్సి ఉంది. దీనిపై దర్యాప్తు కొనసాగుతోంది.

**The Singareni Collieries Company Limited**
(A Government Company)
Regd. Office: KOTHAGUDEM- 507101, Telangana.
E-PROCUREMENT TENDER NOTICE

Tenders have been published for the following Services/Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in-or-https://scclmines.com

**NIT/Enquiry No. - Description / Subject - Last date and time for Submission of bid(s).**

**E0925O0012** - Procurement of Woolen Socks to SCCL - **07.05.2025 - 17:00 Hrs.**

**E0625O0010** - Procurement of 9 Nos. of 50kL (not less than 49,000 ltr capacity) Water Sprinklers with Spare parts and Service supervision under cost cap contract for a period of 8 years / 20,000 hours whichever is earlier from the date of commissioning - **07.05.2025 - 17:00 Hrs.**

**E1925O0019** - Appointment of GST Consultants for F and A Dept. of SCCL for Telangana and Odisha States for initial period of 3 years with a Clause for 2 years extension on satisfactory performance - **09.05.2025 - 17:00 Hrs.**

**E1925O0020** - Hiring of not less than 7.5KVA, 230V Mobile Diesel Engine driven tyre mounted Lighting Generators with 10m high mast for various Opencast Projects of SCCL for a period of 3 years through Tender-Cum-Reverse Auction - **09.05.2025 - 17:00 Hrs.**

**E1025O0017** - Procurement of 250 KVA Generator and Installation and Commissioning for use at CATH Lab at SCCL Area Hospital, Ramagundam - **09.05.2025 - 17:00 Hrs.**

**E0625O0016** - Procurement of 3.3KV, 750KVA Stationery Diesel Generator Complete set for 300KW motor of Main Mechanical Ventilator as per statute at KPUG mine, Manuguru Area with Comprehensive Maintenance Contract (CMC) for a period of 2 years commencing after the initial warranty period - **12.05.2025 - 17:00 Hrs.**

**E0925O0018** - AMC for Air conditioners at corporate area for a period of three years - **12.05.2025 -17:00 Hrs.**

**E1225O0021** - Clearing and forwarding agent for the providing services of customs clearance and in land transportation of the imported cargo on rate contract basis for a period of 2 years - **13.05.2025 - 17:00 Hrs.** **GM (MP)**

**NIT/Enquiry No. - Description / Subject / Estimated Contract Value - Last date and time.**

**CRP/CVL/RG-II/TN-08/2025-26, dt.22.04.2025** - Construction of RCC GL water tanks for fire water storage near 5 MTPA CHP, OCP-III, RG-II Area, Godavarikhani, Peddapalli Dist, Telangana state - Rs. 99,09,133/- - **08.05.2025 - 04.30 PM.**

**CRP/CVL/SRP/TN-09/2025-26, Dt. 25.04.2025** - RCC lining to proposed diverted nallah whenever it crosses the surface faults at Expansion Project at SRP-OCP, Srirampur Area, Mancherial Dist., Telangana State - Rs. 80,37,744/- - **09.05.2025 - 04.30 PM.** **GM (Civil)**

PR/2025/ADVT/MP/CVL/44
**DIPR.No.897-PP/CL/Advt/1/2025-26, Dt: 26.04.2025**



## మంత్రి సీతక్కను కలిసిన బాలల హక్కుల కమిషన్ ఛైర్‌పర్సన్

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** ప్రజాభవన్‌లో మంత్రి సీతక్కను బాలల హక్కుల కమిషన్ చైర్ పర్సన్ మర్యాదపూర్వకంగా కలిసిన బాలల హక్కుల కమిషన్ చైర్ పర్సన్ సీతా దయాకర్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆమె మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క బాలల హక్కుల పరిరక్షణ కోసం పనిచేసే కమిషన్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కమిషన్ ఛైర్‌పర్సన్ అయిన తర్వాత సీతా దయాకర్‌రెడ్డి కమిషన్ సభ్యులతో కలిసి మంత్రిని మొదటి సారిగా కలవడం తొలిసారిగా కలవడం గమనార్హం.

# భారత్ సమ్మిట్ గ్రాండ్ సక్సెస్

### పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** తెలంగాణ గొప్పతనాన్ని చాటే విధంగా భారత్ సమ్మిట్ జరిగిందని టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వం భారత్ సమ్మిట్ ను నిర్వహించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నామని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రపంచానికి తెలియజేయడానికి భారత్ సమ్మిట్ ఓ వేదికగా ఉపయోగపడిందని పేర్కొన్నారు ప్రపంచ శాంతి, ప్రపంచ న్యాయం, వాతావరణం మార్పులు, టెర్రరిజం అంశాలపై లోతైన చర్చలు జరిగాయి.రాహుల్ గాంధీ పాద యాత్రలో తెలుసుకున్న ప్రజల సాధక బాధలను క్లుప్తంగా చెప్పారు. అన్యాయం ఎదుర్కొని కొత్త శక్తిని సృష్టించి శ్రామికుల హక్కులను కాపాడాలని తీర్మానించారు ప్రగతి శీల ఉద్యమాల అణిచివేతను ఖండించారు.. మీడియా పై దాడులను రాహుల్ గాంధీ గారు ఖండించారు.. సమ్మిట్ వేదికగా లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ గారు ప్రగతిశీల పార్టీల చెందిన ప్రతినిధులు.. ప్రముఖుల సమక్షంలో హైదరాబాద్ డిక్లరేషన్ ను ప్రవేశపెట్టారు.. సమ్మిట్ లో ప్రపంచానికి న్యాయం అందించడం థీమ్ కింద 44 పాయింట్ల ఎజెండాను ఆమోదించడం జరిగిందని అన్నారు . స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం,విలువల నిబద్ధతకు సమ్మిట్ తీర్మానం పునరుద్ఘాటిస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించడం సామాజిక న్యాయం కోసం కృషి చేయడం శాంతి మానవ భద్రత కోసం పనిచేయడం ప్రపంచ సంస్థల సంస్కరించడం వంటి అంశాలపై సమిష్టిగా తీర్మానం చేయడం జరిగింది. భారత్ సమ్మిట్ కు 100 దేశాలకు పైబడిన ప్రభుత్వ అధినేతలు, ఎంపీలు, జాతీయ పార్టీల నాయకులు, కార్పొరేట్ దిగ్గజాలతో కలిపి మొత్తంగా 450 మంది ప్రపంచవ్యాప్తంగా ప్రతినిధులు సమావేశానికి హాజరై తమ అనుభవాలను పంచుకున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ మూల సిద్ధాంతాలు అయినా అహింస సత్యం న్యాయం ప్రజాస్వామ్యం వంటి అంశాలపై సమ్మిట్ లో వందేళ్ళకి పూర్వం దేశ చరిత్ర గురించి ఏర్పాటు చేసిన స్టాల్స్ విదేశీ ప్రతినిధులను ఆకట్టుకున్నాయి. ప్రజాస్వామ్య ప్రగతి శీల విధానాలపై వ్యక్తుల వివరణ. భవిష్యత్తులో దేశంలో రాబోయే మార్పుల గురించి కాంగ్రెస్ అగ్ర నాయకులు ప్రసంగం యువతకు దిశా నిర్దేశం చేసే విధంగా ఉందని ఆయన వివరించారు.

# యువ వికాసానికి బ్యాంక్ అనుసంధానం తప్పనిసరి

### లేదంటే యూనిట్లు మంజూరుకు నో రాష్ట్ర సర్కార్ నిర్ణయం

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మకంగా అమలు చేయతలపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమల్లో పారదర్శకత పెంచేందుకు, నిధులు పక్కదారి పట్టకుండా ఉండేందుకు తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయాన్ని తీసుకుంది. ఇందులో భాగంగా ఈ పథకం కింద మంజూరు చేసే యూనిట్లకు బ్యాంకు లింకేజిని తప్పనిసరి చేసింది. రాయితీ పోను మిగిలిన వాటా సొమ్మును భరించేందుకు లబ్ధిదారు సిద్ధంగా ఉన్నా, యూనిట్లు మంజూరు చేయకూడదని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దీనికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జిల్లా సంక్షేమ అధికారులకు స్పష్టత ఇచ్చింది. క్షేత్ర స్థాయిలో పరిశీలన తరువాత అర్హుల జాబితాను బ్యాంకర్లకు పంపించి, ఆ యూనిట్లకు బ్యాంకు లింకేజీ తప్పనిసరి చేయాలని తెలిపింది. కాగా యువ వికాసం పథకానికి గాను రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాల నుండి మొత్తం 16.23 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఇందులో కేటగిరీ1 కింద రూ.50,000 విలువైన యూనిట్‌కు నూరు శాతం రాయితీ ఉంది. కేటగిరి 2, 3, 4లలో యూనిట్ వ్యయంలో రాయితీ తీసివేయగా, లబ్ధిదారు వాటాకింద బ్యాంకు రుణం తీసుకోవాల్సి ఉంటుంది. కేటగిరీ 2 కింద యూనిట్ వ్యయం రూ.లక్షలో 10 శాతం, కేటగిరీ 3 కింద రూ.లక్ష నుండి రూ.2 లక్షల వరకు 20 శాతం, కేటగిరీ 4 కింద రూ.2 లక్షలు నుండిరూ.4 లక్షల వరకు 30 శాతం చొప్పున బ్యాంకు లింకేజీ తప్పనిసరి చేసింది.

## రైతు ఉత్పత్తి సంఘాలుగా వ్యవసాయ సహకార సంఘాలు

### రాష్ట్రంలో తొలి విడగా 311 సంఘాలు మార్పు

### మరింత పటిష్టపరిచే దిశగా చర్యలు.. కేంద్రం కీలక నిర్ణయం

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రాల్లోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను (పీఏసీఎస్‌లు) రైతు ఉత్పత్తి సహకార సంఘాలుగా మార్చాలని కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకు తెలంగాణలోని పలు వ్యవసాయ సహకార పరపతి సంఘాలను రైతు ఉత్పత్తి సంఘాలుగా మార్చాలని కేంద్రం నుండి రాష్ట్రానికి ఉత్తర్వులు అందాయి. రాష్ట్రంలో 908 ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు ఉండగా, మొదటి విడతలో 311 సంఘాలను రైతు ఉత్పత్తిదారుల సంఘాలుగా మార్చుతున్నారు. ఒక్కో సంఘంలో దాదాపు 300 మందికి రైతులు సభ్యులుగా చేరి వాటా ధనం చెల్లించి కార్యకలాపాలను కొన సాగిస్తున్నాయి. రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహ కార సంఘాలు అధికంగా ఉండడంతో వాటిని మొత్తం రైతు ఉత్పత్తిదారుల సంఘాలుగా మార్చా లని నిర్ణయించింది. ఈ సంఘాలు రైతులకు పంట రుణాలు ఇవ్వడంతోపాటు వ్యవసాయ పనిముట్లు, వ్యవసాయ యంత్రాల కొనుగోలు కోసం దీర్ఘకాలిక రుణాలు ఇస్తుంది. అంతేగాకుండా రైతులు పండిం చిన ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ సహకారంతో కొనుగోలు చేస్తున్నది. ఎరువులు, విత్తనాల విక్ర యాలు చేపడుతున్నది. ఇవేగాకుండా పెట్రోల్ బంక్‌లు, రైసుమిల్లులు, ఇతర వ్యాపార లావా దేవీలు నిర్వహిస్తుండడంతో వాటిని రైతు ఉత్పత్తి దారుల సంస్థల పరిధిలోకి తీసుక వస్తున్నారు. కేంద్ర ఉత్తర్వుల మేరకు జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్‌సీడీసీ)తో అవగాహన ఒప్పందాలు చేసే ప్రక్రియను సహకార శాఖ ఆరంభించింది. రైతులు పండించిన ఉత్పత్తులను మార్కెట్‌లోకి తీసుక రావడానికి, వ్యాపార కార్యకలాపాల్లో పాల్గొనడానికి వారి ఆర్థిక స్థితిగతు లను మెరుగుపర్చడానికి, రైతులకు సాంకేతికను పరిచయం చేయడం, మద్దతు ధరలు కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. 2025 నాటికి దేశ వ్యాప్తంగా 10 వేల రైతు ఉత్పత్తి దారుల సంఘాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## రజతోత్సవ వేళ ప్రజలకు కెసిఆర్ సమాధానం చెప్పాలి: ఎమ్మెల్సీ బల్మూరి

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ రజతోత్సవ సంబరాలు జరుపుకుంటున్న వేళ తెలంగాణ సమాజం అడుగుతున్న ప్రశ్నలకు మాజీ సీఎం కేసీఆర్ సమాధానం చెప్పాలని కాంగ్రెస్ నేత, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పలు ప్రశ్నలు వేశారు. 15 నెలలుగా ప్రతిపక్ష నేతగా ప్రజల్లోకి రాకుండా, చట్టసభలకు వెళ్లకుండా ఫాంహౌజ్ కే పరిమితమై 25 ఏండ్ల పార్టీ పండగ చేసుకుంటున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ప్రజలకు తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాలని ఎక్స్ వేదికగా ఆదివారం ఆయన ప్రశ్నలను వేస్తూ మాజీ సిఎంను నిలదీశారు. ఏ నీళ్లు, నిధులు, నియామకాల కోసమైతే తెలంగాణ సమాజం పోరాటం చేసిందో వాటిని పదేళ్లలో ఎందుకు పట్టించుకోలేదో ప్రజలకు చెప్పాలి. పదేళ్లలో ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేసినందుకా మీ గులాబీ పండుగా? సమాధానం ఇవ్వాలి. ఇంటికో ఉద్యోగం అన్నాము, కనీసం ఊరికో ఉద్యోగం ఇవ్వలేకపోయామనా? ప్రత్యేక రాష్ట్ర పోరాటానికి యుద్ధభూములుగా నిలిచిన యూనివర్సిటీల్లో మీ పాలనలో ఒక్క పోస్ట్ కూడా ఎందుకు భర్తీ చేయలేదో చెప్పాలి. పదేళ్లలో బీసీల రిజర్వేషన్లు పెంచకుండా సబ్బండ వర్గాలను ఎందుకు మోసం చేశారో చెప్పాలి? 10 ఏళ్లుగా దళితుడిన్ని చేస్తానని దళిత బిడ్డలను దగా చేసినందుకా? పదేళ్లలో శ్రీ వర్గీకరణను చేయలేక, మోసం చేశామనా? తొలి కేబినెట్ లో మహిళా మంత్రి లేకుండానే పాలన సాగించినందుకా? డబుల్ బెడ్ రూం ఇండ్లని ఇల్లు పీకి పందిరేసినందుకా? కమీషన్ల కోసం కాళేశ్వరం కట్టి, ప్రజల నెత్తిన అప్పుల భారం మోపినందుకా? సిరిగల తెలంగాణాను పదేళ్లలో అప్పుల తెలంగాణగా మార్చినందుకా? ముందు తెలంగాణ సమాజానికి అన్నింటికీ సమాధానం చెప్పాలి అని పేర్కొన్నారు.పదేళ్లు ముఖ్యమంత్రిగా అవకాశం ఇచ్చిన ప్రజలే ఇప్పుడు ప్రతిపక్ష నేతగా తమ సమస్యలపై పోరాడమని అవకాశం ఇస్తే.. అసెంబ్లీ సైతం రాకుండా చట్టసభలను అవమానిస్తూ ఫాంహౌజుకే ఎందుకు పరిమితం అయ్యారో చెప్పాలి. ప్రజల కోసం 15 నెలలుగా పబ్లిక్ లోకి రాని కేసీఆర్ పార్టీ రజతోత్సవాలకు మాత్రం పరుగులు తీస్తున్నారు. తెలంగాణ కోసం తమ విలువైన ప్రాణాలను బలి దానమిచ్చిన వందలాది మంది అమరవీరుల కుటుంబాలకు ఏం చేశారో చెప్పాలి. ఘనత వహించిన మీ నాయకత్వంలో మీ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని నిరుద్యోగ తెలంగాణ, అప్పుల తెలంగాణ, ఆత్మహత్యల తెలంగాణగా ఎందుకైందో ముందు ప్రజలకు సమాధానం చెప్పాలని వెంకట్ బల్మూరి ప్రశ్నించారు.

# ఫూలే, అంబేద్కర్‌లే నవభారత నిర్మాతలు

### రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బిజె రాజు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబాపూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లు తుది శ్వాస వరకు మనువాదానికి వ్యతిరేకంగా ప్రత్యక్ష ప్రతిఘటన ఉద్యమాలు నిర్మించారని వారే మన ఆధునిక భారతావని నిర్మాతలని ప్రముఖ అంబేద్కర్ వాది రిటైర్డ్ ఐ ఐ ఎస్ అధికారి జేబీ రాజు పిలుపునిచ్చారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో పూలే అంబేద్కర్ జన జాతర సభ జరిగింది. కేవీపీఎస్ గ్రేటర్ హైదరాబాద్ నగర అధ్యక్షులు ఎం దశరథ్ అధ్యక్షతన జరిగిన సభలో జేబి.రాజు మాట్లాడారు. పూలే అంబేద్కర్ లాంటి మహనీయులను భారత దేశంలో ఒక కులానికి పరిమితం చేయటం ద్వారా వారిని అవమానిస్తున్నారని, ఆధునిక భారతానికి నిర్మాతలు అనే విషయాన్ని నేటితరం గ్రహించాలన్నారు. వేల సంవత్సరాల మనుస్మృతి శూద్రులకు విద్యను నిషేధిస్తే, పూలే దంపతులు అందరికీ విద్య కోసం తుది శ్వాస వరకు కృషి చేశారని అన్నారు.

మహిళా సమానత్వం కోసం నాటి ఆటవిక సమాజాన్ని నేటి ఆధునిక సమాజంగా మార్చారని కొనియాడారు. మనువాద సంస్కృతిపై పూలే నడిపిన ఉద్యమాలు సంస్కరణలు భారతదేశం నేటి స్థితికి చేరిందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కేవలం భారత రాజ్యాంగ నిర్మా తగా మాత్రమే కొలుస్తూ ఆయన అధ్యయన లోతులను విస్మరిస్తున్నారని చెప్పారు. భూమి జాతీయకరణ జరగాలని, పరిశ్రమలలో కార్మికులకు యాజమాన్య వాటా హక్కు ఉండాలని నాడే ఆయన రాష్ట్రాలు మైనార్టీలు అనే పుస్తకంలో ప్రస్తావించారని చెప్పారు. మహిళా సమానత్వం కోసం హిందూ కోడ్ బిల్లు తీసుకొచ్చి నాటి ప్రభుత్వం అంగీకరించకపోతే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేశారని గుర్తు చేశారు. నేడు కేంద్ర బీజేపీ సర్కార్ విధానాల వల్ల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందన్నారు. దేశంలో పౌరులందరికీ హక్కులు కల్పించిన రాజ్యాంగమే కనుమరుగ అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజ స్వామ్య దేశాన్ని మతరాజ్యంగా మార్చే కుట్రలు చేస్తున్నారని, దీంతో అట్టడుగు వర్గాలకు ఈపాటి హక్కులు ఉండవన్నారు భారత రాజ్యాంగం భారతదేశ ప్రజలందరికీ గుండెకాయ లాంటిదని దాన్ని రక్షించుకోవడం నేటి తరం కర్తవ్యం కావాలన్నారు.

కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రెండు తలల పాముల దేశ ప్రజలపై విషం చెబుతుందన్నారు. విద్వేషాలు రెచ్చగొట్టడమే విధానంగా పెట్టుకున్న పార్టీ అని విమర్శించారు. ఉగ్రవాద దాడిని దేశంలో మత కలహాలకు ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్న మనువాద విధానాన్ని ప్రతిఘటించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ భద్రత వైఫల్యం సరిహద్దుల్లో సరిపడు సైన్యాన్ని రిక్రూట్ చేయకపోవడం వల్ల ఉగ్రదాడి జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం కృపాసాగర్ ఎన్ బాల పేరు గ్రేటర్ హైదరాబాద్ నగర కార్యదర్శి బిట్ర సుబ్బారావు సామాజిక కార్యకర్త తెలంగాణ శ్యామ్ కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జి మనోహర్ నాయకురాలు బి రేణుక వివిధ సామాజిక ప్రజాసంఘాల నాయకులు కెవిపిఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.




ప్రసంగిస్తున్న ప్రముఖ అంబేద్కర్‌వాది రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జెపి రాజు

# మావోయిస్టుల అంతమే అంతిమ పంతం

### ఆరురోజుల తర్వాత భద్రతా బలగాల కీలక అడుగు

### బంకర్ గుర్తింపు.. కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్

**చర్ల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** మావోయిస్టు అంతమే కేంద్రమంత్రి అమిత్‌షా పంతం.. సానుకూల చర్చలపై మావోయిస్టులు ఇప్పటికే మూడు దఫాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రతిపాదనలు పంపారు.కనీసం నెలరోజులైనా కాల్పుల విరమణ పాటించాలని మావోయిస్టు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి భూపేష్ చేసిన ప్రకటనపై చత్తీస్‌గఢ్ ప్రభుత్వం మౌనం ప్రకటించింది. ఇప్పటికే మావోయిస్టు స్వచ్ఛందంగా లొంగిపోవాలని లేదంటే ఏరివేత షూరు అంటు తమ సందేశాన్ని స్పష్టం చేసారు.

**చర్చలపై నో కామెంట్**

శాంతి చర్చలపై చత్తీస్‌గఢ్ ప్రభుత్వం మౌనం దాల్చింది.కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మావోయిస్టులతో ఎటువంటి చర్చలు జరపడానికి సుముఖంగా లేకపోడటంతో కేంద్ర ప్రభుత్వ బలగాలు దూకుడును ప్రదర్శిస్తున్నాయి.ఇప్పటికే మావోయిస్టులకు పట్టున్న ప్రాంతాలలో ఎఫ్ఒబి (ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్) నిర్మాణాలను చురుగ్గా చేపట్టడంతోపాడు సెర్చ్ ఆపరేషన్‌ను ఉధృతం చేసింది.దండకారణ్యంతోపాటు నేషనల్ పార్క్ ప్రాంతాలను చుట్టుముట్టి భారీ ఆపరేషన్‌లు చేపడ్డటంతో అక్కడ మావోల మనుగడ కష్టతరం కావడంతో నెల రోజుల క్రితమే కర్రిగుట్టలకు మకాం మార్చారు. కర్రి గుట్టల్లో మావోల పెద్ద సంఖ్యలో ఉన్నారన్న కేంద్ర నిఘా వర్గాల సమాచారం ఆ ప్రాంతాన్ని చుట్టు ముట్టి జల్లెడ పడుతున్నాయి భద్రతా బలగాలు నేటి వారంరోజులు గా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుంది. హెలికాప్టర్ల ద్వారా బిజిల్ రాకెట్ లాంఛర్లను వదులుతూ వారిని చెల్లాచెదురు చేస్తున్నారు.

**కరిగుట్టల్లో మావోయిస్టుల పరేషాన్**

కర్రిగుట్టల్లో వారంరోజులుగా జరుగుతున్న సెర్చ్ ఆపరేషన్ తో మావోల పరేషాన్ లో పడ్డారు.పగలు రాత్రి అనే తేడా లేకుండా జరుగుతున్న కూబింగ్ తో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.ముందుగానే ఓ పథకం ప్రకారం అక్కడి గుహల్లో తలదాచుకొని తమకు కావాల్సిన నిత్యవసర వస్తువులను సమకుర్చుకున్న వాటిని వినియోగించుకునేందుకు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తుంది. 44 డిగ్రీల ఉష్ణోగ్రతలో (బ్లాక్ హిల్స్) నల్లని బండరాయి గల గుట్టల్లో దిన దిన గండంగా కాలం వెళ్లదీస్తున్నారు.ఆహార పదార్థాలు వండుకుంటే భద్రతా బలగాల పసిగడతాయని వండుకు తినలేని పరిస్థితి కనీసం గ్రామస్తుల ద్వారా ఆహారం తెప్పించు కుందామన్నా భద్రతా బలగాలు వారిని ఇళ్లకే పరిమితం చేసారు.సెర్చ్ ఆపరేషన్ కొనసాగినన్ని రోజులు గ్రామస్తులు ఎవరూ అడవిలోకి వెళ్లవద్దని హుకుం జారీచెయ్యడంతో వారి పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. వారంరోజులుగా ఆకాశంలో హెలికాప్టర్ సౌండ్ అడవిలో భద్రతా బలగాల బూట్ల చప్పుళ్లు తప్ప తమకేమి తెలియడంలేదని బాహ్య ప్రపంచంతో సంబందాలు తెగిపోయాయని పాత్రికేయులకు తమ గోడు వెళ్లబోసుకున్నారు.

**గుహల్ని ఛేదిస్తున్న భద్రతా బలగాలు**

కర్రిగుట్టలను తమ భద్రతా వలయంలోకి తీసుకున్న బలగాలు సెర్చ్ ఆపరేషన్ పెద్ద సవాల్ గా మారింది నిప్పులు చిమ్మె ఎండలో సుమారు ఎనిమిది వందల అడుగుల దూరం నిటారుగా ఉన్న గుట్టలకు ఎక్కడం జవాన్లకు పెను భారంగా మారింది.ఐదురోజుల పాటు సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలలో 50 మందికి పైగా జవాన్లకు ఎండవేడిమికి వడదెబ్బ తగిలి కుప్పకూలినట్లు తెలిసింది.వీరి హెలికాప్టర్ ద్వారా బీజాపూర్ హాస్పటల్ తరలించి వైద్య చికిత్సలు అందించినట్లు సమాచారం మరికొంత మంది అంబులెన్స్ భద్రాచలం ఏరియా వైద్యశాలకు తరలించి చికిత్సలు అందించినట్లు తెలిసింది. బాంబు స్క్వాడ్ డాగ్ స్క్వాడ్ బృందాల ద్వారా మందుపాతరలను గుర్తించి వెలికితీస్తూ ముందుకు సాగుతున్నారు.ఈ క్రమంలో శనివారం రాత్రి మావోల దాగిఉన్న భారీ గుహను గుర్తించాయి. కర్రిగుట్టల్లో మావోల జాడ కనిపెట్టి వారిపై పైచేయి సాదించే వరకు కూబింగ్ నిరంతరం కొనసాగుతుందని పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించినట్లు విశ్వసనీయ సమాచారం.

## బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతం: మాజీ మంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 27:** కాంగ్రెస్ ప్రభుత్వం ఉదయం నుండి ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా బిఆర్ఎస్ పార్టీ రజ తోత్సవ సభ విజయవంతం అయిందని బిఆర్ఎస్ సీనియర్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే పేర్కొన్నారు.రజతోత్సవ సభ అనగానే కాంగ్రెస్ నాయకుల గుండెల్లో రైళ్ల పరుగెత్తాయని పేర్కొన్నారు, కెసిఆర్ వచ్చి నిలదీస్తడు అన గానే కాంగ్రెస్ ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుట్టిందని అన్నారు. అందుకే అడుగు అడుగున పోలీసు ఆంక్షలు, నిర్బంధాలు ప్రయోగించింది దుర్మార్గ సర్కారు అని, సభా స్థలికి కార్యకర్తలు చేరకుండా 10,15 కిలో మీటర్ల మేర ట్రాఫిక్ జామ్ చేశారని ఆరోపించారు.

కరీంనగర్, సిద్దిపేట, హుస్నాబాద్, వరంగల్ సహా అన్ని దారుల్లో వచ్చే వాహనాలను ఎక్కడికక్క డ అడ్డుకున్నారని, ట్రాఫిక్ జాం పేరిట సాక్షాత్తు పోలీసులే దగ్గరుండి వందలాది వాహనాలను తిప్పి పంపారని అన్నారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల నుండి వచ్చే 1000 పైగా వాహనాలను హుస్నాబాద్ దాటాక కొత్తపల్లి నుండి యూటర్న్ చేసి తిరిగి సిద్ధిపేటవైపు మళ్లించారని, ఆర్‌టిఏ అధికారులను అడుగడుగునా పెట్టి వాహనాలు చెక్ చేయించారని, స్కూల్ బస్సులు అద్దెకు ఇచ్చిన వారికి నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురి చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను తెలంగాణ ప్రజలు, బిఆర్ఎస్ కార్యకర్తలు పటాపంచలు చేశారని తెలిపారు. తండోపతండాలుగా తరలివచ్చి గులాబీ జెండా సత్తా చాటారని వ్యాఖ్యానించారు.

## కాళేశ్వరం ఇఎన్‌సి భూక్య హరిరామ్ చంచల్‌గూడ జైలుకు తరలింపు

### అక్రమాస్తుల వెలికితీతకు కస్టడీ కోరనున్న ఎసిబి

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** ఆదాయానికి మించి అక్రమాస్తులు కలిగిన కేసులో అరెస్టయిన కాళేశ్వరం ఇంజనీరింగ్ చీఫ్ (ఈఎన్‌సి) భూక్య హరిరాంను ఆదివారం తెల్లవారుజామున చంచల్‌గూడ జైలుకు తరలించారు. హరిరాంపై కొంతకాలంగా అందిన ఫిర్యాదుల నేపథ్యంలో శనివారం తెల్లవారుజామున షేక్‌పేట్‌లో ఆయన నివసించే నివాసంతో పాటు ఆయన బంధువులు, కుటుంబ సభ్యుల ఇళ్లలో ఏకకాలంలో దాడులు నిర్వహించడం తెలిసిందే. మొత్తం 14 చోట్ల ఎసిబి అధికారులు దాడులు చేబట్టగా ఈ సందర్భంగా గజ్వేల్‌తో పాటు ఇతర ప్రాంతాలలో హరిరాంకు భారీగా అక్రమాస్తులను గుర్తించడం విదితమే. ఇందులో వ్యవసాయ పొలంతోపాటు విల్లాలు, ప్లాట్లు, నగలు వున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీగా అక్రమాలు జరిగాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడంతో ఇందులో పనిచేసిన అధికారుల పాత్రపై విచారణ చేబట్టగా ఇదే సమయంలో ఈఎన్‌సిగా వున్న హరిరాం గోల్‌మాల్‌పై ఎసిబికి ఆధారాలు లభించాయి. ఈ ఆధారాల ను పరిగణలోకి తీసుకున్న ఎసిబి అధికారులు పలు బృందాలుగా విడిపోయి హరిరాంతో పాటు ఆయన బంధువుల ఇళ్లలో సోదాలు చేబట్టారు. హరిరాం భార్య అనిత కూడా నీటి పారుదల శాఖలో డిప్యూటీ ఈఎన్‌సిగా వుండడంతో ఆమెను కూడా ప్రశ్నించారు. కాగా ఎసిబి సోదాలలో హరిరాం వద్ద ఎసిబి అధికారులు ఆశించినంతగా అక్రమాస్తులు లభించలేదని తెలిసింది. హరిరాం అక్రమాస్తులకు సంబంధించి మరింత సమాచారం రాబట్టేందుకు ఆయనను కస్టడీలోకి తీసుకోవా లని ఎసిబి అధికారులు నిర్ణయించారు. హరిరాంను విచారించేందుకు తమకు తగినంత సమయం లభించలేదని, ఆయనను మరింతగా విచారించేందుకు వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని సోమవారం నాడు ఎసిబి అధికారులు ఎసిబి కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారని సమాచారం. హరిరాం అక్రమాస్తుల వి లువ 200 కోట్ల రూపాయల వరకు వుంటుందని ఎసిబి అధికారులు భావిస్తున్నారు.

# సన్నాలదే హవా

### రికార్డు స్థాయిలో 65 శాతం సాగు

### ఉత్తర తెలంగాణలో అధికం .. బోనస్‌తో రైతుల ఆసక్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** తెలంగాణలో సన్న రకాల వరి హవా కొనసాగుతోంది. ప్రస్తుత యాసంగి సీజనులో గతంలో ఎన్నడూ లేని విధంగా సన్న రకాలకు చెందిన వరి నాట్లను వేసేందుకే రైతులు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. దీంతో రాష్ట్రంలో సన్న రకాల సాగు జోరందుకుంది. రాష్ట్రంలో ప్రస్తుత యాసంగిలో సాగవుతున్న వరిలో 65 శాతం మేర సన్న రకాలే ఉన్నట్లు వ్యవసాయ శాఖ స్పష్టం చేస్తోంది. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం సన్న రకాల వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల చొప్పున బోనస్ ఇస్తుండటంతో రైతులు ఆ దిశగా మళ్లారు. రాష్ట్రంలో వానాకాలం వరి పంటకు సంబంధించి 23 లక్షల టన్నుల సన్న రకాలకు చెందిన ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 చొప్పున 1,154 కోట్ల రూపాయల మేర రైతులకు బోనస్‌గా చెల్లించింది. ఈ నేపథ్యంలో ఇటీవల వరకూ వరకూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ యాసంగిలో 106 శాతం మేర 52 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేశారు. గత ఏడాది ఇదే సమయానికి 41 లక్షల ఎకరాలకే పరిమితమైన వరి నాట్లు, ఈ సారి దానికి కంటే అదనంగా మరో 11 లక్షల ఎకరాల్లో సాగు చేయడం జరిగింది. బోనస్‌తో పాటు, ప్రధానంగా సాగు నీరు అందుబాటులో ఉండటం, వాతావరణం కూడా అనుకూలించడంతో సన్నాలపై రైతులు దృష్టిసారించారు. ఇప్పటి వరకూ సాగైన వరి నాట్లలో 65 శాతం మేర అంటే రికార్డు స్థాయిలో దాదాపు 34 లక్షల ఎకరాల్లో సన్నా రకాలు ఉన్నట్లు వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. రాష్ట్రంలో సాధారణంగా వానాకాలం సీజనులో సాగయ్యే వరిలో 38 శాతం వరకు, రబీలో 10-15 శాతం వరకు సన్న రకాలు ఉంటాయి. ఇప్పుడు రికార్డు స్థాయిలో, అది కూడా యాసంగిలో 65 శాతం వరకూ ఇంత భారీ ఎత్తున సన్న రకాలు సాగవడం ఇదే తొలిసారని అంటున్నారు. రాష్ట్రంలోని ఉత్తర తెలంగాణలో గణనీయంగా కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ ఉమ్మడి జిల్లాలతోపాటు మెదక్, నిజామాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో యాసంగిలో సన్నాల సాగు చాలా ఏళ్లుగా నిలిచిపోయింది. అయితే ఈ అందుకు విరుద్ధంగాగతంలో పండించే దొడ్డు వరి కన్నా, ఈసారి సన్న రకాలనే సాగు చేస్తుండటం గమనార్హం.



# ఎస్సెమ్మెస్.. క్లిక్‌చేస్తే 'బాధితుల్లు

### రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట సైబర్‌క్రైం కేసు

### అత్యాశలతో బతుకులు ఆవిరి

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** ఆశలు, అత్యాశలే బతుకులను బజారు కీడుస్తాయి. సులభంగా వచ్చే సొమ్ము కంటే కష్టపడి వచ్చినవాటితో సంతృప్తి ఆనందం...అనేది నానుడి చెప్పిన మాటలే ఇందుకు నిదర్శనం... గత కొంత కాలంగా ఒక ఫోన్ ఎసెమ్మెస్ రూ.లక్షలు, కోట్లు వస్తాయని నమ్మి సర్వం కోల్పోతున్నారు. ఏళ్ల తరబడి సంపాదించిదంతా చిన్నపాటి ప్రలోభ ఆశ లొంగి బాధితులుగా మారుతున్నారు. సాధారణ ఉద్యోగులు,ఉన్నతస్థాయి విద్యనభ్యసించేవారే ప్రధానంగా ఉంటున్నారు. లాటరీ, రీచార్జిలు, ఆఫర్‌లంటూ మభ్యపెట్టే సైబర్‌నేరాల వలలో చిక్కి పోలీసులను ఆశ్రయిస్తున్నారు. దీనికి కట్టుబడి లేదా..అంటే లేదని చెప్పాలి... మన అప్రమత్తమే మన భద్రత అని పోలీసులు సైతం ప్రచారం చేస్తూ అవగాహన కల్పిస్తున్నారు. రూ.కోట్లలో చేతులు మారినా..రికవరీ మాత్రం అంతంతే.

**బలహీనతలు..అవసరాలే వారి మోసాలు..**

సామన్య, మద్యతరగతి కుటుంబంలో ఎన్నో ఆశలు, మరెన్నో ఉన్నతస్థాయి ఆలోచనలు, అమాయకత్వంతో సైబర్ నేరస్తులు విసిరే తీపిమాటలు, జనంలో ఆనోటా..ఈనోటా వినే కబుర్లతో సరైందని నమ్మి మోసపోతున్నారు. ఫోన్‌కు వచ్చే మెస్సెజ్‌లన్ని నిజాలు కావని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి. ఏదో ఒక ఎసెమ్మెస్ డబ్బులు ఎలా తీసుకవస్తాయనేవి ఒకసారైనా ఆలోచించారా? అని పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ఆశలు ఉండాలే కానీ... అత్యాశలు జీవితానికి పెను ముప్పుగా మారుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. డబ్బులు ఉచితంగా రావని ప్రజలు మానసికంగా నిర్ణయించుకునేంత వరకు నేరాలను ఆపలేమని సైబర్‌నిపుణులు చెప్పున్నారు.గత నెలలో హైదరాబాద్‌లో ఉంటున్న ఉన్నతవిద్యవంతుడు అయిన ప్రముఖ వైద్యుడు కూడా సైబర్ దాడుకి బాధితుడిగా మారాడు. అయితే ఇతనికి తెలియని నూతన సాంకేతికరంగంపై సరైన అవగాహన లేకపోవడం, డిజిటల్ అరెస్ట్‌లే ప్రధానకారణమని ఫిర్యాదుకాపిలో వివరించాడు. అంతేకాకుండా యువత ఆలోచనలకు అనుగుణంగా వచ్చిన ఎస్ఎంఎస్‌లకు స్పందించడం అనురించడం చేయడంతోనే సమస్యలు తలెత్తుతున్నాయని చెబుతున్నారు.

ఇందులో మహిళలు సైతం ఉన్నారని, లాటరీలు, గిఫ్ట్‌కూపన్‌లకు తలొగ్గి అడిగనదంతా డేటాను ఇచ్చేస్తున్నారని పోలీసుల విచారణలో వెల్లడవుతున్నాయి. ఇలా ఎన్నో రకాలుగా సైబర్‌దాడులు జరుగుతున్నాయి.

**వేలల్లో సైబర్‌క్రైం కేసులు..**

హైదరాబాద్‌తో పాటు సిద్దిపేట, నల్గొండ, యాదగిరిగుట్ట, కరీంనగర్‌తో పాటు ఆయా జిల్లాల్లో సైతం సైబర్ క్రైం కేసులు నమోదవుతున్నాయి. రాష్ట్రస్థాయిలో ఈ ఏడాది సుమారు మూడు వేలకు పైబడే కేసులు ఉన్నాయని సైబర్ క్రైం ఓ పోలీస్ అధికారి తెలిపారు. ముఖ్యంగా రాజదానిలో మరింత అధికంగా ఉన్నాయి. రూ.2వేల నుంచి కోట్ల వరకు నిమిషాల్లో బ్యాంకు ఖాతాలను లూటి చేస్తున్నారు నేరస్తులు. బ్యాంక్ వివరాలు ఎవరికి చెప్పకూడదని, డౌట్‌లు ఉంటే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు. ఖాతా వివరాలు, పిన్‌నెంబర్లు,ఆధార్, పాన్‌కార్డులు షేర్ చేయరాదని పోలీసులు, నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఆన్లైన్ లావాదేవాల్లో పలు జాగ్రత్తలు పాటించడమే కాకుండా అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు. నకిలీఖాతాలను గమనించాలని పేర్కొంటున్నారు.

# 'కల్తీనెయ్యి' కేసులో కదిలిన 'సిట్'

## మరో ఇద్దరు నిందితులు కస్టడీలోకి



**తిరుమల,ఏప్రిల్ 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరా చేసిన కేసులో కీలక సూత్రధారులెవరని తేల్చేవిష యంలో సిబిఐ సిట్ మళ్ళీ దర్యాప్తు ప్రారం భించింది. ఈ కేసులో కల్తీ జరిగిందనే ఆరోప ణలపై భోలేబాబాడెయిరీలో పనిచేసే ఆశిష్‌ను అరెస్టు చేయగా, ఆ డెయిరీకి చెందిన ఫుడ్ జిఎం హారిద్వార్, ఎ12 హారిమోహన్‌లను ఆదివారం సిట్ అధికారులు నెల్లూరు కోర్టునుండి కస్టడీకి తీసుకున్నారు. ఐదురోజుల పాటు వారిని తిరు పతి అలిపిరిలోని టిటిడి భవనంలో విచారణ చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు టెండర్లు, ఎలా కల్తీ చేశారు, ఎవరి ప్రమేయం ఉందనే అంశాలపై ప్రశ్నలు సంధించినా ముభా వంగా సమాధానాలు చెప్పారనేది తెలుస్తోంది. ఇంకా నాలుగురోజులు వారిని కస్టడీలోఉంచుకుని కీలక సూత్రధారులను తేల్చేపనిలో నిమగ్నం కానున్నారు. లడ్డూతయారీలో నెయ్యిసరఫరా చేసిన డెయిరీలు కల్తీచేశాయనే నిర్ధారణకు సిబిఐ సిట్ అధికారులు కూడా వచ్చేశారు. ఈ నేప ధ్యంలో ఈ కేసులో ట్విస్ట్‌ను వీడించి అసలైన వారిని పట్టుకోవాలని దూకుడు పెంచారు. "కల్తీనెయ్యి" కేసులో ఇంకా సస్పెన్స్ ఎందుకో!?

కీలక సూత్రధారులెవరో తేల్చేదెన్నడు?? అనే కథనం రెండురోజుల క్రిందట "వార్త"ప్రధానంగా ప్రచురించింది. గోప్యత పాటిస్తుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కల్తీనెయ్యి సరఫరా చేసిన కేసులో టెండర్లు పిలిచి దక్కించుకుని ,అర్హత సామర్థ్యం లేకపోయినా నెయ్యిసరఫరా చేసేలా సహాకారమందించిన వారెవరని తేల్చడంలో సిట్ అధికారులు ఇప్పటికే ఆధారాలు సేకరించినా మౌనంగా ఉండటం అనుమానాలకు తావిస్తోంది అనే కథనంతో సిట్ అధికారులు కదిలారు. కోర్టులో ఉన్న వారిని సిట్ అధికారులు కస్టడీకి తీసుకున్నారు. ఈ కల్తీనెయ్యి వ్యవహారంలో ఇప్పటికే ఆరుమంది పాత్రధారులను అరెస్టు చేసిన విషయం విదితమే.

# యురేనియం శుద్ధి కట్టడిపై ఓమన్‌లో చర్చలు

## ఇరాన్, అమెరికా ప్రతినిధుల భేటీ

**మస్కట్(ఓమన్), ఏప్రిల్ 27:** యురేనియం శుద్ధి కార్యక్రమం వేగాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఇరాన్‌తో అమెరికా చేపట్టిన మూడో దఫా పరోక్ష చర్చలు ఓమన్‌లో ముగియా.ఇ ఈచర్చల్లో ఎలాంటి సానుకూల ఫలితాలు వచ్చాయి అనే వివరాలు ఇంకా వెల్లడికాలేదు. చర్చల తర్వాత అమెరికా తరపున అధ్యక్షుడు ట్రంప్ పశ్చిమాసియా రాయబారి స్టీవ్ విట్కాఫ్ ఇరాన్



విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చీలు ఓమన్‌నుంచి తమ స్వదేశాలకు వెళ్లిపోయారు.పరస్పర గౌరవం, హామీలకు కట్టుబడేలా ఒప్పందం కుదిరేందుకు రెండుదేశాలు ఆసక్తిచూపించాయి. కీలక ప్రతిపాదనలు సాంకేతిక అభ్యంతరాలు తదిరాలపై మరోదఫా చర్చలుజరుపతామని వచ్చేవారంసైతం సంప్రదింపుల ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. మళ్లీ అత్యున్నతస్థాయి సమావేశంజరుగుతుందని, మే మూడోతేదీ తదుపరి భేటీ ఉంటుందని ఓమన్ విదేశాంగమంత్రి బదల్ అల్ బుసైదీ ప్రకటించారు. గతంలో మస్కట్ రోమ్‌లో ఇలా పరోక్ష చర్చలుజరిగాయి. గతంలో మాదిరిగానే ఈసారి చర్చల్లోకూడా ఓమన్ విదేశాంగమంత్రి బుసైదీ మధ్యవర్తిగా ఉన్నారు. చర్చలకు ముందు విట్కాఫ్ రష్యాలో ఆదేశ అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయ్యారు. చర్చలు మొదలైన సమయంలోనే దక్షిణ ఇరాన్‌లో రచేజీ నౌకాశ్రయంలో శనివారం పేలుళ్లు సంభవించడం గమనార్హం. అర్థశతాబద్ద శతృత్వాన్ని పక్కనబెట్టిమరీ ఇరాన్‌పై కఠిన ఆంక్షలను సడలిస్తామని అందుకు ప్రతిగా అణ్వాయుధంలో ఉపయోగించే యురేనియం శుద్ధివేగాన్ని తగ్గించాలని అమెరికా డిమాండ్‌చేయడం తెలిసిందే. తమ డిమాండ్లను అంగీకరించకపోతే దాడులతో తెగబడతామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. అయితేఅందుకు ధీటుగా బదులిస్తామని ఇరాన్ కూడా ప్రతిస్పందించింది.

# వరుస విజయాలతో ముంబై ఇండియన్స్

## 54 పరుగుల తేడాతో లక్నో సూపర్ జెయింట్స్ ఓటమి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** ఐపీఎల్ 18వ సీజన్ మూడో వారం నుంచి రెచ్చిపోతున్న ముంబై ఇండియన్స్ మరో విజయాన్ని సాధించింది. ఆదివారం వాంఖడే వేదికగా జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జయింట్స్‌ను 54 పరుగుల తేడాతో చిత్తుచిత్తుగా ఓడించింది. తొలుత ఓపెనర్ రియాన్ రికెల్టన్(58), సూర్యకుమార్ యాదవ్(54)ల మెరుపులతో భారీ స్కోర్ చేసిన ముంబై.. ఆ తర్వాత ప్రత్యర్థిని 161కే ఆలౌట్ చేసింది. పేసర్ జస్ప్రీత్ బుమ్రా(422) తన పేస్ పవర్ చూపిస్తూ లక్నో మిడిలార్డర్ కుప్పకూల్చాడు. దాంతో, పరుగులు తేడాతో గెలుపొందిన హార్దిక్ పాండ్యా సేన ఆరో విక్టరీ ఖాతాలో వేసుకుంది. లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లను ఉతికేస్తూ భారీ స్కోర్ చేసింది. ముంబై ఇండియన్స్ బ్యాటర్లు వీరకొట్టుడు కొట్టారు. టాస్ గెలిచిన లక్నో కెప్టెన్ రిషభ్ పంత్ ముంబైని బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. సొంతమైదానంలో ఓపెనర్లు రియాన్ రికెల్టన్(57), రోహిత్ శర్మ(12)లు దూకుడుగా ఇన్నింగ్స్ ఆరంభించారు. లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లను ఉతికేస్తూ ఓపెనర్ రియాన్ రికెల్టన్(58) హాఫ్ సెంచరీతో మెరుపు ఆరంభం ఇవ్వగా 10 ఓవర్లకే ముంబై స్కోర్ 105కు చేరింది. అయితే లక్నో బౌలర్లు పుంజుకొని వరుసగా వికెట్లు తీసినా సూర్యకుమార్ యాదవ్(54) తనవైన షాట్లతో అలరించాడు. ఆఖర్లో నమన్ ధిర్(25 నాటౌట్), కార్బిన్ బాష్(20)లు ధనాధన్ ఆడి ముంబై స్కోర్ 200 దాటించారు. అవేశ్ ఖాన్ వేసిన 20వ ఓవర్లో ఆఖరి బంతిని నమన్ స్టాండ్స్‌లోకి పంపాడు. దాంతో, ముంబై జట్టు నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 215 పరుగులు చేసింది. ప్రిన్స్ యాదవ్ వేసిన 2వ ఓవర్లో రెచ్చిపోయిన రికెల్టన్ 6, 4, 4 బాది తన ఉద్దేశాన్ని చాటాడు. ఆ తర్వాతి ఓవర్లో రోహిత్ సైతం మయాంక్ యాదవ్‌కు చుక్కలు చూపిస్తూ రెండు సిక్సర్లు కొట్టాడు. అయితే పెద్ద షాట్ ఆడబోయి ఆఖరి బంతికి ప్రిన్స్ చేతికి చిక్కాడు. దాంతో, 33 వద్ద ముంబై తొలి వికెట్ పడింది. అయినా సరే రికెల్టన్ జోరు తగ్గించలేదు. ఎడాపెడా బౌండరీలతో విరుచుకుపడి అర్ధ శతకం సాధించాడు. విల్ జాక్స్(29) సైతం రెచ్చిపోవడంతో ముంబై స్కోర్ 10 ఓవర్లకే స్కోర్ 105కు చేరింది. ప్రమాదకరంగా మారిన రికెల్టన్, జాక్స్ జోడిని దిగ్వేశ్ రదీజ విడదీసి లక్నోకు బ్రేక్ ఇచ్చాడు. ఆ కాసేపటికే జాక్స్‌ను ప్రిన్స్ యాదవ్ బౌల్డ్ చేశాడు. వరుసగా రెండు వికెట్లు పడినా సూర్యకుమార్ యాదవ్(54) రాకతో మళ్లీ ముంబై స్కోర్‌బోర్డుకు రెక్కలొచ్చాయి. కెప్టెన్ హార్దిక్ పాండ్యా (5)తో కలిసి ధాటిగా ఆడాడు. కానీ, పాండ్యాను బౌల్డ్ చేసిన మయాంక్ ముంబైని దెబ్బకొట్టాడు. ఆ తర్వాత ప్రిన్స్ వేసిన 16వ ఓవర్లో నమన్ ధిర్(25 నాటౌట్) వరుసగా రెండు ఫోర్లు బాదాడు. అవేశ్ ఖాన్ వేసిన 18వ ఓవర్లో సిక్సర్‌తో సూర్య హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. కానీ, ఆ తర్వాత బంతికే కవర్స్‌లో మార్ష్ చేతికి చిక్కాడు. దిగ్వేశ్ బౌలింగ్‌లో కార్బిన్ బాష్(20) 6, 4 కొట్టగా.. నమన్ సిక్సర్ బాది ముంబై స్కోర్ 200 దాటించాడు. అవేశ్ వేసిన 20వ ఓవర్లో 13 రన్స్ రావడంతో ముంబై ప్రత్యర్థికి 216 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించ గలిగింది.

ఇక ముంబై నిర్దేశించిన 216 పరుగుల ఛేదనలో లక్నోకు శుభారంభం లభించలేదు. ధాటిగా ఆడారు. బౌల్ట్ వేసిన తొలి ఓవర్లో రెండు ఫోర్లు బాదిన ఎడెన్ మర్క్‌రమ్(9) .. జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో పెద్ద షాట్‌కు యత్నించి వెనుదిరిగాడు. 18 పరుగుల వద్ద మొదటి వికెట్ పడినా లక్నో స్కోర్ వేగం తగ్గలేదు. నికోలస్ పూరన్(27) తన మార్క్ విధ్వంసాన్ని కొనసాగించాడు. దీపక్ చాహర్ వేసిన 6వ ఓవర్లో హ్యాట్రిక్ సిక్సర్లతో చెలరేగాడు. దాంతో, లక్నో వికెట్ నష్టానికి 60 పరుగులు స్కోర్ చేసింది. కానీ, ఆ తర్వాత బంతి అందుకున్న విల్ జాక్స్(218) డేంజరస్ పూరన్, పంత్(4)లను పెవిలియన్ చేర్చాడు.వరుసగా రెండు కీలక వికెట్లు పడిన లక్నోను ఆయుష్ బదోని(35), మార్ష్(34)లు ఆదుకున్నారు. అయితే.. మార్ష్‌ను ఔట్ చేసిఈ జోడీని విడదీసిన బౌల్ట్ లక్నోను కష్టాల్లోకి నెట్టాడు. బౌల్ట్ బౌలింగ్‌లో జాక్స్‌కు సులువైన క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు ఆయుష్. ఆ కాసేపటికే ఇంప్యాక్ట్ ప్లేయర్ డేవిడ్ మిల్లర్(24)ను బుమ్రా డగౌట్‌కు పంపాడు. అబ్దుల్ సమద్(2)ను బౌల్డ్ చేసి నాలుగో వికెట్ సాధించాడు బుమ్రా. అంతే అక్కడితో లక్నో ఓటమి ఖరారైంది. బౌల్ట్ 20వ ఓవర్లో దిగ్వేశ్ రథీని బౌల్డ్ చేయడంతో లక్నో 161కే ఆలౌటయ్యింది. దాంతో, 54 పరుగులతో గెలుపొందిన ముంబై పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి దూసుకెళ్లింది.

# కలప లారీలో 30 కిలోల గంజాయి

## లారీతోపాటు ముగ్గురు అరెస్ట్

### రూ.15 లక్షల విలువైన సరకు స్వాధీనం

**సారపాక, ప్రభాతవార్త :** రానురాను గంజాయి అక్రమరవాణాదారుల ఆగడాలు శృతి మించి పోతున్నాయి. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు మూడు రాష్ట్రాలకు అనుసంధానంగా భద్రాచలం చెక్‌పోస్టు వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు చేశారు. పోలీసుల నిఘా నేత్రాన్ని తప్పించు కునేందుకు గంజాయి స్మగ్లర్లు తమ దైన శైలీలో ఎత్తుగడ వేస్తున్నారు. ఎలాగైనా సరే భద్రాచలం చెక్‌పోస్టు దాటించడమే లక్ష్యంగా పెట్టుకుని శతవిధాల సమాలోచన చేస్తున్నారు. చెక్‌పోస్టు దాటిస్తేచాలు ... ఆ తరువాత మమ్మల్ని ఆపడం అసాధ్యం అనుకున్నారో ఏమో..! భద్రాచలం బ్రిడ్జి దాటిన వెంటనే ఐటీసీకు వచ్చే లారీలను ఎంచుకున్నారు. అనుకున్నదే తడువుగా రంగంలోకి దిగి లారీ డ్రైవర్‌లను తమ సామధాన దండోపాయాలతో మచ్చిక చేసుకుని భద్రాచలం చెక్‌పోస్టును దాటిస్తున్నారు. స్మగ్లర్ల ఎత్తుగడలను పసిగట్టిన టాస్క్‌ఫోర్, ఎక్సైజ్ శాఖ



అధికారులు ఆదివారం తమదైన శైలీలో అడ్డుకట్ట వేశారు.భద్రాచలం ఐటిసి కంపెనీ పార్కింగ్ యాడ్‌లో లారీలో నుంచి భారీ ఎత్తున గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే .. ఐటిసి పేపర్ మిల్లు కోసం అవసరమైన ముడిసరుకు కర్రను తీసుకు వస్తున్న లారీ డ్రైవర్ శివ అనే వ్యక్తి ఒరిస్సా నుంచి గంజాయిని తీసుకొస్తున్న అర్జున్‌ను ఎక్కించుకొని భద్రాచలం తీసుకువచ్చాడు. ఈ సమాచారాన్ని పసిగట్టిన హైదరాబాద్ ఎస్టిఎఫ్ బిటీం ఎస్సై బాలరాజు, మిగతా సభ్యులు కలిసి ఐటిసి పార్కింగ్ యార్డులో నిలిచి ఉన్న లారీని తనిఖీలు చేయగా ... అందులో 30 కేజీల గంజాయి పట్టుబడింది. డ్రైవర్ శివతో పాటు గంజాయిని ఒరిస్సాకు చెంది నటువంటి అర్జున్ గంజాయి వ్యాపారి కలిసి పలుమార్లు ఒడిశా నుంచి గంజాయిని తీసుకువచ్చి భద్రాచలంలో అమ్మకాలు చేపట్టినట్లు విచారణలో నిందితులు వెల్లడించారు.ఎప్పటి లాగానే ఈసారి కూడా తీసుకువచ్చినటువంటి గంజాయిని ఎస్టిఎఫ్ పోలీసులు పట్టుకోవడంతో గంజాయి అక్రమ రవాణా దారుల గుట్టురట్టు అయింది. పట్టుకున్న గంజాయి విలువ రూ. 15 లక్షలు, సీజ్ చేసినటువంటి లారీ విలువ రూ.20 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. డ్రైవర్ శివ, గంజాయిని తీసుకొచ్చిన అర్జున్, మరో వ్యక్తి ప్రహ్లదును గంజాయిని, లారీని భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఎస్సై బాలరాజు తెలి పా రు. గంజాయి పట్టుకున్నటువంటి ఎస్టిఎఫ్ బిటీం ను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి.వి.కమలహాసన్‌రెడ్డి, బిటీం ఇన్‌చార్జ్ ప్రదీప్‌రావు అభినందించారు.

# ఆపరేషన్ కగార్‌ను తక్షణమే ఆపేయండి

## నక్సలైట్లతో చర్చలు జరపండి

### కేంద్రానికి లేఖ రాస్తా : ఎల్కతుర్తి బిఆర్ఎస్ సభలో కెసిఆర్ వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 27:** ఛత్తీస్‌గఢ్ అడవుల్లో చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపేసి.. నక్సలైట్లతో చర్చలు జరపాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ డిమాండ్ చేశారు. మిలటరీ ఉందని చెప్పి యువకులను, గిరిజనులను ఊచకోత కోయడం సరికాదన్నారు. ఎల్కతుర్తి బీఆర్ఎస్ సభలో కేసీఆర్ మాట్లాడుతూ.. ఇక బీజేపీ కథ.. 11 ఏండ్లు అయే రాజ్యం చేయబట్టి.. తెలంగాణకు 11 రూపాయాలు ఇచ్చింద్రా.. వట్టిదే బొబ్బ.. భభ్రాజమానం భజగోవిందం.. శుష్కప్రియాలు శూన్యహస్తాలు తప్ప.. ఏం ఇవ్వలేదు. దేశ వ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలు పెడితే ఒక్కటి కూడా తెలంగాణకు ఇవ్వలేదు. ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వలేదు. ఏం ఇవ్వకుండా ఉల్టా మనవే ఖమ్మంలో ఏడు మండలాలు గుంజుకున్నరు. సీలేరు ప్రాజెక్టు గుంజుకున్నరు. ప్రత్యేక రాష్ట్రం వచ్చిందని తెలంగాణోళ్లు సంతోషపడితే.. తల్లిని చంపి బిడ్డను బతికించిండ్రు అని నరేంద్ర మోదీ మాట్లాడుతడు.. ఒక్కసారి కాదు.. ఎన్నోసార్లు అంటడు అని కేసీఆర్ మండిపడ్డారు. బీజేపీ అంటే ఒకటి జ్ఞాపకం వచ్చింది.. ఇవాళ కేంద్ర ప్రభుత్వం కగార్ అనే ఆపరేషన్ పేరు మీద ఛత్తీస్‌గఢ్ యువకులను గిరిజనులను ఊచకోత కోస్తున్నరు.. ధర్మం కాదు అది. ఇవాళ ఏమవుతున్నది.. ఇవాళ ప్రభుత్వం దగ్గరకు వచ్చి చర్చలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని నక్సలైట్లు ప్రతిపాదన పెడుతున్నరు. ఈ సందర్భంగా నేను కోరుతున్నా.. కేంద్ర ప్రభుత్వాన్ని. బలమున్నది అని సంపుకుంట పోవుడు కాదు.. అది ప్రజాస్వామ్యం కాదు.. ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపేయండి. నక్సలైట్లను పిలిచి డెమోక్రాటిక్ స్పేస్ ఇచ్చి చర్చలు జరపండి. వాళ్లు ఏం మాట్లాడుతారో చూడండి. అది కూడా నల్లనా తెల్లనా దేశం ముందుకు రాని. కానీ అట్ల కాదు మొత్తం ఏరిపారేస్తాం.. కోసిపారేస్తాం.. నరికిపారేస్తాం అంటే.. మిలటరీ మీ దగ్గరున్నది కొడుతరు. కానీ ప్రజాస్వామ్యం అనిపించుకోదు. ఈ మాట మీద ఢిల్లీకి ఉత్తరం పంపిద్దాం.. మీ అందరి చప్పట్లతో కేంద్రానికి పంపుదాం అని కేసీఆర్ పేర్కొన్నారు.

# పహాల్గాం ఉగ్రదాడిలో వెలుగుచూసిన మరో కోణం

## పర్యాటకుల రాకపోకలను గుర్తించేందుకు 22 గంటలపాటు ట్రెక్కింగ్ చేసిన ఉగ్రవాదులు

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన పహాల్గాం ఉగ్ర దాడిలో మరో కోణం వెలుగు చూసింది. ఈ నెల 22వ తేదీన బైసరిన్ లోయలో జరిగిన ఈ దారుణంలో ఇద్దరు విదేశీ పర్యాటకులతో పాటు 28 మంది మరణించడం తెలిసిందే. భారత్‌కు చెందిన ఆదిల్ హుస్సేన్ థోరక్‌తో పాటు ముగ్గురు పాక్ ఉగ్రవాదులతో కలిసి ఈ దారుణానికి ఒడిగట్టడం విదితమే. ఉగ్రవాదులు ఈ దాడులకు పాల్పడడానికి నెల రోజుల నుంచి రెక్కీ నిర్వహించినట్లు ఈ కేసును విచారిస్తున్న జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) తేల్చింది. ఇందులో భాగంగా పర్యాటకుల మాదిరిగా నలుగురు ఉగ్రవాదులు ట్రెక్కింగ్ సూట్లు ధరి ంచి వారితో కలిసి 22 గంటల పాటు ట్రెక్కింగ్ చేసినట్లు ఎన్ఐఎ తేల్చింది. పర్యాటకులు ఎక్కడ ఎక్కువగా వుంటారు...? వారిని సుల భంగా ఎలా టార్గెట్ చే యవచ్చు...? దాడి తరువాత సులభంగా ఎలా తప్పించుకోవచ్చు...? అనే అంశాలను క్షుణ్ణంగా తెలుసుకునేందుకు వీలుగా నలుగురు ఉగ్రవాదులు ట్రెక్కింగ్ చేసి నట్లు తాజాగా వెలుగు చూసింది. ట్రెక్కింగ్ చేసేందుకు వచ్చిన నలుగురు ఉగ్రవాదులు కాలి నడకన ఇక్కడికి ఆయుధాలు లేకుండా సాధారణ పౌరుల వలే తిరిగా రని ఎన్ఐఎ తేల్చింది.

ఈ క్రమంలో ఉగ్రవాదులు స్థానిక పర్యాటకుడి నుంచి రెండు సెల్‌ఫోన్లు దొంగిలించి వీటి ద్వారా తమ దాడులకు సంబంధించిన పథకా లు అమలు చేసినట్లు ఎన్ఐఎ విచారణలో తేలింది. పర్యాటకులపై దాడి తరువాత ముందుగా ఎంచుకున్న అటవీ మార్గంలో ఉగ్రవాదులు పారిపోయారని, తమ ఆయుధాలను ఇదే ప్రాంతంలో పడవేసి వుంటారని ఎన్ఐఎ భావిస్తోంది. ఉగ్రవాదులు పారిపోయిన మార్గాన్ని గుర్తించిన భద్రతా బలగాలు, వారు వాడిన ఆ యుధాలను ఇంకా గుర్తించలేదు. వాటి కోసం గాలిస్తున్నారు. ఈ దాడికి కారకులైన నలుగురు ఉగ్రవాదులకు స్థానికంగా కొందరు సహకరించి వుంటారని భావిస్తు న్న పోలీసులు వీరెవరన్నదీ ఆరా తీస్తున్నారు.

# సత్వరం ఎస్సీ, ఎస్టీ సెల్ పోలీస్ స్టేషన్లకు డిఎస్పీలు

## మే 5న చలో విజయవాడ

### రాష్ట్ర బహుజనసేన అధ్యక్షుడు చందు


**చిత్తూరు రూరల్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం 2024 సంవత్సరంలో గుట్టు చప్పు డు కాకుండా 98 మంది ఎస్సీ, ఎస్టీ సెల్ పోలీస్ స్టేషన్ల డిఎస్పీ పోస్టులను రద్దు చేసిందని రాష్ట్ర బహుజనసేన అధ్యక్షులు చందు ఆరోపిం చారు. ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఆయన విలేకరు లతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సెల్ పోలీస్ స్టేషన్ డిఎస్పీలు ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంను పక్కాగా అమలు చేయడంతో పాట ఎస్సీ, ఎస్టీ బాధిత వర్గాలకు మెరుగైన సత్వర న్యాయం అందించడానికి, చట్టంను పటిష్టంగా అమలు చేయడానికి జస్టిస్ పున్నయ్య కమీషన్ సిఫార్సుల మేరకు 2014 సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ సెల్ పోలీసు స్టేషన్ డిఎస్పీల వ్యవస్థ ఏర్పాటు అయ్యిందన్నారు. గత ప్రభుత్వం 2024 సంవత్సరంలో ఈ వ్యవస్థను రద్దు చేసినప్పటికి ఆపై రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రభఉత్వానికి ఈ విషయం తెలిసినప్పటికీ దీని గురించి ఏ మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్క రించకుండా చట్టంను నీరుకార్చేలా ప్రభుత్వం వ్యవహారిస్తే తిరుగుబాటు ఉద్యమం తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ విషయంపై మే 5వ తేదీన ఎస్సీ, ఎస్టీ సంఘాలు, ఇతర ప్రజా సంఘాలు, కలిసివచ్చే రాజకీయ పార్టీలతో కలిసి విజయవాడ నడిబొడ్డున మహాధర్నా కార్యక్రమంను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర బహుజనసేన కార్యదర్శి గోవిం దప్ప, చిత్తూరు జిల్లా అధ్యక్షులు సతీష్, ఉపాధ్యక్షులు కుమార్, నాయకులు హరివర్ధన్, బాలు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


# ఎస్వీప్రాణదానం ట్రస్ట్‌కు భారీ విరాళాలు

## ఇద్దరు దాతలు రూ.2కోట్లు అందజేత

**తిరుమల,ఏప్రిల్ 27ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న వివిధ ట్రస్టులకు దాతలు భారీగా విరాళాలందిస్తున్నారు. ఆదివారం ఉదయం సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్)క్రింద 1.50కోట్ల రూపాయలు చెక్కును అందించారు. ఉదయం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరికి ఆ బ్యాంకు సంస్థ జోనల్ హెడ్ కె.ధారాసింగ్‌నాయక్, రీజనల్ హెడ్ ఈ.వెంకటే శ్వర్లు ఈ విరాళాలను అందజేశారు.

**రూ.50లక్షలు ఆపన్నహృదయ పథకానికి:** అలాగే తమిళనాడు చెన్నైకి చెందిన పొన్ ప్యూర్ కెమికల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎండి ఎం.పొన్నుస్వామి, ఈడి ఎంపి సూర్యప్రకాశ్ 50లక్షలు రూపాయలు చెక్కును ఆదివారం అందజేశారు. ఈ విరాళాలను వెంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్‌లో బాగంగా వెంకటేశ్వర ఆపన్నహృదయ పథకానికి వినియోగించాలని దాత టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరిని కోరారు.





# హైదరాబాద్ నగరానికి నీటిగండం

## మే మొదటి వారంలో పంపింగ్ ప్రక్రియ ప్రారంభం

### నీటిని పొదుపుగా వాడుకోవాలంటూ సూచన

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** నగరానికి నీటి ఎద్దడి పొంచి ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు మండు తుండడంతో రిజర్వాయర్లలో నీటి మట్టాలు పడిపోతున్నాయి. గడిచిన 15 రోజులుగా వివిధ రిజర్వాయర్‌లలో నీటి మట్టాలు ఘణనీయంగా తగుముఖం పట్టాయి. దీంతో నగరానికి నీటిని సరఫరా చేస్తున్న కృష్ణా, గోదావరి రిజర్వాయర్లలో ఆశించిన స్థాయిలో నీటి మట్టాలు లేవు. ప్రజలకు తాగునీటిలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు రిజర్వాయర్ల వద్ద పంపింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లు అధికారులు చేపట్టారు. కృష్ణాకు సంబంధించి నాగార్జున సాగర్ వద్ద మే మొదటి వారంలో పంపింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లు చేస్తుండగా, గోదావరి వద్ద మే నెలాఖరుకుగానీ, జూన్ మొదటి వారంలో పంపింగ్ ప్రక్రియను అధికారులు చేపట్టనున్నారు. గత యేడాదితో పోలిస్తే కృష్ణ, గోదావరి రిజర్వాయర్లలో నీటి మట్టాలు కొంత మేర మెరుగ్గా ఉన్నప్పటికీ ఎండలు మండిపోతుండడంతో నీటి మట్టాలు రోజురోజుకు పడిపోతున్నాయి. ఈ నేపథ్యంలో నగరానికి నీటి సరఫరా ఇబ్బందులు రాకుండా ఉండేందుకు పంపింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు. గత యేడాది జూన్ నెలలో పంపింగ్ ప్రక్రియకు ఏర్పాటు చేయగా, ప్రస్తుతం సంవత్సరం మే మొదటి వారం నుంచి పంపింగ్‌కు అధికారులు సిద్ధం చేసారు. ఇప్పటికే నగరంలో నీటిని పొదుపుగా వాడుకోవాలంటూ అధికారులు ప్రచారం చేస్తున్నారు. నీటిని వృధా చేసినా, నల్లాలకు మోటార్లు బిగించిన అధికారులు జరిమానాలు విధిస్తున్నారు. రిజర్వాయర్లలలో నీటి మట్టాలు రోజురోజుకు పడిపోవడమే ప్రధాన కారణమంటూ అధికారులు అంటున్నారు. అందుకే నీటిని వృధా కాకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొంటున్నారు. నాగార్జున సాగర్‌లో నీటి మట్టం 510 అడుగులకు పడిపోయినప్పుడు అత్యవసర పంపింగ్ చేపడతామని తెలిపారు. కనీసం డ్రా చేసే లెవల్ 590 అడుగులుగా ఉంది. హైదరాబాద్ రోజుకు రోజుకు 581 మిలియన్ గ్యాలెన్ల నీరు అవసరం అవుతుండగా, ప్రస్తుతం కృష్ణా మూడు దశల నుంచి 270 ఎంజిడిల నీటిని తీసుకుంటున్నారు. గోదావరి ప్రాజెక్టు ఎల్లంపల్లి నుంచి ప్రతి రోజు 183 ఎండిజిటల నీటిని తీసుకుంటున్నాం. దాదాపు రెండు మూడు నెలల పాటు కృష్ణ నుంచి పంపింగ్ ద్వారా నీటిని తీసుకోనున్నారు. గత యేడాది నాగార్జున సాగర్ నీటి మట్టం 505 అడుగులు ఉండగా, శ్రీశైలం వద్ద 808 అడుగులు ఉండగా, ప్రస్తుతం నాగార్జునసాగర్ వద్ద 514, శ్రీశైలం వద్ద 815 అడుగులు ఉన్నాయి. సాధారణంగా వర్షాలు కురిసి సాగర్‌లోకి కొత్త నీటి రావడం ఆగస్టు నుంచి ప్రారంభం అవుతుంది. ఈ నేపథ్యంలో వర్షాలు కురిసి, పరిస్థితులు మెరుగుపడే వరకు పంపింగ్ ప్రక్రియ తప్పదు.

**గత యేడాది నుంచి..**

2016లో పంపింగ్ ప్రక్రియను చేపట్టారు. ఆ తరువాత 2024లో జూన్‌లో, ప్రస్తుత సంవత్సరం మే నెలలో పంపింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నారు. హైదరాబాద్ మహానగరానికి తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యలుగా పంపింగ్ కోసం అన్ని ఏర్పాట్ల చేస్తున్నామని అధికారులు పేర్కొంటున్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ గరికపాటి శివకు జాతీయ అవార్డు

**విజయవాడ, ఏప్రిల్ 27,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక సేవకుడు, సీనియర్ జర్నలిస్ట్ గరిక పాటి శివను నేషనల్ యూనియన్ ఆఫ్ జర్న లిస్ట్స్ (ఇండియా) న్యూఢిల్లీ సంఘం ఘనంగా సత్కరించింది. రాజస్థాన్ రాష్ట్రం బికనీర్ లో దేశం శాంతి,ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మీడి యా సంఘటితంగా పోరు నిర్వహణ, జర్న లిస్టులపై దాడులు, వారికి నెలవారి పెన్షన్లు, వైద్యసేవలకు పరిమిత తొలిగింపు, పాత్రికే యులపై దాడు వంటి అంశాలపై జాతీయ కార్యవర్గ సమావేశంలో చర్చించారు.ఈ సమావేశంలో సామాజికంశాలపై ఎలక్ట్రానిక్ రంగంలో పరిష్కారాన్ని నిర్దేశించే కథనాలను అందించినందుకు శివకు అవార్డును అందిం చారు.ఎన్ యూ జే (ఐ) సంఘ జాతీయ అధ్య క్షుడు సురేష్ శర్మ, సెక్రటరీ జనరల్ త్రివిధ నారాయణ , మహిళా కార్యదర్శి అభినయ నిఘాయన్ చేతులమీదుగా రాజస్థాన్ సాంప్ర దాయంలో శివను ఘనంగా సన్మానించారు. సంఘ జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్ర మంలో సంఘ జాతీయ ఉపాధ్యక్షుడు బడే ప్రభాకర్, సింహాద్రి కృష్ణ ప్రసాద్, బద్దం సుమలత తదితరులు పాల్గొన్నారు.

# పది కాలాలు గుర్తుండే సినిమాను అందించాం

## 'సారంగపాణి జాతకమ్ సక్సెస్ మీట్‌లో దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ..

సెన్సిబుల్ డైరెక్టర్ ఇంద్రగంటి మోహనకృష్ణ, నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ సక్సెస్ ఫుల్ కాంబోలో వచ్చిన మూడో చిత్రం 'సారంగపాణి జాతకమ్ . శ్రీదేవీ మూవీస్ బ్యానర్ మీద నిర్మించిన ఈ చిత్రంలో ప్రియదర్శి, రూపా కొడవయూర్ జంటగా నటించారు. ఏప్రిల్ 25న విడుదలైన ఈ సినిమాకి మంచి ఆదరణ లభిస్తోంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ ఆదివారం (ఏప్రిల్ 27) నాడు ఫన్‌టాస్టిక్ సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఇంద్రగంటి మోహనకృష్ణ మాట్లాడుతూ , శివలెంక కృష్ణ ప్రసాద్‌తో నేను ఇది వరకు 'సమ్మోహనమ్, జెంటిల్ మెన్ చిత్రాలు చేశాను. ఇప్పుడు 'సారంగపాణి జాతకమ్ చేశాం. ఈ మూడు చిత్రాలు కూడా గొప్పవే. ప్రేక్షకులు పది కాలాలపాటు గుర్తు పెట్టుకునే సినిమాలు మా కాంబినేషన్‌లో వచ్చాయి. ఈ సినిమాను బ్లాక్ బస్టర్ హిట్ చేయాలని కోరుకుంటున్నాను. ప్రియదర్శి ఈ సినిమాలో అద్భుతంగా నటించారు. వైవా షార్ట్ ఫిల్మ్‌ను మా ఇంట్లో ఎప్పుడూ చూస్తూనే ఉంటాం. మంత్ ఆఫ్ మధు చూసినతరువాత హర్షను మరింత వాడుకోవాలని అనుకున్నాను. రూపా అద్భుతమైన నటి. ఇది నా కెరీర్‌లో స్పెషల్ మూవీ కానుంది. ఈ చిత్రాన్ని తీసే క్రమంలో తోడ్పడిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్ అన్నారు.

ప్రియదర్శి మాట్లాడుతూ. 'సారంగపాణి జాతకమ్ టీంతో పని చేయడం నా అదృష్టం. నాకు ఈ అవకాశాన్ని ఇచ్చిన నా గురువు ఇంద్రగంటి మోహనకృష్ణ గారికి థాంక్స్. ఇలాంటి గొప్ప సినిమాలను గత 30 ఏళ్లు నిర్మిస్తూ ఉన్న నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ గారికి థాంక్స్. గొప్ప చిత్రాల లిస్ట్‌లో శివలెంక కృష్ణ ప్రసాద్ గారి పేరు.. ఆయన తీసిన సినిమాల పేర్లు ఉంటాయి.. అందులో ఎక్కడో చోట నా పేరు కూడా ఉంటుందని గర్వంగా ఉంది. రూప అద్భుతంగా నటించారు. వెన్నెల కిషోర్, వైవా హర్షలతో మళ్లీ కలిసి పని చేయాలని ఉంది. మా కోసం మళ్లీ సీక్వెల్ రాయండి (నవ్వుతూ). మాకు అండగా నిలిచిన డైరెక్షన్ టీంకు థాంక్స్. సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్. మాకు ఇంతగా సపోర్ట్ చేసిన మీడియాకు థాంక్స్. కోర్ట్ తరువాత మళ్లీ అందమైన సారంగపాణి జాతకం ఓ వరంలా దొరికిందిఅన్నారు.

నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, 'సారంగపాణి జాతకం' సినిమాను ఆదరిస్తున్న మీడియాకి, ప్రేక్షకులకు థాంక్స్. ఈ చిత్రాన్ని ఎంతో కష్టపడి, ఇష్టపడి చేశాం. ఈ సినిమాను థియేటర్లో ఎంజాయ్ చేస్తేనే బాగుంటుంది. ఫ్రెండ్స్,



ఫ్యామిలీతో కలిసి సినిమాను చూస్తే వచ్చే కిక్కు వేరేలా ఉంటుంది. ఈ చిత్రం ముమ్ముందు మరింత పెద్ద విజయాన్ని సాధిస్తుందని నమ్మకంగా ఉంది. మా సినిమా టీజర్‌ను రిలీజ్ చేసిన విజయ్ దేవరకొండకి, ట్రైలర్ రిలీజ్ చేసిన నానికి, సినిమా విడుదల తర్వాత ఫోన్ చేసి అభినందించిన సాయి ధరమ్ తేజ్, శ్రీ విష్ణులకు థాంక్స్. అన్నారు. రూపా కొడవయూర్ మాట్లాడుతూ.. .'సారంగపాణి' చిత్రంలో అందరూ సీనియర్ యాక్టర్లే ఉన్నారు. ఇలాంటి వారందరితో కలిసి పని చేసే అదృష్టం నాకు వచ్చింది. ఇంద్రగంటి గారి డైరెక్షన్ అంటే నాకు చాలా ఇష్టం. నా కల నెరవేరినట్టుగా అనిపిస్తోంది. సెట్‌లో ఇంద్రగంటి గారు అందరినీ ఎంతో గౌరవంగా, ప్రేమగా చూసుకుంటారు. 'సారంగపాణి జాతకమ్ చిత్రానికి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. మైథిలీ పాత్రతో అందరూ కనెక్ట్ అవుతున్నారు. దర్శితో నటించడం ఆనందంగా ఉంది. వెన్నెల కిషోర్, వైవా హర్ష కామెడీని అందరూ ఎంజాయ్ చేస్తున్నారు. మా సినిమాను మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

శ్రీనివాస్ అవసరాల మాట్లాడుతూ. ఇంద్రగంటి మంచి రచయిత, దర్శకులు. దర్శి ఆల్ రౌండర్ నటుడు. రూపా అద్భుతంగా నటించారు. వెన్నెల కిషోర్ స్క్రీన్ మీద కనిపిస్తే చాలు థియేటర్లో అరుపులే. హర్ష నటన అంటే నాకు చాలా ఇష్టం. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన కృష్ణ ప్రసాద్ గారికి థాంక్స్ అన్నారు. వెన్నెల కిషోర్ మాట్లాడుతూ, ఇంద్రగంటి గారి సినిమా అంటే కారెక్టర్ అడగకుండా చేసేయాలి.. శివలెంక సినిమా అంటే కళ్లు మూసుకుని చేసేయాలి అని అన్నారు.

కోలీవుడ్ స్టార్ సూర్య కథానాయకుడిగా కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'రెట్రో'. పూజా హెగ్డే కథానాయిక. ఈ చిత్రం, మే 1వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. తెలుగునాట ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని పంపిణీ చేస్తుండటం విశేషం. 'రెట్రో' ప్రీ రిలీజ్ వేడుక ఘనంగా జరిగింది. ప్రముఖ కథానాయకుడు విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్య అతిథి, ప్రముఖ కథానాయకుడు విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, ముందుగా పహల్గాం బాధితులకు నివాళులు. సూర్య అన్న మూవీ ప్రమోషన్ కోసం నేను ఇక్కడికి రావడం సంతోషంగా ఉంది. నటుడిగా సూర్య అన్న అంటే నాకెంతో ఇష్టం. ఆయన సినిమాల ఎంపిక మిగతా నటుల్లో స్ఫూర్తి నింపేలా ఉంటుంది. రెట్రోతో సూర్య అన్న మరో ఘన విజయాన్ని అందుకోవాలని కోరుకుంటున్నాను. అగరం ఫౌండేషన్ ద్వారా సూర్య అన్న ఎందరో విద్యార్థులకు అండగా నిలబడుతున్నారు. ఆయన స్ఫూర్తితో నేను కూడా విద్యార్థులకు సాయం చేయాలి అనుకుంటున్నాను. మే 1న విడుదలవుతున్న రెట్రో సినిమాని అందరూ చూసి ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నాను. అన్నారు. చిత్ర కథానాయకుడు సూర్య మాట్లాడుతూ, ముందుగా పహల్గాం బాధితులకు నివాళులు. రెట్రో వేడుకకు విచ్చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. కార్తీక్ సుబ్బరాజ్ సినిమాలు ప్రత్యేకంగా ఉంటాయి. రెట్రో ట్రైలర్ మీ అందరికీ నచ్చింది అనుకుంటున్నాను. ప్రకాష్ రాజ్, జోజు జార్జ్, జయరామ్ గారు, నాజర్ గారు లాంటి సీనియర్ నటులతో స్క్రీన్ షేర్ చేసుకోవడం హ్యాపీగా ఉంది. పూజ హెగ్డే నాకంటే ఎక్కువగా సినిమాని ప్రమోట్ చేస్తోంది. మీరు ట్రైలర్‌లో చూసినట్టుగానే.. లవ్, కామెడీ, యాక్షన్, ఇంటెన్సిటీ అన్నీ సినిమాలో ఉంటాయి. మే 1న విడుదలవుతున్న రెట్రో మీ అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాన్ను అన్నారు.

# ఘనంగా 'రెట్రో ప్రీ రిలీజ్ వేడుక



అతిథి, ప్రముఖ దర్శకుడు వెంకీ అట్లూరి మాట్లాడుతూ, "ఇక్కడ చాలామంది సూర్య అభిమానులున్నారు. వారిలో నేను కూడా ఉన్నాను. గజినీ సినిమా చూసి.. ఒక సినిమా ఇలా కూడా ఉంటుందా? ఒక నటుడు ఇంత కష్టపడతారా? అనుకున్నాను. నేను సినీ పరిశ్రమలోకి రావాలి అనుకుంటున్నప్పుడు చూసిన సినిమా అది. సూర్యఎన్నో గొప్ప సినిమాలు చేశారు. ఇప్పుడు రెట్రోతో వస్తున్నారు. కార్తీక్ సుబ్బరాజ్ మేకింగ్ కొత్తగా ఉంటుంది. ఇలాంటి ట్రైలర్ కట్ నేనెప్పుడూ చూడలేదు. సినిమా కూడా ఇదే స్థాయిలో ఉంటుందని భావిస్తున్నాను. మే 1న విడుదలవుతున్న రెట్రో పెద్ద బ్లాక్ బస్టర్ అవ్వాలని కోరుకుంటూ, టీం అందరికీ ఆల్ ది బెస్ట్ అన్నారు. ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, "తెలుగులో రెట్రో సినిమాని విడుదల చేసే అవకాశమిచ్చిన సూర్యకి ధన్యవాదాలు. మిమ్మల్ని ఈ తరహా సినిమాలో చూడాలని తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఈ వేడుకకు విచ్చేసిన విజయ్ దేవరకొండకి, సోదరుడు వెంకీ అట్లూరికి థాంక్స్. అన్నారు. చిత్ర సహ నిర్మాత కార్తికేయన్ సంతానం మాట్లాడుతూ, "2 డీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ తో కలిసి ఈ సినిమా నిర్మాణంలో భాగం కావడం సంతోషంగా ఉంది. మాటీం అందరికీ ఈ సినిమా ప్రత్యేకమైనది. అందరం ఎంతో కష్టపడి పనిచేశాము. సూర చాలా మంచి మనిషి. ఆయన నుంచి ఎన్నో గొప్ప విషయాలు నేర్చుకున్నాను. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విజయ్ దేవరకొండకి, వెంకీ అట్లూరికి ధన్యవాదాలు అన్నారు.

# 'హిట్3 లో చాలా ఇంట్రస్టింగ్ క్యారెక్టర్ చేశాను: హీరోయిన్ శ్రీనిధి శెట్టి

నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ కేస్. శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటించింది. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమా, నాని యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. ఈ చిత్రం, టీజర్, ట్రైలర్ పాటలతో విడుదలకు ముందే దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. మూవీ మే 1న పాన్ ఇండియాగా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీనిధి శెట్టి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.



**ఈ సినిమాలో మీ క్యారెక్టరైజేషన్ ఎలా ఉండబోతుంది?**

ఇందులో మృదుల అనే పాత్రలో కనిపిస్తాను. అర్జున్ సర్కార్ క్యారెక్టర్ ఎలా ఉంటుందో మీరు టీజర్ ట్రైలర్‌లో ఆల్రెడీ చూశారు. ఇంటెన్స్ వైలెన్స్‌తో కూడిన క్యారెక్టర్ అది. వైలెన్స్‌తో పాటు ఆ క్యారెక్టర్‌లో చాలా యాంగిల్స్ ఉంటాయి. అర్జున్ సర్కార్‌కి డిఫరెంట్‌గా ఉండే క్యారెక్టర్ మృదుల. అర్జున్ సర్కార్ మృదుల మాట తప్పితే ఇంకెవరి మాట కేర్ చేయరు. మృదుల ఇండిపెండెంట్ క్యారెక్టర్. ఆ క్యారెక్టర్ లో కొన్ని లేయర్స్ ఉన్నాయి. చాలా ఇంట్రెస్టింగ్ క్యారెక్టర్ అది. మీరు సినిమా చూస్తున్నప్పుడే పూర్తిగా తెలుసుకోవాలి.

**ఈ కథలో మీ పాత్రకు ఎలాంటి ప్రాధాన్యత ఉంటుంది?**

నిజానికి ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్స్‌లో హీరోయిన్ పాత్రకు అంత ప్రాధాన్యత ఉండదు. కానీ డైరెక్టర్ శైలేష్ కొలను బ్రిలియంట్ రైటర్. మీరు హిట్, హిట్ 2 సినిమాలు గమనిస్తే ఒక్కొక్క సినిమాకి హీరోయిన్ క్యారెక్టరైజేషన్లో చాలా ఇంపార్టెన్స్ పెరిగి ఉంటుంది. కథలో హీరోయిన్ క్యారెక్టర్ కూడా బ్లెండ్ అయి ఉంటుంది. హిట్ 3లో కూడా హీరోయిన్ క్యారెక్టర్‌ని ఇంకా బెటర్ చేశారు. కథలో చాలా మంచి కనెక్షన్ ఉంటుంది. కథలో ఎంత ఇంపార్టెంట్ ఉందో సినిమా చూస్తున్నప్పుడు మీకే తెలుస్తుంది.

**నానితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

నాని సినిమాలన్నీ చూశాను. నేచురల్ పెర్ఫార్మర్. ఆయన చాలా గ్రౌండెడ్‌గా ఉంటారు. ఆయనతో వర్క్ చేయడం వెరీ వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్. చాలా కంఫర్ట్ ఇచ్చారు. అలాంటి కంఫర్ట్ జోన్ ఇస్తే పెర్ఫార్మన్స్ కూడా చాలా అద్భుతంగా ఉంటుంది.

**ఈ సినిమాకి మీరే డబ్బింగ్ చెప్పారని విన్నాం?**

అవును. చాలా ఇష్టంగా నా పాత్రకు నేనే డబ్బింగ్ చెప్పాను. ఆల్రెడీ నా క్యారెక్టర్ కోసం ఒక డబ్బింగ్ ఆర్టిస్ట్‌తో డబ్బింగ్ చెప్పించారు. అయితే డైరెక్టర్ గారిని నేను రిక్వెస్ట్ చేశాను. నా పాత్రకు నేనే డబ్బింగ్ చేస్తానని అడిగాను. డబ్బింగ్ చెప్పాను. నా వాయిస్ డైరెక్టర్ గారికి నచ్చింది. నేను చేసిన ఫస్ట్ తెలుగు సినిమాకి నా వాయిస్ ఉండడం చాలా ఆనందంగా అనిపించింది. ఓ కన్నడ అమ్మాయిలా కాకుండా తెలుగు అమ్మాయిలానే డబ్బింగ్ చెప్పాను.ఇది మీరు తెలుగులో చేస్తున్న మొదటి సినిమా.

**తొలి సినిమాకి ఏ సర్టిఫికెట్ రావడం ఎలా అనిపిస్తుంది?**

నేను కథవిన్నప్పుడే చాలా వైలెన్స్ యాక్షన్ ఉందనిపించింది. నిజానికి ఈ స్టోరీకి అలాంటి వైలెన్స్ యాక్షన్ కావాలి. ఈ సినిమా జోనర్ అటువంటిది.

**డైరెక్టర్ శిలేష్ కొలను గురించి ?**

నాకు ఇలాంటి ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ యాక్షన్ డ్రామా చేయడం నాకు ఫస్ట్ టైం. డైరెక్టర్‌గారు చాలా సపోర్ట్ చేశారు. ప్రతిదీ వివరంగా ఎక్స్లెయిన్ చేసేవారు. నాకు అన్ని నేర్పించారు. ఆయన చాలా మంచి ప్లానింగ్‌తో షూట్ చేస్తారు. ఆయన భవిష్యత్తులో అద్భుతమైన సినిమాలు చేసి మరెన్నో విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నాను.

ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై నటి, నిర్మాత సమంత నిర్మించిన తొలి చిత్రం 'శుభమ్. ఈ చిత్రానికి ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించారు. ఈ మూవీని మే 9న విడుదల చేయబోతున్నారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు, టీజర్ ఇలా అన్నీ కూడా ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేశాయి. ఇక సినిమా రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న తరుణంలో ఆదివారం శుభం చిత్రం నుంచి ట్రైలర్‌ను రిలీజ్ చేశారు.'శుభమ్ ట్రైలర్‌ను గమనిస్తే, ఊర్లోని మహిళలంతా కూడా సీరియల్‌ను చూస్తూ వింతగా ప్రవర్తిస్తుంటారు. దెయ్యం పట్టినట్టుగా మహిళలు ప్రవర్తిస్తుంటే.. వారి నుంచి తప్పించుకునేందుకు ఊర్లో పురుషులంతా కూడా అష్టకష్టాలు పడుతుంటారు. అలాంటి తరుణంలో మాతాజీగా సమంత స్పెషల్ అప్పియరెన్స్ ఇచ్చి ట్రైలర్ మీద మరింత ఇంట్రెస్ట్ కలిగించేలా చేశారు.'శుభమ్ ట్రైలర్‌ను

# 'శుభమ్ ట్రైలర్ విడుదల



చూస్తే ఈ చిత్రంలో హాస్యం, హర్రర్, ఉత్కంఠ, ఎమోషన్స్ ఇలా అన్ని రకాల అంశాల్ని జోడించినట్టుగా కనిపిస్తోంది. శుభం మే 9న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. వివేక్ సాగర్ బీజీఎం స్కోర్, క్లింటన్ సెరెజో సంగీతం ప్రధాన ఆకర్షణ కానుందని తెలుస్తోంది.

**ప్రస్తుతం మైథలాజికల్ టచ్** ఉన్న చిత్రాలు బ్లాక్ బస్టర్ హిట్లు అవుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో జగన్నాథ పిక్చర్స్ పతాకంపై జగదీష్ ఆమంచి హీరోగా నటిస్తూ స్వీయ దర్శకత్వం వహించిన చిత్రం 'యముడు. ధర్మో రక్షతి రక్షితః అనే ఉప శీర్షిక. ఈ

# 'యముడు కొత్త పోస్టర్..



చిత్రంలో శ్రావణి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన పోస్టర్‌ను మేకర్లు రిలీజ్ చేశారు. ఇది వరకు రిలీజ్ చేసిన యముడు టైటిల్ పోస్టర్, దీపావళి స్పెషల్‌గా రిలీజ్ చేసిన పోస్టర్లు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక తాజాగా మరో పవర్ ఫుల్ పోస్టర్‌ను మేకర్లు రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో యుముడి రూపంలో జగదీష్ అందరినీ భయపెట్టించేశారు. వెనకాల ఉన్న మహిషాకారం, యముడి చేతికి ఉన్న సంకెళ్లు ఇలా అన్నీ కూడా గూస్ బంప్స్ తెప్పించేలా ఉన్నాయి. హీరోయిన్‌ను యమపాశంతో కట్టి పడేసిన తీరు, యముడి ఆహార్యంలో హీరో కనిపించిన తీరు చూస్తే రోమాలు నిక్కబొడుచుకోవాల్సిందే అనేలా ఉన్నాయి. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ పూర్తయింది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో చిత్రయూనిట్ బిజీగా ఉంది. త్వరలోనే ఈ మూవీకి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.

## 'ఎన్‌సి 24 ది ఎక్స్‌కవేషన్ బిగిన్స్' వీడియో రిలీజ్



యువసామ్రాట్ నాగ చైతన్య 'తండేల్' సంచలన విజయం తర్వాత మరో బిగ్గెస్ట్ ప్రాజెక్ట్‌తో వస్తున్నారు. బోల్డ్ ఛాయిసెస్, డైనమిక్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆదరగొట్టె నాగచైతన్య, తన తొలి సూపర్ నేచురల్ థ్రిల్లర్ విరూపాక్షతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన విజనరీ దర్శకుడు కార్తీక్ దండుతో కొలబరేట్ అవుతున్నారు. వీరిద్దరూ కలసి నెవర్ బిఫోర్ మిథికల్ థ్రిల్లర్ ని చేయబోతున్నారు. ఎన్‌సి24 ఈ జానర్‌ని రీడిఫైన్ చేసే సినిమాటిక్ వండర్. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్ఎల్‌పి (ఎస్‌విసిసి), సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్ పై బివిఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ నిర్మిస్తున్నారు, బాపినీడు సమర్పిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడానికి తెరవెనుక వున్న రేర్ సీన్స్‌ని ప్రజెంట్ చేస్తూ "ఎన్‌సి24 ది ఎక్స్‌కవేషన్ బిగిన్స్ ఎలక్ట్రిఫైయింగ్ స్పెషల్ వీడియోను మేకర్స్ విడుదల చేశారు. సంవత్సరాల తరబడి ఆలోచనల, నెలల తరబడి ఇంటెన్స్ ప్రీప్రొడక్షన్, రోజుల తరబడి కఠినమైన రిహార్సల్స్ వరకు ఈ సినిమాటిక్ వండర్‌కు ప్రాణం పోసే హార్డ్ వర్క్ ని ఈ వీడియో ప్రజెంట్ చేస్తోంది. నాగ చైతన్య తన పాత్ర కోసం ఫిజికల్‌గా, మెంటల్ గా కంప్లీట్ ట్రాన్స్ ఫర్మేషన్ అయ్యారు. ఈ వీడియోలో గూస్బంప్స్ ఇచ్చే సీన్స్ వున్నాయి. ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీం వర్క్ చేస్తున్నారు. అజనీష్ బి లోక్‌నాథ్ సంగీతం అందించగా, నీల్ డి కున్హా డీవోపీగా వర్క్ చేస్తున్నారు. శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్, నవీన్ నూలి ఎడిటర్. భారీస్థాయిలో నిర్మాణం, అద్భుతమైన కథ, టాప్ టెక్నీషియన్స్, నాగ చైతన్య మాజికల్ ప్రెజెన్స్ వంటి అంశాలతో విది24 నాగ చైతన్య కెరీర్‌లో ఒక కీలకమైన మైలురాయి గానే కాదు, మైథికల్ థ్రిల్లర్ జానర్ లో గ్రౌండ్ బ్రేకింగ్ మూవీగా నిలవబోతోంది.

# 'పేషన్ ఫస్ట్ లుక్ లాంచ్

యంగ్ ట్యాలెంటెడ్ సుధీస్, అంకిత వీ ా ంో హీరోయిన్స్ గా అరవింద్ జాషువా దర్శకత్వంలో రూపొందుతున్న ఇంటెన్స్ ఎమోషనల్ లవ్ స్టోరీ 'పేషన్ ఆర్ఇడిఎఎన్‌టి క్రియేషన్ బ్యానర్‌పై నరసింహా యేలే, ఉమేష్ చిక్కు, రాజీవ్ సింగ్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ ని క్రియేటివ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల లాంచ్ చేశారు.

ఫస్ట్ లుక్ లాంచ్ ప్రెస్ మీట్‌లో డైరెక్టర్ శేఖర్ కమ్ముల మాట్లాడుతూ,అరవింద్ జాషువా ఆనంద్ సినిమా నుంచి నాకు పరిచయం. అప్పటిలోనే తనలో స్టోరీ టెల్లింగ్ రైటింగ్ క్రియేటర్ ఉన్నాడని అనిపించింది. తను 'పేషన్ అని ఒక నవల రాశారు. అది నేనుచదివాను. చాలా బాగుంది. తను వచ్చిన ఫ్యాషన్ బ్యాక్ గ్రౌండ్ గురించి ఇందులో రాశారు. ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను. నిర్మాతలు అందరూ కొత్తవాళ్లు. వీళ్లంతా చాలా ప్యాషన్‌తో సినిమా తీస్తున్నారు. వాళ్ళందరికీ కంగ్రాట్యులేషన్స్. ఈ పోస్టర్ డిజైన్ చాలా బాగుంది. టీమ్ అందరికీ ఆల్ ద వెరీ బెస్ట్. కొత్త ఫ్లేవర్‌తో వచ్చిన సినిమాలును ఆడియన్స్ ఆదరిస్తారు. ఈ సినిమాని కూడా అంత అద్భుతంగా ఆదరిస్తారని నమ్ముతున్నాను. టీమ్ అందరికీ కంగ్రాజులేషన్స్ అన్నారు. ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ, ఈ మూవీ పుట్టకముందు నవలగా పబ్లిష్ చేయబడిన ఛాయా పబ్లికేషన్స్‌కి థాంక్యూ. ఈ నవల చదివిన తర్వాత అందరూ ఇన్స్పైర్ అయ్యి మూవీగా తీసుకురావాలనే తపనని అందరూ అర్థం చేసుకున్నారు. శేఖర్ కమ్ముల బ్లెస్సింగ్స్ లేకపోతే ఈ మూవీ అయ్యేది కాదు. ఆయన బిజీ షెడ్యూల్లో ఉన్నప్పుడు కూడా ఈ సినిమాకి సపోర్ట్ చేయడానికి వచ్చారు ఈ సినిమా చాలా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు. డైరెక్టర్ అరవింద్ జాషువా మాట్లాడుతూ, 'పేషన్ సినిమా కాన్వాస్ చాలా పెద్దది. చాలా పెద్ద పెద్ద వాళ్ల పిల్లలు చదివే ఒక ఫ్యాషన్ కాలేజీలో నాలాంటి ఒక సామాన్యుడు చదివితే ఎలా ఉంటుందో ఒరిజినల్‌గా నేను ఫీల్ అయి రాసిన కథ ఇది. శేఖర్ కమ్ముల 'పేషన్ చూసి నాకు సినిమా ఇండస్ట్రీపై గౌరవం పెరిగింది. ఇది ఇంటెన్స్ ఎమోషన్స్‌తో కూడిన లవ్ స్టోరీ. ఇందులో న్యూ టాలెంట్ సుధీస్, అంకిత చాలా పేషన్ తో వర్క్ చేశారు. వాళ్ల పాత్రలు చాలా అద్భుతంగా ఉంటాయి. మిగతా నటీనటులు అందరూ కూడా చాలా చక్కని పెర్ఫార్మన్స్ ఇచ్చారు. ఈ జనరేషన్‌కి కనెక్ట్ అయ్యే కథ ఇది. త్వరలోనే సినిమా థియేటర్స్ లోకి రానుంది. అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు.






# డిజిటల్ సంబంధాలు తాత్కాలికమే!

కొందరు అప్పుడే పరిచయమైన వ్యక్తితో స్నేహంగా మాట్లాడతారు. ఆ తరువాత కొనసాగించరు. కొందరు తన అభిప్రాయాలతో ఏకీభవించేవారితోనే మాటలు కలుపుతారు. ఇద్దరి మధ్య స్నేహం గట్టిపడేలోపే వారిని పక్కన పెట్టేస్తారు. ఇటువంటి స్వల్పకాలిక డిజిటల్ సంబంధాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.



మనసుకు నచ్చినవారు దూరంకావడం, వాళ్లతో ఏర్పడిన సంఘర్షణ, కోపం నుంచి తప్పించుకోవడానికి ఇటువంటివి తాత్కాలిక స్నేహాలు ఆశ్రయిస్తారు. మనసులోని ఒంటరితనాన్ని దూరం చేసుకోవడానికి కూడా ఈ బంధంలోకి వెళతారు. పరిచయమైన తర్వాత ఒకరికొకరు అవతలివారికి నచ్చేలా సందేశాలను మార్పిడి చేసుకోవడం, రెండుమూడు రోజులపాటు మీమ్స్ ను పంచుకోవడం వరకూ ఇది ఉంటుంది. సమాచార రూపంలో చిన్న చిన్న సంభాషలూ ఉంటాయి. మనసుకు తాత్కాలిక సంతోషాన్ని అందిస్తుంది. ఇందులో అంతగా గాఢద ఉండదు. ఎంత త్వరగా ఈ బంధం ఏర్పడుతుందో అంతే త్వరగా ముగిసిపోతుంది. దీనివల్ల మనసుపై ప్రభావం కూడా తక్కువగా ఉంటుంది. మరోరకంలో దీర్ఘకాలిక సంభాషణలు సాగుతాయి. ఇరువురి అభిప్రాయాలు ఒకరికొకరు పంచుకుంటారు. అయితే ఎక్కువకాలం ఇది నిలుస్తుందనే లోపు చిన్న చిన్న తేడాలతో బంధానికి తెర పడుతుంది. దీన్నుంచి బయటకొచ్చిన తర్వాత ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఒంటరితనాన్ని దగ్గర చేస్తుంది. దీంతో వెంటనే మరొకరితో స్నేహం మొదలుపెట్టడానికి ఎదురుచూస్తారు. అవతలివ్యక్తితో నిజమైన బంధాన్ని ఏర్పరచుకోవాలంటే ఆలోచించి అడుగులు వేయాలి. అవతలివారి ప్రవర్తనలో స్థిరత్వం, సంభాషణలో మృదుత్వం వంటివి గమనించాలి. అవతలి వారి ప్రవర్తన మర్యాదపూర్వకంగా ఉండాలి. మన అభిప్రాయాలకు విలువనివ్వాలి. అలాకాకపోతే వెంటనే వెనకడుగు వేయడం మంచిది. మనకంటూ సరిహద్దులను నిర్దేశించుకోవడం, ఏం కావాలో నిర్ణయించుకోవాల వంటి వాటికి ప్రాధాన్యతనివ్వాలి. అప్పుడే మంచి బంధం దొరుకుతుంది. ◆

# చదువుకోవడానికి చక్కని చోటు

పిల్లలు – ఇష్టపడితేనే ఏ పని అయినా బాగా చేయగలరనే ఉద్దేశంతో అమ్మానాన్నలు చాలా వరకు అన్నీ వాళ్లకు నచ్చినట్లే ఉండేలా చూసుకుంటారు. అది తినే కంచమైనా పడుకునే మంచమైనా! మామూలుగా వాడుకునే ఈ వస్తువుల్లోనే అంత శ్రద్ధ చూపిస్తే –చదువు విషయంలో ఇంకెంత ఆలోచిస్తారు. అందుకు పరిష్కారం చూపిస్తూనే హోంవర్కులు చేసుకోవడానికీ, ఇష్టమైనవి చదువుకోవడానికీ వీలుగా రకరకాల స్టడీ టేబుళ్లు, రీడింగ్ నూక్స్ లాంటివెన్నో వచ్చాయి. తక్కువ స్థలంలోనే ప్రత్యేకంగా కనిపించే ఈ రీడింగ్ నూక్స్ లో ఇప్పుడు బోలెడన్ని వెరైటీలొచ్చి చిన్నారుల్ని ఎంతో ఆకట్టుకున్నాయి. బుజ్జాయిలకు చిన్నతనం నుంచే పుస్తకాలు చదివే అలవాటు చేయాలని అందరూ కోరుకుంటారు. అందుకోసం మంచి మంచి పుస్తకాలు కొనివ్వడేమ కాదు, పిల్లలు దగ్గర ప్రశాంతంగా కూర్చుని చదువుకునేలా తగిన ఏర్పాట్లు చేయాల్సిందే. ఉన్న చిన్న ఇంట్లోనే ఆ సౌకర్యం కావాలంటే ఈ రీడింగ్ నూక్స్ ను ప్రయత్నించొచ్చు. ఖాళీ సమయాల్లో నచ్చిన పుస్తకాలు చదువు కోవాలన్న కాలక్షేపానికి పత్రికలు, పజిల్ బుక్స్ లాంటివి తిరిగేయాలన్నా అందుకు ఇవి సరిగ్గా సరిపోతాయి. ఇంకా పరీక్షలప్పుడు వీటిల్లో కూర్చుని ఏకగ్రతతో చదువుకోవచ్చు. ఎన్నెన్నో ఆకారాల్లో ఆకట్టుకునే వీటి లోపల పుస్తకాలు పెట్టుకోవడానికి అరలూ, కూర్చోవడానికి మెత్తడి పరుపుల్లాంటివ అందమైన అమరికల్లోఉంటాయి.

హాల్లో కిటికి దగ్గర ఇంట్లో, ఓ మూలకో రెండు గదుల మధ్య ఉన్న ఖాళీ స్థలంలోనో, మెట్లకిందనో.. ఇలా ఎక్కడైనా ఈ ఏర్పాటు చేసుకోవచ్చు.ఇంటీరియర్‌కు తగ్గట్టుగా ఉన్న ఆ కొంచెం స్థలంలోనే చదువుకోవడానికి, పుస్తకాలు పెట్టుకోవడానికి సరిపోయేలా తీర్చిదిద్దుకోచ్చు. ఆహ్లాదకరంగా కనిపించడానికి నచ్చిన బొమ్మల థీముల్లో వాటికి పెయింటింగ్స్ వేసుకోవచ్చు. ఇలా ముందుగానో ఇంటి గోడలకు కలిపి కట్టుకోవడమే కాదు విడిగా ఈ రీడింగ్ నూక్స్ పెటప్స్ కూడా దొరుకుతున్నాయి. రకరకాల బొమ్మల ఆకార్లోని వీటిల్లో చిన్నారులు మెచ్చి దాన్ని తెచ్చుకుని కావల్సిన చోట పెట్టుకోవచ్చు. ఏ మాత్రం ఏమాత్రం సమయం దొరికిన నచ్చిన పుస్తకం పట్టుకుని అందులో కూర్చుని హాయిగా చదువుకుంటూ ఊహల్లోకి వెళ్లిపోతారు. అంతేనా.. ఇంటికి కొత్తగా అందాన్ని తెచ్చిన రీడింగ్ నూక్స్ ను చూసిన అతిథులూ సూపర్ ఐడియా మా పిల్లలకు ఇలాంటి సెటప్ ఏర్పాటు చేయిస్తాం అంటూ మీ అభిరుచిన కాపీ కొట్టేసినా ఆశ్చర్య పోనక్కరలేదు. ◆



# ఆమ్ పన్నా

వేసవిలో శరీరాన్ని చల్లబరచే స్వాదిష్ట పానీయం ఆమ్ పన్నా దీన్ని సులభంగా తయారుచేసుకోవచ్చు. మామిడి గుజ్జుతో తయారయ్యే ఈ పానీయం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రస్తుతం పుల్లని పచ్చి మామిడి కాయలు లభ్యమవుతున్నాయి. వీటిలో విటమన్ సి అధికంగా ఉంటుంది. వీటితో చేసిన ఆమ్ పన్నా తాగితే వేసవి తాపం తీరుతుంది. ఒక చెంచా జీలకర్రను తీసుకుని దోరగా వేయించి చల్లార్చాలి. పది పుదీనా ఆకులు, పావు చెంచా మిరియాలు, రెండు చెంచాల బెల్లపుపొడి, తగినంత ఉప్పును ఒక మూకుడులో వేసి వేయించాలి. జీలకర్ర సహా వీటన్నింటిని మిక్సీలో మెత్తగా పొడి చేసి పెట్టుకోవాలి. రెండు మీడియంసైజు మామిడికాయలను తీసుకుని వాటిని ప్రెషర్‌కుక్కర్‌లో మెత్తగా ఉడికించాలి. ఈ మామిడి కాయల తొక్కలను తీసి లోపల గుజ్జును తీయాలి. ముందుగా చేసుకున్న పొడిని ఈ గుజ్జును మిక్సీలో వేసి బాగా తిప్పాలి. దీనికి ఒక కంటైనర్‌లో భద్రపరచుకోవాలి. ఇది పదిరోజుల దాకా పాడవదు. ఈ మిశ్రమాన్ని గ్లాసులో సగం వేసి చల్లటి నీళ్లలో కలుపుకోవాలి. సోడాలో కలుపుకున్నా బాగుంటుంది. కేవలం మామిడి రుచి మాత్రమే కావాకునుకొనే వారు పుదీనా ఆకులు వేయాల్సిన అవసరం లేదు. ◆



## ఆధ్యాత్మికం

# దేవుని చూడాలా?

ఒక వ్యక్తి జ్ఞానిగా పేరు పొందిన సాధ్యానిని, జ్ఞానిని దర్శించి 'స్వామీ! నేను దేవుని చూడాలని తహతహలాడుతున్నాను. ఆయన నాకు దర్శనం ఇవ్వటం లేదు' అని అన్నాడు. ఆ జ్ఞాని దేవుడు రావాలంటే నీవు పోవాలి, ఆయన వస్తేనీవు ఉండవు. అది సంగతి' అన్నాడు. కొంచం అర్థమయేట్టు చెప్పు స్వామీ' అన్నాడు ఆ వ్యక్తి. 'నేను' అన్నది నీలో పోతే ఆయన వస్తాడు. లేదా దేవుడు వస్తే 'నేను' అనే స్పృహ నీకుండదు' అన్నాడు జ్ఞాని ఆ వ్యక్తి కొంత ఆలోచనలో పడ్డాడు. జ్ఞాని చెబుతున్నది చూచాయగా అర్థమవు తున్నదని అన్నాడు. 'అయినా స్వామీ! ఆయన వచ్చినప్పుడు 'నేను' ఉండకపోతే ఆయన పోయిన తరాతైనా ఆయన వచ్చిపోయినట్టు నాకు తెలుస్తుందా?' అన్నాడు. 'తెలుస్తుంది బాగా' అన్నాడు జ్ఞాని. అది ఎలా సాధ్యం? అని ప్రశ్నించాడు ఆ వ్యక్తి. ఎలా అని చెప్పటం కష్టమే కానీ ఒక చిన్న ఉదాహరణ ద్వారా చెబుతాను. నీవు ఒక నగరానికి వెళ్లి ఒక లాడ్జిలో గది తీసుకుని నిద్రించావు. ఉదయాన కాలకృత్యాలు తీర్చుకుని, ఫలహారం చేసి, గది తాళం మేనేజర్‌కు ఇచ్చి ఏదో పనిపై బయటికి వెళ్లి తిరిగి సాయంత్రం గదికి వచ్చావు. గది అంతా శుభ్రంగా ఉంది. పడక బాగా సర్ది ఉంది. స్నానపు గదిలో ఫినాయిల్ వాసన ఇంకా వస్తూ ఉంది.

నీకు ఏమి అర్థమవుతుంది? నీవు గదిలో లేని సమయంలో ఎవరో వచ్చి అంతా శుభ్రం చేసి పోయాడని తెలుస్తుంది. అలాగే దేవుడు నీలోకి వచ్చినప్పుడు నీవు (నీ అహం) ఉండకపోవచ్చు. కానీ ఆయన పోయి, నీ అహం మేల్కొన్నప్పుడు ఆయన వచ్చిపోయిన గుర్తులుగా నీ ముఖం ఎంతో వర్చస్సుతో వెలిగిపోతుంటుంది. నీలోని ప్రతి అణువులో ఆనందం తొణికిసలాడుతుంటుంది. నీ హృదయం స్వచ్ఛమైన ప్రేమతో స్పందిస్తూ ఉంటుంది. నీ దేహం యావత్తు సుగంధాన్ని వెదజల్లుతుంటుంది అన్నాడు జ్ఞాని.

– రాచమడుగు శ్రీనివాసులు

# కొలెస్ట్రాల్ తగ్గించే గ్రీన్‌బీన్స్

గ్రీన్ బీన్స్ ప్రత్యేక వంటకాల్లోనే కాదు రోజు తినే డైట్‌లోనూ వేసుకోవాలంటున్నారు పోషకాహార నిపుణులు. పచ్చని కూరగాయల్లో పోషకాలు పుష్కలంగా ఉండే గ్రీన్ బీన్స్ కూడా ఒకటి. వీటినే స్ట్రింగ్ బీన్స్, స్నాప్ బీన్స్ అని కూడా అంటారు. వీటిలో విటమిన్ ఏ, సి, కె, ఫోలిక్ యాసిడ్, మాంగనీస్, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కాయల్లోని యాంటీ ఆక్సిడెంట్లు... శరీరానికి హానికారక మైన ఫ్రీ రాడికల్స్ ని తగ్గిస్తాయి. వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయి. గ్రీన్ బీన్స్‌లో ఉండే ఫైబర్, పొటాషియం, ఫోలేట్లు హైపర్టెన్షన్‌ను నియంత్రిస్తాయి. కొలెస్ట్రాల్ స్థాయుల్ని తగ్గించి గుండెనాళాల పనితీరును మెరుగుపరుస్తుంది. ◆

# తినడానికీ ఓ పద్ధతి!

ఇంటర్వ్యూలో కూర్చునే విధానం, హావభావాలు గమనించుకోండి అని చెప్పడం విన్నారా? మాటలే కాదు. ముఖ కవళికలు మన గురించి బోలెడు విషయాలు చెప్పేస్తాయి. అయితే తినే తీరూ మన వ్యక్తిత్వాన్ని బయటపెడుతుందని తెలుసా?

ఒక్కో ముద్దనీ ఆస్వాదిస్తూ నెమ్మదిగా తింటారా? పనినీ మీరలాగే నెమ్మదిగా చేస్తారన్న భావన పక్కవారిలో ఉంటుం దట. ఇక వేగంగా తినేవారు. మల్టీటాస్కర్లే. చకచకా పని చేయడమే కాదు. .గడువుకన్నా ముందు పని ముగిస్తారట. కాకపోతే పనిలో పడి వ్యక్తిగత జీవితాన్ని కోల్పోతారు అంటారు నిపుణులు.

అన్నం మధ్యలోనే ఉండాలి.కర్రీ రంగు మారకూడదు. ఇలా ప్రతిదీ పట్టించుకునేవారు అన్నీ ప్రణాళిక ప్రకారం సాగాలి అనుకుంటారట. ఇలాంటివారు చుట్టుపక్కల ప్రదేశాన్నీ శుభ్రంగా ఉంచుకుంటారట. ఇక ఇది తినను, అది వద్దని వంకలు పెడుతోంటే మిమ్మల్ని రిస్క్ తీసుకోనివారిగానే పరిగణిస్తారు. వీళ్లెప్పుడూ ఓటమి భయంతో కొత్తవే ప్రయత్నించరట. కంఫర్ట్‌జోన్ నుంచి బయటికి రాకపోతే విజయాలెలా సాధిస్తారు మరి?



కొందరు ఇంకా చిన్నపిల్లల్లానే ఎంత పెద్ద ప్లేట్ అయినా ఇవ్వనీ..చుట్టూ మెతుకులు పడాల్సిందే! కానీ వాళ్లు పక్కనుంటే సమయమే తెలియదట. పనినీ, చుట్టుపక్కల వాళ్లనీ ప్రేమిస్తారట. అయితే వీటన్నింటిలో పడి తుది గడువులు మర్చిపోవడమే వీరిలో లోపం. శబ్దం చేస్తూ తినేవాళ్లదీ వీరి తరహానే. కాకపోతే పక్కవాళ్లే కాస్త వీరిని ఇష్టపడరు. ఇక కొత్తవి ప్రయత్నించేవారు జీవితంలో సవాళ్లకు ఎదురెళతారు. రిస్క్ తీసుకుంటారు. ◆

# గుంతకల్లు రైల్వే డివిజన్ హై అలర్ట్

## నిఘా విభాగం విస్తృత తనిఖీలు

## సరిహద్దులన్నీ బంద్, భద్రతా దళాలతో గట్టి పహారా

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 27,ప్రభాతవార్త:** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో రైల్వే శాఖ పూర్తిగా అప్రమత్తమైంది. దాడికి కొన్నేళ్ల ముందే కేంద్ర నిఘా వర్గాల సమాచారం మేరకు ఉత్తరాది,దక్షిణాది, తూర్పు,పడమర రాష్ట్రాలకు వెళ్లే రైలు సర్వీసులన్నీ దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్లు డివిజన్, గుంతకల్లు జంక్షన్ మీదుగా వెళ్తాయి. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో తెలుగు రాష్ట్రాల్లో సికింద్రాబాద్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, గుంతకల్లు రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల రద్దీ అధికంగా ఉంటుంది. నిఘా వర్గాల సమాచారం ప్రకారం ఈ స్టేషన్లకు ప్రమాదం పొంచి ఉందని హెచ్చరికలు రావడంతో రైల్వే అధికార యంత్రాంగం ప్రయాణికుల రక్షణ, భద్రతలకై సత్వర చర్యలను ముమ్మరం చేసింది. గుంతకల్లు రైల్వే పరిసరాలలో రైల్వే శాఖ తాజాగా చేపడుతున్న చర్యలు ఇటీవల రాష్ట్ర నిఘా విభాగం, జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు నిఘా విభాగం అధికారులు దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు జంక్షన్ కేంద్రంలో పర్యటించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించిన విషయం తెలిసిందే. స్థానిక రైల్వే జంక్షన్, స్టేషన్‌లలో ముమ్మరంగా రైల్వే సెక్యూరిటీ ఆడిట్ నిర్వహించారు. గుంతకల్లు రైల్వే స్టేషన్/జంక్షన్‌లో అకస్మాత్తుగా సంభవించే ప్రమాదాలు, ఉగ్రదాడులను,ఆస్తులకు సంబంధించిన నేరాలు,రైళ్లలో చోరీలు, అక్రమ మాదకద్రవ్యాల సరఫరా, పండుగ వేళలో అధిక రద్దీ సమయంలో విదేశీయుల రాకపోకలపై కదలికలు,మహిళల అక్రమ రవాణా రైల్వే యూనియన్,రాజకీయ పార్టీలు ధర్నాలు,రాస్తారోకోలు జరిగిన పక్షంలో రైల్వే స్టేషన్‌లో ఎలాంటి ప్రాణ,ఆస్తినష్టం వాటిల్లకుండ ఉండేందుకు ఏవిధమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి, ఎలాంటి సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉంది వంటి కీలకమైన వివరాలను తెలుసుకొని ప్రభుత్వానికి నివేదించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. అనంతపురం జిల్లా ఇంటెలిజెన్స్ డిఎస్‌పి రాంబాబు ఆద్వర్యంలో సంబంధిత విభాగాలకు చెందిన సిబ్బందితో నిఘావిభాగం అధికారులు రైల్వే ట్రాక్,రైల్వే స్టేషన్,ప్లాట్ ఫారాలతో పాటు అనుమానస్పద ప్రదేశాలను విస్తృతంగా తిరిగి పరిశీలించారు. అనంతరం అవసరమైన సదుపాయాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సుదీర్ఘంగా చర్చించి ఇందుకు సంబంధించి సమగ్ర నివేదికను కేంద్ర,రాష్ట్రాలకు పంపుతున్నట్లు సంబంధిత ఉన్నతాధికారులు తెలిపారు. అభిజ్ఞ వర్గాల సమాచారం మేరకు,గుంతకల్లు రైల్వే స్టేషన్‌కు భవిష్యత్తులో ప్రమాదం పొంచి ఉందని ఇంటెలిజెన్స్ వర్గాలు ఇచ్చిన ముందస్తు సమాచారంతో గుంతకల్లు రైల్వే డివిజన్ పూర్తిగా అప్రమత్తమైంది. ప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కొని తిప్పి కొట్టేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించినట్లు సమాచారం. గుంతకల్లు రైల్వే జంక్షన్‌కు, రైల్వే ప్రాంతాలలో ఇకపై గట్టి భద్రత,రక్షణ కల్పించాలని నిర్ణయించినట్లు సమాచారం. రైల్వే జంక్షన్‌లో తాజాగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన లగేజీ స్కానర్‌లను, సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. ప్రయాణికులు తమతమ లగేజీని స్కానర్ ద్వారా స్కాన్ చేసిన తర్వాతనే రైల్వే స్టేషన్‌లో వెళ్లాల్సి ఉంటుంది. రైల్వే ప్రాంతాలకు, పట్టణానికి మధ్య ఉన్న రహదారులను మూసివేసి సరిహద్దు భద్రతా దళాల సూచనల మేరకు ఎత్తైన సరిహద్దు గోడలను పటిష్టంగా నిర్మించాలని,నిత్యం రేయింబవళ్లు గట్టి భద్రతను పహారా కల్పించనున్నట్లు సమాచారం. రైల్వే స్టేషన్, అనుమానస్పద, సున్నిత ప్రదేశాలు,కార్యాలయాలతో పాటు రైల్వే కాలనీ పరిసర ప్రాంతాలలో తాజాగా సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటిని రేయింబవళ్లు పర్యవేక్షించేందుకు ప్రత్యేక నిఘా సెల్‌ను ఏర్పాటు చేశారు. అలాగే అధిక జనసమ్మర్థ ప్రాంతాల్లో అనుమానితుల లగేజీ, పార్సిల్స్‌లను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రత్యేకంగా స్క్వాడ్ బృందాలతో పాటు బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ ప్రత్యేక బృందాలచే విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు.



రైల్వే జంక్షన్‌లో లగ్గేజీ స్కానర్

# మిస్ వరల్డ్ పోటీల ఏర్పాట్లలో అధికారులు

## రోజూవారీ సమీక్షలు నిర్వహిస్తున్న ముఖ్యకార్యదర్శి స్మితా సబర్వాల్

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త** :ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మిస్ వరల్డ్ పోటీలకు సంబంధించిఏర్పాట్లను ముమ్మరం చేసింది. మే 7 నుంచి 31 వరకు జరగనున్న మిస్ పోటీల షెడ్యూల్ ప్రకారం ఆయా ప్రాంతాల్లో చేయాల్సిన కార్యక్రమాలు,ఏర్పాటు,వసతి తదితర అంశాలపై టూరిజం,కల్చరల్ శాఖ అధికారులు వరుస సమీక్షలు నిర్వహిస్తున్నారు.ఈ పోటీల్లో పాల్గొనే వారు సందర్శించే అన్ని ప్రదేశాలను పర్యాటక ఉన్నతాధికారులు సందర్శించి ఏర్పాట్లపైన సమీక్షించారు.చౌమహల్లా ప్యాలెస్, రామప్ప, యాదాద్రి, పోచంపల్లిలో పరిశీలన పూర్తి చేశారు. మే6 విదేశాల నుంచి వచ్చే పోటీదారులు, మీడియా ప్రతినిధులు, ప్రోగ్రాం ఆర్గనైజర్లకు స్వాగత ఏర్పాట్లపై టూరిజం,కల్చరల్ మంత్రి జూపల్లి, సెక్రటరీ స్మితా సబర్వాల్‌లు అధికారులతో సమావేశమై ఏర్పాట్లను సమీక్షించారు.గద్వాల్ సిల్క్, గొల్లభామ కాటన్, నారాయణపేట వస్త్రాలకు సంబంధించిన స్టాల్స్‌ను పోచంపల్లిలో ఏర్పాటు చేస్తున్నారు.తెలంగాణ హ్యాండ్లూమ్ అనే థీమ్ పెడుతున్నారు.మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే మోడల్స్‌తో చేనేత దుస్తులు ధరించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందుకోసం స్థానిక,అంతర్జాతీయ డిజైనర్లను ఆహ్వానిస్తోంది.విదేశీ యువతులంతా చేనేత దుస్తులు ధరిస్తే ఆ రంగానికి చేయూతనిచ్చినట్లు ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. పోచంపల్లి, గద్వాల, నారాయణ పేట వస్త్రాలతో సరికొత్త డిజైన్లతో దుస్తులు తయారు చేసిధరింపచేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. మరోవైపు హస్తకళలకు పెద్దపీట వేస్తున్నారు. ఇందులో భాగంగా ఈ పోటీల్లో జరిగే కార్యక్రమాల్లో రాష్ట్రానికి సంబంధించిన హస్తకళలైన సిద్దిపేట చేర్యాల బొమ్మలపై పెయింటింగ్స్, నిర్మల్ బొమ్మలు,కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీ,వంటి కళాక్రుతులను స్టాళ్లలో ఏర్పాటు చేయనున్నారు. వివిధ దేశాల నుంచి వచ్చే మోడల్స్‌ను ఆయా ప్రాంతాలకు తీసుకెళ్లి అక్కడి ప్రాధాన్య తలను వివరించనున్నారు.తద్వారా అంతర్జాతీయంగా ఆ ప్రాంతాలకు గుర్తింపు లభించి టూరిజం వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు.దీంతో పాటు మే 15న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోనున్నారు.

అనంతరం పోచంపల్లి వెళ్లే లా టూరిజం శాఖ ప్లానింగ్ లో ఉన్నప్పటికీ కొన్ని మార్పులుచేసే అవకాశం ఉన్నట్లు కన్పి స్తోంది. ఒకేరోజు రెండు చోట్ల పర్యటనలు పెట్టాలా వద్దా అనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. సమ యాన్ని బట్టి యాదగిరిగుట్టపై ఒక డాక్యుమెంటరీ చేయనున్నట్లు అధికారిక వర్గాల సమాచారం.

# మత్స్యకారులకు ఆర్థికసాయం రెట్టింపు: ఎపి మంత్రి సవిత



**విజయవాడ, ఏప్రిల్ 27,ప్రభాతవార్తప్రతినిధి:** చేపల వేట నిషేధ సయమంలో మత్యకారులకు ఆర్థిక సాయాన్ని రెట్టింపు చేస్తూ, మరో ఎన్నికల హామీని సీఎం చంద్రబాబునాయుడు నెరవేర్చారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. మత్స్యకారులను అన్ని విధాలా అభివృద్ధి చేయడమే ఆయన లక్ష్యమని స్పష్టంచేశారు. ఆదివారం ఆమె ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.మొదటి నుంచి టీడీపీ హయాంలోనే మత్స్యకారులకు మేలు జరుగు తోందన్నారు. గతంలో చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.10 వేల ఆర్థిక సాయం అందించే వారన్నారు మత్స్యకారుల ఆర్థిక ఇబ్బందులను గుర్తించిన సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.గత ఎన్నికల ముందు చేపల వేట నిషేధ సయమంలో ఇచ్చే ఆర్థిక సాయం రూ.10 వేలను రెట్టింపు చేస్తూ రూ.20 వేలు అందిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ.20 వేల చొప్పున రూ.259 కోట్లను అందజేయడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు.టీడీపీ హయాంలోనే మత్స్యకారులకు లబ్ధిచేపల వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు భృతిని ప్రవేశ పెట్టిన ఘనత సీఎం చంద్రబాబుదేనని మంత్రి సవిత గుర్తు చేశారు. 2014లో తొలిసారిగా మత్స్యకారులకు ఆర్థికంగా సాయం అందించారన్నారు. 2014– 19 మధ్య మత్స్యకారుల సంక్షేమం కోసం ఆనాటి చంద్రబాబు నాయుడి ప్రభుత్వం రూ.788 కోట్లు ఖర్చు చేసిందన్నారు. ఆ నిధులతో పాటు వలలు, పడవలు, ఐస్ బాక్సులు అదనంగా అందజేశామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 68,396 మంది మత్స్యకారులకు నెలనెలా పింఛన్లు అందిస్తున్నామన్నారు. ప్రమాదవశాత్తు మత్స్యకారులు చేపల వేట సమయంలో ప్రాణాలు కోల్పోతే బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియో చెల్లిస్తున్నామన్నారు. చేపలవేటకు వెళ్లే బోట్లకు లీటర్ డీజిల్‌పై రూ.9సబ్సిడీ ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 555మత్స్యకార గ్రామాలున్నాయని, ఆయా గ్రామాల అభివృద్ధికి ఎన్నో మౌలిక సదుపా యాలు కల్పిస్తున్నామని తెలిపారు. 201924 మధ్య జగన్ ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధిపై చిన్నచూపు చూసిందన్నారు. ఫిష్ ఆంధ్ర అంటూ రూ.300 కోట్లు ఖర్చు చేసినా, ఒక్క మత్స్యకారుని కుటుంబానికి కూడా ఎటువంటి మేలు జరగలేదని మంత్రి సవిత మండిపడ్డారు. దేశంలో ఉత్పత్తయ్యే మత్స్య సంపదలో 29శాతం ఏపీ నుంచే ఉంటోందన్నారు. మత్స్యసంపద ఎగుమతుల్లో 32శాతం ఏపీ నుంచే జరుగుతోందన్నారు.మత్స్యఉత్పత్తుల ద్వారా 16.50 లక్షల మందికి ఉపాధి లభిస్తోందన్నారు.

# ఇప్పుడేమిస్తారు: ప్రధాని మోడీకి ఎపి సిపిఎం బహిరంగ లేఖ

**విజయవాడ, ఏప్రిల్27,ప్రభాతవార్తప్రతినిధి:**అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభం సందర్భంగా మే 2వ తేదీన విచ్చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వస్తున్నారు.ఈ సందర్భంగా ఆయనకు భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) బహిరంగ లేఖ రాసింది. విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఎం రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిహెచ్ బాబూరావు లేఖను విడుదల చేశారు. ఢిల్లీని తలదన్నే రాజధానిని నిర్మిస్తామని 2014 ఎన్నికలకు ముందు మీరు, ఎన్డీఏ పార్టీలు హామీ ఇచ్చారు. రాజధాని నిర్మాణానికి అయ్యే ఆర్థిక వనరులు సమ కూర్చే బాధ్యత కేంద్రప్రభుత్వానిదేనని విభజన చట్టంలో స్పష్టంగా పేర్కొనబడిందని ఈ లేఖలో సీపీఎం ప్రధానికి వివరించింది. 2014లో అమరావతి శంకుస్థాపనకి మీరు విచ్చేసిన సందర్భంలో భారీగా నిధులు ప్రకటిస్తారని అప్పుడు ప్రజలు ఆశించారు. మీరు చెంబుడు నీరు, గుప్పెడు మట్టితో సరిపెట్టి రాష్ట్ర ప్రజల ఆశలను నీరు కార్చారు. సుమారు రూ.50 వేల కోట్లు అవసరమని కోరినా, గత 11సంవత్సరాల కాలంలో రూ.1500 కోట్లు మాత్రమే రాజ ధాని నిర్మాణానికి కేంద్రం నిధులు కేటాయించింది. గత రాష్ట్ర ప్రభుత్వం అమరావతిని నీరుగార్చి, మూడు రాజధానుల పేరుతో వివాదాన్ని సృష్టించినా మీరు నోరు విప్పలేదు. కేంద్రం జోక్యం చేసుకోలేదు. హైకోర్టులో రాజధాని నిర్మాణానికి కేంద్రానికి సం బంధం లేదని అఫిడవిట్ దాఖలు చేశారు. 41 కేంద్ర ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాలకు అమరావతిలో స్థలాలు కేటాయించినా, ఇప్పటివరకు అత్యధిక కార్యాలయాలు పనులు కూడా ప్రారంభించలేదు. రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను మిగిల్చారు. 2014 సంవత్సరంలో రాష్ట్రంలో టిడిపి, బిజెపి ప్రభుత్వం రూపొందించిన పూలింగ్ చట్టంనేటికీ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదు. రైతులు, కూలీలు, ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. చట్టబద్ధమైన హామీలు అమలు కోసం, అమరావతి పరిరక్షణకోసం పోరాడిన వారిపై పెట్టిన కేసులు ఈ నాటికి రద్దుచేయలేదు.కేంద్రంలో మూడోసారి మళ్లీ మీరు అధికారంలోకి వచ్చారు. రాష్ట్రంలో మీరు భాగస్వామిగా ఉన్న కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కనీసం ఇప్పుడైనా రాజధాని నిర్మాణానికి అవసరమైన నిధులు విడుదల చేస్తారని ప్రజలు ఆశించారు. అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు, హడ్కో తదితర సంస్థల ద్వారా రూ.31వేల కోట్లు అప్పులు మంజూరు చేయించే ప్రకటనలకే పరిమితమయ్యారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ.1400 కోట్లు మాత్రమే గ్రాంటు ఇస్తుందని ప్రకటించారు. మళ్లీ అప్పులు, వడ్డీలతో సహా రాష్ట్రప్రజలే చెల్లించాలి. భవిష్యత్తులో ఇది భారంగా మారుతుంది. అమరావతి నిర్మా ణానికి లక్షకోట్ల రూపాయలు అవసరమవు తాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. మే రెండో తేదీ ప్రారంభ కార్యక్రమం సందర్భంగా విచ్చేస్తున్న మీరు అప్పులుకాకుండా స్పష్టంగా గ్రాంట్లు ఇస్తూ ప్రకటన చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఆరు నెలల కాలంలో కేంద్ర ప్రభుత్వ సంస్థల కార్యాలయాలు పూర్తి చేయడానికి నిర్దిష్ట చర్యలు ప్రకటించాలి. రాజధాని అమరావతితో పాటు రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు విషయంలో స్పష్టమైన ప్రకటనచేయాలి. విశాఖ ఉక్కు పరిరక్షణ, కడప ఉక్కుఏర్పాటు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధులు పైన మీరు స్పందించాలి. రాజధాని అమరావతి, రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందాలి.

కనీసం ఈసారైనా నిధులు, అభివృద్ధికి అవసరమైన స్పష్టమైన చర్యలతో రాష్ట్ర ప్రజలు ఆశించిన రీతిలో మీరు స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో గుంటూరు జిల్లా కార్యదర్శి నేతాజీ, అమరావతి ప్రాంత కమిటీ కార్యదర్శి రవి పాల్గొన్నారు.




ప్రధాని మోడీకి ఏపీ సీపీఎం రాసిన బహిరంగ లేఖను విడుదల చేస్తున్న వై.వెంకటేశ్వరరావు, సిహెచ్ బాబూరావు

# శాంభవికి డబుల్ స్వర్ణం




**న్యూఢిల్లీ:** 23వ కుమార్ సురేంద్ర సింగ్ మెమోరియల్ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో శాంభవి డబుల్ స్వర్ణం సాధించింది. ఈ షూటింగ్ ఛాంపియన్‌షిప్ మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌ను గెలుచుకునే మార్గంలో మహారాష్ట్రకు చెందిన శాంభవి క్షీ ర్‌సాగర్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతక విజేతలు, ఒలింపిక్ ఫైనలిస్టులు మరియు జాతీయ ఛాంపియన్‌లను ఓడించింది. గత సంవత్సరం లిమాలో జరిగిన జూనియర్ వరల్డ్స్‌లో ఐదవ స్థానంలో నిలిచిన 16 ఏళ్ల ఆమె 633.5 పాయింట్లతో అర్హతలో అగ్రస్థానంలో నిలిచింది, 24షాట్‌ల ఫైనల్‌లో తన చివరి షాట్‌తో అద్భుతమైన 10.8తో ముగించి, పారిస్ ఒలింపిక్ ఫైనలిస్ట్ హర్యానాకు చెందిన రమితను అధిగమించింది. ప్రపంచ ఛాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత, పశ్చిమ బెంగాల్‌కు చెందిన మెహులి ఘోష్ కాంస్య పతకం గెలుచుకుంది. కర్ణి సింగ్‌లో స్టార్, జూనియర్ మహిళల ఈవెంట్‌లో రజతం, యూత్ మహిళల పోటీలో రెండవ స్వర్ణం సాధించడంలో సఫలీకృతమైంది. అలాగే మెహులి, రమిత, ఇటీవల జాతీయ ఛాంపియన్‌గా నిలిచిన అనన్య నాయుడు, జూనియర్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతక విజేత శ్రేయా అగర్వాల్ వంటి వారితో పాటు నిలిచింది. 24షాట్ల నిర్ణయాత్మక షాట్‌లో చివరి రెండు షాట్‌లకు వెళ్లేసరికి, రమిత 0.1 ఆధిక్యంలో ఉంది. ఆ తర్వాత ఇద్దరు షూటర్లు తమ 23 వ షాట్‌కు ఒకేలాంటి 10.2 సెకన్లు కొట్టారు, కానీ ఆ తర్వాత శాంభవి చివరి షాట్ ఒలింపియన్‌ను 252.1 పాయింట్లతో విజేత 252.9 పాయింట్లతో చాలా తక్కువ లక్ష్యాన్ని ఉంచింది. అయితే 22వ షాట్ తర్వాత మెహులి 231.0తో నిష్క్రమించాడు. దీంతో రమిత శాంభవిపై ఒక విజయం సాధించి, తదుపరి జూనియర్ మహిళల ఫైనల్‌లో ఆమెపై 1.5 ఎక్కువ తేడాతో గెలిచింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన మాన్య మిట్టల్ మూడవ స్థానంలో నిలిచింది. శాంభవికి అది ఏమాత్రం అడ్డుకాకుండా, దృఢ సంకల్పాన్ని ప్రదర్శిస్తూ, ఆమె మరోసారి యువతుల విభాగంలో కిరీటాన్ని కైవసం చేసుకుంది. ఈసారి కర్ణాటకకు చెందిన నిధి మిట్టల్‌ను 253.6 పాయింట్లతో ఓడించింది. నిధి 1.8 పాయింట్లతో వెనుకబడి ఉండగా, మధ్యప్రదేశ్‌కు చెందిన గౌతమి భానోట్ మూడవ స్థానంలో నిలిచింది. సీనియర్ అర్హత రంగం మొత్తం 411 మంది షూటర్లను ఆకర్షించింది.

## ఏషియన్ బాక్సింగ్ చాంపియన్‌షిప్..
# భారత్‌కు 43 పతకాలు పక్కా




**న్యూఢిల్లీ:** ఏషియన్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారతయువబాక్సర్లు దుమ్మురేపుతున్నారు. ఎదురైన ప్రత్యర్థినల్లా చిత్తుచేస్తూ టోర్నీలో ఏకంగా 43 పతకాలు పక్కా చేసుకున్నారు. జోర్డాన్‌లో జరుగుతున్న వేర్వేరు కేటగిరీల్లో మరో నలుగురు బాక్సరు సెమీఫైనల్ బెర్తులు ఖరారు చేసుకోవడం వల్ల పతకాల సంఖ్య 43కు చేరుకుంది. అండర్15లో 25 పతకాలు, అండర్17లో 18 పతకాలు భారత్ సొంతం చేసుకోనుంది. బాలుర అండర్17 క్వార్టర్స్‌లో అమన్ సివాచ్, జిద్రాచ్ జేమ్ (ఫిలిప్పిన్స్)పై అలవోకగా గెలువగా, దేవాంశ్(80కి), అబ్దుల్లా అల్‌దబాస్‌ను చిత్తు చేశాడు. మరోవైపు బాలికల అండర్17 కేటగిరీలో సిమ్రన్‌జీత్‌కౌర్ 50తో అల్హసనత్‌పై గెలువగా, హిమాంశి, ఫరాబును ఓడించి ముందంజ వేసింది. అండర్17 బాలుర విభాగంలో అమన్ సివాచ్ (63 కిలోలు) మరియు దేవాన్ష్ (80 కిలోలు) ముందు వరుసలో నిలిచారు, ఇద్దరూ క్వార్టర్ ఫైనల్స్ పోటీల చివరి సెట్‌లో ఫిలిప్పీన్స్ మరియు జోర్డాన్‌కు చెందిన ప్రత్యర్థులపై రిఫరీ స్టాప్డ్ కాంటెస్ట్ (ఆర్ఎస్సీ) విజయాలను సాధించారు. బాలికల విభాగంలో, సిమ్రాన్‌జీత్ కౌర్ (60 కిలోలు) జోర్డాన్‌కు చెందిన అయా అల్హసనాత్‌పై 50 తేడాతో విజయం సాధించగా, హిమాన్షి (70 కిలోలు) పాలస్తీనాకు చెందిన ఫరా అబౌ లైలాపై తొలి రౌండ్‌లోనే తన పోటీని ముగించింది. పురుషుల యు 17 క్వార్టర్ ఫైనల్స్, 60 కేజీలు విభాగంలో సాహిల్ దుహాన్ (ఇండియా) అమీరాలీ మెహ్రాబీ (ఐఆర్ఐ) చేతిలో ఓడిపోయింది.

# అనామక ప్లేయర్ చేతిలో జొకోవిచ్ ఓటమి



**న్యూఢిల్లీ:** మాడ్రిడ్ ఓపెన్‌లో సెర్బియా టెన్నిస్ స్టార్ నోవాక్ జొకోవిచ్‌కు ఆదిలోనే చుక్కెదురైంది. ఫ్రెంచ్ ఓపెన్ సన్నాహకాల్లో ఉన్న సెర్బియా స్టార్ నొవాక్ జకోవిచ్‌కు బిగ్ షాక్ తగిలింది. మాడ్రిడ్ ఓపెన్‌లో అతను తొలి రౌండ్‌లోనే ఇంటిముఖం పట్టింది. పురుషుల సింగిల్స్‌లో నొవాక్ జకోవిచ్ 3-6, 4-6 తేడాతో వరుస సెట్లలో మాటొ ఆర్నాల్డి (ఇటలీ) చేతిలో ఓటమిపాలయ్యాడు. కెరీర్‌లో 100వ ఏటీపీ టైటిల్‌పై కన్నేసిన నొవాక్ జకోవిచ్ 32 అవనసవర తప్పిదాలు చేసి మూల్యం చెల్లించుకుని మాటియో అర్నాల్డీ చేతిలో అనూహ్యంగా పరాజయం చెందాడు. తన కెరీర్‌లో 24 గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెలిచిన జొకోవిచ్ అనామక ప్లేయర్ చేతిలో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించాడు. మాటియోతో పోరును వరుస సెట్లలో చేజార్చుకున్న జొకోవిచ్ 32 సార్లు అనవసర తప్పిదాలు చేసి మూల్యం చెల్లించుకున్నాడు. ఆర్నాల్టితో ఆడటం జకోవిచ్‌కు ఇదే తొలిసారి. ఈ సీజన్‌లో నొవాక్ జకోవిచ్‌కు ఇది వరుసగా మూడో పరాజయం. మాడ్రిడ్ ఓపెన్ ముందుకు మియామి ఫైనల్, మాంటె కార్లో మాస్టర్స్‌లో ప్రిక్వార్టర్స్‌లోనూ జకోవిచ్ ఓటమిపాలయ్యాడు. మే 25న ఫ్రెంచ్ ఓపెన్‌కు తెరలేవనున్న విషయం తెలిసిందే. 25వ గ్రాడ్‌స్లామ్ టైటిలే లక్ష్యంగా జకోవిచ్ ఫ్రెంచ్ ఓపెన్ బరిలోకి దిగుతున్నాడు. ఈ ఏడాది ఆరంభంలో జరిగిన ఆస్ట్రేలియా ఓపెన్‌లో జకోవిచ్‌కు నిరాశే ఎదురైంది. అసాధారణ ప్రదర్శనతో సెమీఫైనల్ చేరిన ఈ సెర్బియా స్టార్ గాయంతో టోర్నీ నుంచి తప్పుకున్నాడు. జర్మనీ స్టార్ అలెగ్జాండ్ జ్వెరెవ్‌తో జరిగిన సెమీఫైనల్లో గాయం కారణంగా మధ్యలోనే వైదొలిగాడు. గాయం నుంచి కోలుకున్న జకోవిచ్ ఏటీపీ టోర్నీల్లో బరిలోకి దిగాడు. కానీ వరుసగా మూడు టోర్నీల్లోనూ అతను ఓటమిపాలయ్యాడు. కీలక ఫ్రెంచ్ ఓపెన్‌కు ముందు జకోవిచ్ పేలవ ఫామ్ అతన్ని ఫ్యాన్స్‌ను కలవరపెడుతోంది.









# పవర్‌ప్లేలో అత్యధిక సిక్స్‌లు

## టాప్ 10లో రాజస్థాన్ రాయల్స్, చివరి స్థానంలో చెన్నై సూపర్ కింగ్స్

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025, సీజన్ 18లో మ్యాచ్‌లు సగానికి పైగా అయిపోయాయి. ఈ ఐపీఎల్‌లో 74 మ్యాచ్‌లకు గాను ఇప్పటివరకు జరిగిన 46 మ్యాచ్‌ల్లో పవర్‌ప్లేలో ఏ జట్టు అత్యధిక సిక్సర్లు కొట్టిన ఘనతను సాధించిందో చూస్తే ఫ్లాప్‌గా నిరూపితమైన జట్టు అగ్రస్థానంలో నిలిచింది. ఈ లిస్ట్‌లో చెన్నై సూపర్ కింగ్స్ చివరి స్థానంలో, అత్యధిక సిక్సర్లు కొట్టిన మొదటి జట్టుగా రాజస్థాన్ రాయల్స్ నిలిచింది. ఈ సీజన్‌లో బ్యాటింగ్‌లో అత్యంత బలహీనంగా కనిపించిన రాజస్థాన్ పవర్ ప్లేలో 37 సిక్సర్లు కొట్టింది. ఇక డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ కూడా అద్భుతంగా రాణించారు. దూకుడు బ్యాటింగ్ కారణంగా, జట్టు పవర్ ప్లేలో 29 సిక్సర్లు కొట్టగలిగింది. దీంతో లిస్ట్‌లో రెండవ జట్టుగా మారింది. ఐదుసార్లు ఛాంపియన్స్ అయిన ముంబై ఇండియన్స్ ఐపీఎల్ 2025 కి మంచి ఆరంభాన్ని ఇవ్వలేదు. వరుస పరాజయాల కారణంగా చాలా విమర్శలను ఎదుర్కోవాల్సి వచ్చింది. అయితే, ఇప్పుడు ఫామ్‌లోకి వచ్చింది. ముంబై ప్రస్తుతం పవర్‌ప్లేలో అత్యధిక సిక్సర్లు కొట్టిన మూడవ జట్టుగా నిలిచింది. ముంబై ఓపెనర్లు తొలి ఆరు ఓవర్లలో 26 సిక్సర్లు బాదారు. ఈ జాబితాలో పంజాబ్ కింగ్స్ నాల్గవ స్థానంలో ఉంది. ప్రస్తుత సీజన్‌లో పంజాబ్ బ్యాట్స్‌మెన్ కూడా అద్భుతంగా ప్రదర్శన ఇస్తున్నారు. దీంతో, పవర్ ప్లేలో అత్యధిక సిక్సర్లు కొట్టిన నాల్గవ జట్టుగా నిలిచింది. రిషబ్ పంత్ నేతృత్వంలోని లక్నో సూపర్ జెయింట్స్ పవర్‌ప్లేలో 20 కి పైగా సిక్సర్లు కొట్టింది. ఈ ఓపెనింగ్ జోడీ తన పవర్ హిట్టింగ్ బ్యాటింగ్‌తో జట్టుకు చాలా మ్యాచ్‌ల్లో మంచి ఆరంభాన్ని అందించింది. దీని కారణంగా, పవర్‌ప్లేలో లక్నో తన పేరు మీద 23 సిక్సర్లను నమోదు చేసుకోగలిగింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తమ ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకుంది. ఎనిమిది మ్యాచ్‌ల్లో ఆరు విజయాలు సాధించి, ప్లేఆఫ్స్‌కు తన వాదనను బలపరిచింది. అయితే, పవర్ ప్లేలో సిక్సర్లు కొట్టడంలో మాత్రం విఫలమైంది. 21 సిక్సర్లతో ఆరో స్థానంలో నిలిచింది. గుజరాత్ టైటాన్స్ బలమైన ప్రదర్శన కనబరిచింది. ఎనిమిది మ్యాచ్‌ల్లో ఆరు గెలిచి పాయింట్ల పట్టికలో మొదటి స్థానంలో ఉంది. కానీ, పవర్ ప్లేలో బ్యాటర్స్ 17 సిక్సర్లు మాత్రమే కొట్టగలిగారు. ఈ సీజన్‌లో సంచలనం సృష్టించిన ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్లు పవర్‌ప్లేలో సిక్సర్లు కొట్టడంలో రాణించలేకపోయారు. పాయింట్ల పట్టికలో రెండవ స్థానంలో ఉన్న ఈ జట్టు 15 సిక్సర్లతో ఎనిమిదో స్థానంలో ఉంది. ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ వంటి భయంకరమైన ఓపెనర్లు ఉన్నప్పటికీ, సన్‌రైజర్స్ హైదరాబాద్ పవర్‌ప్లేలో రాణించడంలో విఫలమైంది. ఈ ఇద్దరు ఆటగాళ్ళు వ్యక్తిగతంగా జట్టుకు ప్రయోజనకరంగా నిరూపితమయ్యారు. కానీ, జోడీగా ఏమీ చేయలేకపోయారు. దీని ప్రభావం జట్టు సిక్సర్లు కొట్టడంపై కనిపించింది. పవర్ ప్లేలో 12 సిక్సర్లతో తొమ్మిదో స్థానంలో ఉంది. చెన్నై సూపర్ కింగ్స్ ప్రదర్శన నిరాశపరిచింది. ఐదుసార్లు ఛాంపియన్లుగా నిలిచిన ఈ జట్టు 8 మ్యాచ్‌ల్లో రెండింటిలో గెలిచి పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచింది. దీంతో పాటు, పవర్ ప్లేలో సిక్సర్లు కొట్టే విషయంలోనూ చాలా దారుణంగా ఉంది. మొదటి ఆరు ఓవర్లలో కేవలం ఐదు సిక్సర్లు మాత్రమే కొట్టింది.



## మహిళల ముక్కోణపు వన్డేలో..
# భారత్ శుభారంభం
## 9 వికెట్ల తేడాతో శ్రీలంక చిత్తు

**న్యూఢిల్లీ:** మహిళల ముక్కోణపు వన్డే సిరీస్‌లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో స్వంతగడ్డపై శ్రీలంక ఓటమి పాలవగా, భారత్ శుభారంభం చేసింది. ఈ సిరీస్‌లో భాగంగా ఆదివారం వర్షం కారణంగా 50 ఓవర్ల మ్యాచ్‌ను 39 ఓవర్లకు కుదించి జరిగిన తొలి మ్యాచ్‌లో శ్రీలంకపై భారత్ అమ్మాయిలు అలవోక విజయం సాధించారు. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీ ఓవర్లలో 147 పరుగుల లక్ష్యాన్ని భారత్ ముందుంచగా, కేవలం 29.4 ఓవర్లలో ఒక్క వికెట్ నష్టపోయి 149 పరుగులు చేసింది. స్మృతి మందాన 43 పరుగులు చేసి ఔట్ కాగా, ప్రతీక రావల్ 50 పరుగులు చేసి హాఫ్ సెంచరీతో మెరవగా, హార్లీన్ డీయోల్ 48 పరుగులతో నాటౌట్‌గా చక్కటి భాగస్వామ్యంతో జట్టును గెలిపించారు. శ్రీలంక బౌలర్లలో ఇనోక రణవీర ఒక వికెట్ తీసింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక 38.1 ఓవర్ల వద్ద 147 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ మ్యాచ్‌లో ఇండియన్ స్పిన్నర్ స్నేహ్ రాణా 3 వికెట్లు పడగొట్టి లంక పతాన్ని శాసించింది. శ్రీలంక బౌలర్లలో హాసిని పెరారా 46 బంతుల్లో 30 పరుగులు, 4 ఫోర్లు చేసి టాప్ స్కోరర్‌గా నిలవగా, కవిషా దిల్హరి 26 బంతుల్లో 25 పరుగులు, 3 ఫోర్లు, అనుష్క సంజీవని 39 బంతుల్లో 22 పరుగులు, 3 ఫోర్లు చేసి రాణించారు. ఇక హర్షిత సమరవిక్రమ 14 పరుగులు, అచ్చిని కుల సూర్య 17 పరుగులు చేసి ఫర్వాలేదనిపించారు. మిగిలిన బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు. చమరి ఆటపట్టు 7 పరుగులు, హన్సిమా కరుణరత్నే 4 పరుగులు, నీలాక్షి డి సిల్లా 10 పరుగులు, ప్యూమి బడలేగ్ 2 పరుగులు, మాల్కి మదార 2 పరుగులు చేసి విఫలమయ్యారు. భారత్ బౌలర్లలో చరణి 2 వికెట్లు, దీప్తి శర్మ 2 వికెట్లు, అరుంధతీరెడ్డి ఒక వికెట్ పడగొట్టారు. భారత్ తమ తదుపరి మ్యాచ్‌ను ఈ నెల 29న కొలంబో వేదికగా దక్షిణాఫ్రికాతో తలపడనుంది.

# రియల్ ఎస్టేట్ వర్సెస్ బంగారం



**ముంబై, ఏప్రిల్ 27:** రియల్ ఎస్టేట్, బంగారం రెండూ భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన పెట్టుబడి ఎంపికలు. ఈ రెండూ భవిష్యత్తులో మంచి ఆదాయాన్ని అందించ గలవు, కానీ 2025లో ఈ రెండింటిలో ఇన్వెస్ట్ చేయడానికి మీకు ఏది సరైనది? రియల్‌ఎస్టేట్, బంగారం మధ్య పోలిక, వాటి ప్రయోజనాలు, నష్టాలు, ఏ పెట్టుబడి ఎప్పుడు ఉత్తమమో తెలుసుకుందాం. రియల్ ఎస్టేట్ అనేది భూమి, ఇళ్లు, లేదా వాణిజ్య ఆస్తులలో పెట్టుబడి పెట్టడం. దీర్ఘకాలంలో ఆస్తి విలువ పెరుగు తుంది, ముఖ్యంగా పట్టణీకరణ, ఆర్థిక వృద్ధి వంటి బెనిఫిట్స్ ఉంటాయి. అద్దె ద్వారా స్థిరమైన ఆదాయం పొందవచ్చు. పెట్టుబడి పోర్ట్‌ఫోలియోలో వైవిధ్యతను అందిస్తుంది. పెద్ద మొత్తంలో ప్రారంభ పెట్టుబడి అవసరం.
నిర్వహణ ఖర్చులు (మరమ్మత్తులు, పన్నులు) ఎక్కువగా ఉంటాయి. మార్కెట్ అస్థిరత, ఆస్తి అమ్మకం చేయడానికి సమయం పడుతుంది (తక్కువ లిక్విడిటీ). ఎవరికి సరిపోతుంది?: దీర్ఘకాలిక (510 సంవత్సరాలు) పెట్టుబడి లక్ష్యం ఉన్నవారికి, ఎక్కువ మూలధనం ఉన్నవారికి ఇది సరిపోతుంది. బంగారం ఒక సురక్షి తమైన, సాంప్రదాయ పెట్టుబడి ఎంపికగా పరిగణించబడుతుంది.
ఆర్థిక అనిశ్చితి ఉన్న సమయంలో సురక్షి తమైన ఆస్తిగా పనిచేస్తుంది. ద్రవ్యోల్బణా నికి వ్యతిరేకంగా రక్షణ కల్పిస్తుంది. అధిక లిక్విడిటీ కలిగి ఉంటుంది, అంటే సులభంగా కొనుగోలు లేదా అమ్మకం చేయవచ్చు. అద్దె లాంటి స్థిర ఆదాయం అందించదు. బంగారం ధరలు అంతర్జాతీయ మార్కెట్ ఒడిదుడుకులపై ఆధారపడతాయి. నిల్వ చేయడానికి దాని భద్రతకు అదనపు ఖర్చులు ఉండవచ్చు.
ఎవరికి సరిపోతుంది?: తక్కువ మూల ధనంతో స్వల్పకాలిక స్థిరత్వం కోరుకునే వారికి లేదా ఆర్థిక అస్థిరతలో సురక్షి త పెట్టుబడి కోసం చూసే వారికి బంగారం సరిపోతుంది. రెండింటికీ ఇదే అసలైన తేడా.. ఆదాయాలు: రియల్ ఎస్టేట్ దీర్ఘకాలంలో అధిక ఆదాయా లను ఇవ్వ గలదు, అయితే బంగారం త్వరిత లిక్విడిటీ,స్థిరత్వాన్ని అందిస్తుంది. ప్రమాదం: రియల్ ఎస్టేట్ మార్కెట్ చక్రాల కారణంగా అధిక ప్రమాదం కలిగి ఉంటుంది. బంగారం తక్కువ అస్థిరమై నది, కానీ గ్లోబల్ ధరలపై ఆధారపడు తుంది. ప్రాప్యత: బంగారం తక్కువ మూలధనంతో సులభంగా కొనుగోలు చేయవచ్చు, రియల్ ఎస్టేట్‌కు ఎక్కువ పెట్టుబడి అవసరం. రియల్ ఎస్టేట్, బంగారం మధ్య ఎంపిక మీ ఆర్థిక లక్ష్యాలు, రిస్క్ టేకింగ్, పెట్టుబడి సమయం మీద ఆధారపడి ఉంటుంది. దీర్ఘకాలిక సంపద సృష్టి కోసం రియల్ ఎస్టేట్ ఉత్తమం, స్వల్పకాలిక సురక్షితం వైవిధ్యత కోసం బంగారం మంచి ఎంపిక. ఆదర్శవంతమైన పెట్టుబడి పోర్ట్ ఫోలియోలో ఈ రెండింటినీ సమతుల్యంగా చేర్చడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు.

# క్రెడిట్ కార్డు వ్యయం రూ.21.16 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** క్రెడిట్ కార్డు వ్యయం 2025 ఆర్థిక సంవత్సరంలో అనూహ్యంగా పెరిగి రికార్డు స్థాయిలో రూ.21.16 లక్షల కోట్లకు చేరు కుంది. వినియోగదారుల డిమాండ్ డిజిటల్ లావాదేవీలకు పెరుగు తున్న ప్రాధాన్యత కారణంగా గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 15శాతం పెరుగుదలను నమోదు చేసింది.



రుణ ఆధారిత వినియోగం అధికం అవుతుండడానికి గల కారణాలను నిపుణులు విశ్లేషిస్తున్నారు. పట్టణ, డిజిటల్ పరిజ్ఞానం ఉన్న వినియోగ దారులు విచక్షణా వ్యయం కోసం క్రెడిట్ కార్డు లను వాడుతున్నారు. ముఖ్యంగా ఇ-కామర్స్, ట్రావెల్, డైనింగ్ వంటి రంగాల్లో దీన్ని అధికం గా ఉపయోగిస్తున్నారు. ఆన్‌లైన్ చెల్లింపులపై ఆసక్తి చూప డం క్రెడిట్ కార్డు వినియోగా నికి ఆజ్యం పోసింది. మూడింట రెండొం తుల లావాదేవీలు డిజిటల్ రూపంలో జరుగు తున్నాయి. వ్యయాలపెరుగుదల ఆర్థిక వ్యవస్థపై స్థిరమైన విశ్వాసాన్ని సూచిస్తుంది. 2025 మార్చి నాటికి చలామణజలో ఉన్న క్రెడిట్ కార్డుల సంఖ్య 10.98 కోట్లకు చేరింది. ఇది యేడాది క్రితం 10.18 కోట్లుగా ఉండేది. కొత్త కార్డుల జారీ బ్యాంకుల వారీగా భిన్నంగా ఉంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎస్‌బిఐ కార్డ్స్ వంటి ప్రముఖసంస్థలు గణనీయమైనపెరుగుదలను నమోదు చేయగా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఆర్‌బిఎల్ బ్యాంకు వంటి ఇతర సంస్థలు రెగ్యులేటరీ సవాళ్లు, భాగస్వామ్యాల్లో మార్పుల కారణంగా కార్డుల జారీలో క్షీణతను ఎదుర్కొన్నాయి. అన్ సెక్యూర్డ్ రుణాలకు సంబంధించిన రిస్క్‌లను తగ్గించడానికి బ్యాంకులు క్రెడిట్ క్వాలిటీకి ప్రాధాన్యత ఇస్తున్నాయి.

# పాత వాహనాలకు పెట్రోల్ బంద్.. జులై 1 నుంచి అమల్లోకి!

**ముంబై, ఏప్రిల్ 27:** కాలుష్యాన్ని కట్టడి చేసేందేందుకు దిల్లీ ప్రభుత్వం కఠిన చర్యలను తీసుకుంటోంది. అందులో భాగంగానే కాలం చెల్లిన వాహనాలకు ఇంధనం విక్రయించకుండా నిబంధ నలను జారీ చేసింది. అనగా పెట్రోల్ 15 ఏళ్లు, డిజీల్ 10 ఏళ్లు దాటిన వాహనాలకు పెట్రోల్, డీజిల్ లభించదు. ఇది జూలై 1వ తేదీ నుంచి ఈ నిబంధన అమల్లోకి రానుంది. ఈ ప్రక్రియను దశలు వారీగా అమలు చేయను న్నట్లు కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్( సీఏక్యూఎం) తెలిపింది. దిల్లీలో 2025 జూలై 1న, ఎన్‌సీఆర్, గురుగ్రామ్, ఫరీదాబాద్, ఘజియాబాద్, గౌతమ్ బుద్ధ నగర్, సోనిపట్‌లలో నవంబర్ 1న నుంచి అమలు కానుంది. 2026 ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఎన్‌సీఆర్‌లోని మిగిలిన ప్రాంతాల్లో అమల్లోకి వస్తుంది. ఇప్పటికే వాహనాలు వయసును తెలుసుకునేందుకు పెట్రోల్‌బంకుల్లో ఆటోమేటెడ్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇవి వాహనాల నంబర్ ప్లేట్ లను స్కాన్‌చేస్తుంది. ఈ డేటా 'వాహన్' డేటా బేస్‌కు లింక్ చేయబడి ఉంటుంది. దీంతో నంబర్ ప్లేట్ స్కాన్ చేయగానే ఆ వాహనానం వివరాలు తెలుస్తాయి. దీంతో కాలం చెల్లిన వెహికల్ అయితే పెట్రోల్ లభించదు. అలాంటి వాహనాలను సీజ్‌చేసి స్క్రాప్‌గా పంపిస్తారు. ఎన్‌సీఆర్ పరిధిలో ఉంటే అన్ని బంకుల్లో ఇలాంటి కెమెరాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. అయితే కోర్టు ఉత్తర్వులు, ఏదైనా చట్టం నుంచి అనుమతి పొందిన వాహనాలకు మాత్రమే ఈ ఆదేశాలు నుంచి మినహాయింపు ఉంటుంది. అధికారిక లెక్కల ప్రకారం 2025 నాటికి ఒక్క దిల్లీలోనే కాలం చెల్లిన పాత వాహనాలు 27.5 లక్షలకు పైగా ఉన్నాయి. దిల్లీలో మొత్తం 477 పెట్రోల్ బంకులు ఉన్నాయి. ప్రస్తుతానికి 377 బంకుల్లో మాత్రమే ఈ కెమెరాలను అమర్చారు. ఏప్రిల్ చివరి నాటికి మిగిలిన వాటిల్లో అమర్చునట్లు ఇటీవల ఓ సీనియర్ అధికారి తెలిపారు. అలాగే ఎత్తైన భవనాలు, హోటళ్లు, వాణిజ్య సముదాయాల్లో తప్పకుండా యాంటీ స్మోగ్ గన్లను అమర్చాలని వెల్లడించారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి 90 శాతం సీఎన్‌జీ బస్సులను దశలవారీగా ఉపసంహరించుకొని, ఎలక్ట్రిక్ బస్సులతో భర్తీ చేయనున్నట్లు తెలిపారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.